22 నుంచి 28 వరకు దేశవ్యాపిత నిరసనలు
- అదాని కుంభకోణంపై సుప్రీం పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు
- సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ పిలుపు

• లోపలి పేజీలో.. •

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 179 | విజయవాడ, మంగళవారం 31 జనవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 31 January 2023 | Rs

కోల్‌కతా బహిరంగ సభలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

ఉక్కు ప్రజా గర్జన సభ వేదికపై అభివాదం చేస్తున్న పలు రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు, కార్మిక, ప్రజా సంఘాల నేతలు

విశాఖ ఉక్కు జోలికొస్తే.. ఊరుకోం

'ప్రజా గర్జన' సభలో మోడీ ప్రభుత్వానికి నేతల హెచ్చరిక

పోరాటానికి ప్రభుత్వ మద్దతు : మంత్రి అమర్‌నాథ్

పార్లమెంటును స్తంభింపచేయాలి : వి. శ్రీనివాసరావు

ఎంపిలు కలిసి పోరాడాలి : కె.రామకృష్ణ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం తనంతట తాను పెట్టలేదు. 32 మంది వీరులు బలిదానం చేశారు. ప్రజలు పోరాటాలు చేశారు. నెత్తురు చిందించారు. త్యాగాల ఫలితంగా ఏర్పాటైన ఉక్కు పరిశ్రమ జోలికొస్తే కార్మికవర్గం, ప్రజలు చూస్తు ఊరుకోరు. మోడీ ప్రభుత్వ భరతం పట్టడం ఖాయం' అని సోమవారం సాయంత్రం జరిగిన 'ఉక్కు ప్రజా గర్జన' సభలో పాల్గొన్న పలువురు నేతలు హెచ్చరించారు. విశాఖ ఉక్కు పోరాటానికి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు.. కేంద్రం హక్కు కాదు' అంటూ పెద్దఎత్తున నినదించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేసిన నినాదాలతో బహిరంగ సభా ప్రాంగణమైన ఉక్కునగరంలోని త్రిష్టా గ్రౌండ్స్ మారుమ్రోగింది. సభకు హాజరైన రాష్ట్ర పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తొలుత మాట్లాడుతూ విశాఖ ఉక్కుపై కేంద్రానికి ఎలాంటి హక్కులేదన్న విషయాన్ని మోడీ ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలుపుతోందని అన్నారు. భవిష్యత్తులో జరిగే ఉద్యమాలను ప్రభుత్వం ముందుండి నడిపిస్తుందన్నారు. 'ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిమాటగా చెబుతున్నా' అని ఆయన అన్నారు. లాభాలలో కొనసాగుతున్న స్టీల్‌ప్లాంట్‌ను దొంగ చాటుగా ప్రైవేటుపరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ఆలోచనను అడ్డుకుంటామన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ . బిజెపియేతర ఎంపీలంతా కలసి పార్లమెంట్‌ను స్తంభింపచేయాలన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే ఢిల్లీలో నాయకత్వం వహించాలని సూచించారు. స్టీల్‌ప్లాంట్ కార్మికులు, నిర్వాసిత జనం కలిసి పోరాడితే అంగుళం భూమిని కూడా ఇక్కడ నుంచి కదిలించడం సాధ్యం కాదన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైతే 1960వ దశకంలో ప్రజా పోరాటాలతో సాధించామో.. అలాగే ప్రైవేటీకరణపై అంతిమ విజయం ప్రజలతోనే సాధ్యమన్నారు. దేశంలో బ్యాంకుల సొమ్మును కొల్లగొట్టి దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన ఆదానీ వంటి వ్యక్తికి త్యాగాలతో నిర్మించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను అప్పగించాలని చూస్తారా ?అని ప్రశ్నించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ చిహ్నంగా ప్లాంట్‌ను కాపాడుకోవాలని, అందుకోసం రాష్ట్రంలో మిగతా 7లో

'అదాని'పై చర్చ

- అఖిలపక్షంలో పార్టీల డిమాండ్
- నేటి నుంచి పార్లమెంట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదాని గ్రూపుపై వచ్చిన అవకతవకలపై పార్లమెంటు సమావేశాల్లో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. నేటి నుండి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సోమవారం అఖిలపక్ష సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది. బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కోరింది. ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీలు అదానీ గ్రూపు అవకతవకల ఫలితంగా ఎల్‌ఐసికి కలిగిన నష్టం, చైనా అంశం, బిబిసి డాక్యుమెంటరీపై నిషేధం, కుల ఆధారిత జనగణన తదితర అంశాలను చర్చించాలని డిమాండ్ చేశాయి. ఈ సమావేశంలో 27 పార్టీలకు చెందిన 37 మంది నేతలు పాల్గొన్నారు. అయితే కాంగ్రెస్ రాజ్యసభ, లోక్‌సభ నేతలు జమ్మూ కాశ్మీర్‌లో భారత్ జోడో యాత్ర ముగింపు కార్యక్రమంలో ఉండటంతో సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరూ హాజరు కాలేదు. సిపిఎం నేత ఎలమరం కరీం, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, ఆర్జెడి నేత మనోజ్ కుమార్ ఝా, డిఎంకె ఎంపి టిఆర్ బాలు తదితరులు అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికలో ఉన్న అదానీ గ్రూప్ స్టాక్ మానిప్యులేషన్ అంశాన్ని లేవనెత్తారు. పార్ల మెంట్‌లో దానిపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా కుల ప్రాతిపదికన ఆర్థిక గణన చేపట్టాలని జెడియు, ఆర్‌జెడి వంటి పార్టీలతో కలిసి వైసిపి డిమాండ్ చేసింది. మహిళ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని సిపిఎం, టిఆర్‌ఎస్, టిఎంసి, బిజెడి సహా పార్టీలు డిమాండ్ చేశాయి. పార్లమెంట్‌లో రిజర్వేషన్లు కల్పించేందుకు మహిళా కోటా బిల్లును కూడా ఆమోదించాలని తమ పార్టీ డిమాండ్ చేసిందని విజయసాయి రెడ్డి అన్నారు.సమావేశ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాతో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పార్లమెంట్‌లో ప్రతి అంశాన్ని చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

బిజెపి ఓటమితోనే బెటర్ ఇండియా

- అదాని ఆస్తులను ప్రభుత్వం సీజ్ చేయాలి
- కోల్‌కతా బహిరంగ సభలో సీతారాం ఏచూరి
- తొమ్మిది ప్రాంతాల నుండి ప్రజాప్రదర్శనలు

కోల్‌కత్తా : కార్పొరేట్ మతోన్మాద రాజకీయాలతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్న బిజెపి ఓటమితోనే బెటర్ ఇండియా సాధ్యమవుతుందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ప్రజల సొత్తును లూటీ చేసిన అదానీ తాలుకు ఆస్తులను కేంద్ర ప్రభుత్వం తక్షణం సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ సమావేశాల ముగింపు సందర్భంగా సోమవారం సాయంత్రం కోల్‌కతాలోని రాణి రస్మణీ మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. పెద్ద సంఖ్య లో ప్రజానీకం తరలిరావడంతో బహిరంగ సభ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. అంతకుముందు నగరంలోని వివిధ ప్రాంతాల నుండి తొమ్మిది ప్రజా ప్రదర్శనలు నిర్వహించారు. ఎర్రజెండాలు చేతపట్టి ఒక్కో ర్యాలీలో వేలాదిమంది ప్రజలు భాగస్వాములయ్యారు. కొల్‌కతా నగరం ఎరుపెక్కింది. తొలి పొలిట్‌బ్యూరోలోని తొమ్మిది మంది నాయకులపేర్లతో వివివిడిగా ప్రారంభమైన ఈ ప్రదర్శనలో 'నవరత్న' ర్యాలీగా ఏకమై బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నాయి . అప్పటికే ప్రాంగణం ప్రజానీకంతో నిండిపోయింది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాంగణం బయటే నిలిచిపోయారు. ఈ సభలో ఏచూరి మాట్లాడుతూ అదానీ అక్రమాలను ప్రస్తావించారు. గతంలోనూ దేశంలో అవినీతి సంఘటనలు చోటుచేసుకున్నాయి కానీ, ఈ స్థాయిలో ప్రజాధనాన్ని లూటీ చేయడం ఇదే మొదటి సారని అన్నారు. అదాని అక్రమాలతో ఎల్‌ఐసితో పాటు అనేక ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రమాదంలో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధిఉన్నా ప్రజల కష్టార్జితాన్ని కాపాడేందుకు పోర్టులు, ఎయిర్‌పోర్టులు వంటి అదాని ఆస్తులను తక్షణం సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నాయని చెప్పారు. ఎర్రజెండా, వామపక్షాలు మాత్రమే ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులను, మైనార్టీ ప్రజల హక్కులను కాపాడ గలవని అన్నారు.

బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ బిజెపితో పోరాటాన్ని మానుకుందని, పార్లమెంటులో కూడా ఆ పార్టీ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం లేదని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్య దర్శి మహమ్మద్ సలీమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తృణమూల్, బిజెపిలకు వ్యతిరేకంగా ప్రజానీకం ఏకమవుతున్నారని అన్నారు. ఈ సమావేశానికి సిపిఎం నేత కలోల్ మజూందార్ అధ్యక్షత వహించారు.

సంక్షేమం ఆగదు

'చేదోడు' మూడో విడతలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

తమ పాలనలో ప్రజా సంక్షేమం ఆగదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. 'జగనన్న చేదోడు' పథకం మూడో విడత కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా వినుకొండలో సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధ్యక్షత జరిగిన సభలో బటన్ నొక్కడం రాష్ట్ర వ్యాప్తంగా 3.30 లక్షల మంది నాయీబ్రాహ్మణ, రజక, దర్జీ వృత్తిదార్లకు రూ.330 కోట్లను జమ చేశారు అనంతరం మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బటన్ నొక్కడాన్ని కొనసాగిస్తూనే ఉంటానని ఆయన చెప్పారు. అభివృద్ధిలో కూడా రాష్ట్రం ముందంజలో ఉందన్నారు.11.43 శాతం వృద్ధితో రాష్ట్రం దూసుకెళ్తోందన్నారు. ఇది గిట్టని వారు అప్పులు పెరిగిపోయాయని, రాష్ట్రం శ్రీలంకలా తయారవుతోందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలకుల కంటే తాము తక్కువ అప్పులే చేశామన్నారు... గతంలోనూ ఇదే బడ్జెట్ ఉండేదని, అప్పటి సిఎం ఇన్ని పథకాలు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో దొంగల ముఠాకు, నిరుపేద వర్గాలకు మధ్య పోటీ నెలకొందన్నారు. తన వెనుక ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిం మైనార్టీ నిరుపేద వర్గాలున్నాయని పేర్కొన్నారు. వినుకొండ నియోజకవర్గానికి పలు హామీలు ఇచ్చారు.

తక్షణ సాయానికి ఆదేశం

సిఎం హెలిప్యాడ్ దిగిన వెంటనే పలువురు బాధితులు ఆయనను కలిసి సమస్యలు విన్నవించారు. దీంతో, తలసేమియాతో బాధపడుతున్న తేజా కుటుంబానికి, రెండేళ్ల క్రితం ఇల్లు దగ్ధమైన మస్తానమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. ఈ నేపథ్యంలో మస్తానమ్మకు ఇంటి నిర్మాణం కోసం రూ.50 వేల తక్షణ సాయాన్ని కలెక్టర్ అందించారు. తలసేమియా బాధితుడు తేజ ఆపరేషన్‌కోసం రూ.27 లక్షల మిగతా 7లో

కార్మిక వ్యతిరేక విధానాలపై
ఉధృత పోరు
- ఆగస్టు 9న రాష్ట్రాల్లో మహా ధర్నా
- ఏడాది చివరిలో సార్వత్రిక సమ్మె
- జాతీయ కన్వెన్షన్‌లో కార్మిక సంఘాల నేతలు పిలుపు

• లోపలి పేజీలో.. •

ప్రత్యేక హోదా కోసం పార్లమెంట్ ముట్టడిస్తాం
- సమరయాత్ర సభలో వక్తల హెచ్చరిక

2

వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.50వేల కోట్లు

3
- రాష్ట్ర సదస్సు డిమాండ్

ఆ బాధ వారికేం తెలుసు?

- మోడీ, షా, దోవల్, ఆర్‌ఎస్‌ఎస్‌పై రాహుల్ ధ్వజం
- జోడో యాత్ర ముగింపు

సభలో ప్రసంగిస్తున్న రాహుల్ గాంధీ

శ్రీనగర్ : హింస వల్ల కలిగే బాధ అనుభవించేవారికే తెలుస్తుంది, ఆ చతుష్టయానికేం తెలుసు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ తీవ్రంగా ధ్వజమెత్తారు.. తను నిర్వహించిన భారత జోడో యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం శ్రీనగర్‌లోని షేర్-ఇ-కాశ్మీర్ స్టేడియంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తన నాన్నమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీల ప్రాణాలను బలిగొన్న సంఘటనలను వివరించారు. 'హింసను ప్రేరేపించే వారు అది కలిగించే బాధను అర్థం చేసుకోలేరు, హింస వల్ల బాధను ఎదుర్కోరు. హింస కలిగించే బాధను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్‌షా, అజిత్ దోవల్, ఆర్‌ఎస్‌ఎస్ అర్థం చేసుకోలేకపోతున్నారు. పుల్వామా దాడి మృతుల కుటుంబాలు, వందలాది మంది కాశ్మీర్ కుటుంబాలు, భద్రతా బలగాల బాధను నేను అర్థం చేసుకుంటాను' అని రాహుల్ గాంధీ అన్నారు. భారీగా మంచు కురుస్తున్నా తనకు గొడుగు పట్టడానికి రాహుల్ గాంధీ అంగీకరించలేదు. కాశ్మీర్‌లో పాదయాత్రపై గ్రెనేడ్ దాడులు జరిగే అవకాశం ఉందని భద్రతా సంస్థలు హెచ్చరించినట్లు రాహుల్ తన ప్రసంగంలో తెలిపారు. 'నా తెల్లటి టీ షర్టును ఎరుపురంగులోకి మార్చాలనుకునే వారికి అవకాశం ఇవ్వాలని నేను భావించాను. అయితే దీనికి బదులుగా కాశ్మీర్ ప్రజలు తమ కళ్లలో కన్నీళ్లతో ఆప్యాయత, ప్రేమతో నా వద్దకు వచ్చారు. చిన్నా పెద్దా అంతా నన్ను ఆదరిస్తూ కౌగిలించుకున్నారు' అని రాహుల్ చెప్పారు. కాశ్మీర్‌లో హింసకాండను నిలిపివేయాలని రాహుల్‌గాంధీ విజ్ఞప్తి చేశారు. ఇక నుంచి కాశ్మీర్‌లో ఏ తల్లి, బిడ్డ, సోదరి ఇలాంటి ఫోన్స్ కాల్స్‌ను స్వీకరించకూడదని అన్నారు. తన యాత్ర దేశ ప్రజల కోసం, 'ఈ దేశపు పునాదులను బద్దలు కొట్టడానికి బయలుదేరిన' భావజాలానికి వ్యతిరేకంగా నిలబడే ప్రయత్నమని రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు. 'విద్వేషంతో కాకుండా ప్రేమతో నిలబడితే విజయం సాధిస్తాం. భారతదేశ జీవన విధానాన్ని, ప్రేమ, భిన్నత్వం, సామరస్యం, సోదరభావాన్ని మేం చూపిస్తాం' అని రాహుల్‌గాంధీ అన్నారు. శ్రీనగర్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం రాత్రి ప్రారంభమైన భారీ హిమపాతం సోమవారం కూడా కొనసాగడంతో లోయలో రోడ్లు మూసివేశారు. దీంతో ముగింపు సభకు ప్రజల హాజరుపై ప్రభావం పడింది. ఈ సభలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షులు మొహబూబా ముఫ్తి ప్రసంగించారు. సోమవారం ఉదయం ముందుగా పంథాచౌక్‌లోని యాత్ర శిబిరం వద్ద త్రివర్ణ పతాకాన్ని రాహుల్ గాంధీ ఎగురవేశారు.

దాచేస్తే దాగవు

అదాని గ్రూపు మోసాలపై హిండెన్‌బర్గ్

న్యూఢిల్లీ : జాతీయవాదాన్ని అడ్డుపెట్టుకుని చేసిన మోసాన్ని ఎల్లకాలమూ దాచలేరని అదాని గ్రూపు అక్రమాలను వెలుగులోకి తెచ్చిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ పేర్కొంది. అదాని గ్రూపు షేర్లలో అవకతవకలకు పాల్పడుతోం దని, ఖాతాల్లోనూ తప్పుడు పద్దతులతో విలువను మోసపూరితంగా పెంచుకుంటోందంటూ ఆ సంస్థ సవివరంగా నివేదికను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ప్రారంభమైన అదాని గ్రూపు షేరు విలువల పతనం సోమవారం కూడా కొనసాగింది. ఆ నివేదికలోని అంశాలను ఆలస్యంగా ఖండించిన అదాని గ్రూపు భారత్ సాధిస్తున్న వృద్ధిపై అక్కసుతోనే అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ అసత్య ప్రచారం చేస్తోందని తెలిపింది.'ఇది ఏదో ఒక సంస్థపై చేసిన దాడి కాదు. భారత దేశంపైన, దేశ స్వతంత్రతపైన, దేశం సాధిస్తున్న విజయాలపైన ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న దాడి.' అని అదాని గ్రూపు పేర్కొంది. దీనిపై హిండెన్‌బర్గ్ సోమవారం తీవ్రస్థాయిలో స్పందించింది. జాతీయవాదంతో తాము లేవనెత్తిన ప్రధాన ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. 'భారత జెండాను అడ్డు పెట్టుకుని అదానీ గ్రూపు దేశాన్ని క్రమపద్ధతిలో దోచుకుం టుంది. భారత్ ఓ శక్తివంతమైన ప్రజాస్వామిక దేశం. అది సూపర్ పవర్‌గా ఎదుగుతోంది. అదే సమయంలో అదానీ గ్రూప్ దేశ భవిష్యత్తును వెనక్కి లాగుతోంది. భారత్‌పై దాడి చేసేందుకే మా నివేదిక అన్నట్లు ప్రచారం చేస్తోంది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అదానీ గ్రూపు క్రమపద్ధతిలో దోచుకుంటూ.. దేశ భవిష్యత్తుకు అడ్డంకిగా మారు తోందనేది నిజం. ధనవంతులైనా.. అనామకులైనా ఎవరు చేసిన మోసం ఎప్పటికీ మోసమే అవుతోంది. జాతీయవాదం పేరు చెప్పి అదానీ తమ మోసాలను దాచి పెట్టలేరు.' అని తెలిపింది. తాము 82 ప్రశ్నలడిగితే అందులో 62 ప్రశ్నలకు అదానీ గ్రూప్ సమాధానాలు చెప్పలేదని వెల్లడించింది. 'గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీకి ఉన్న విదేశీ డొల్ల కంపెనీలతో అదానీ గ్రూప్ వేల కోట్ల రూపాయల అనుమానాస్పద లావాదేవీలు జరుపుతోంది. మేం సాక్ష్యాలతో సహా బయటపెట్టాం. వినోద్ అదానీ కంపెనీలకు బిలియన డాలర్ల నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించాం. వీటికి ఏ ఒక్క దానికి అదానీ గ్రూప్ తన 413 పేజీల వివరణలో జవాబు ఇవ్వలేదు. పైగా.. వినోద్ అదానీకి తమ సంస్థతో ఎలాంటి సంబంధం లేదని.. దాంతో ఆ వివరాలను తాము వెల్లడించలేమని అదానీ గ్రూపు పేర్కొంది." అని హిండెన్‌బర్గ్ తెలిపింది.

దాడికి గురైన మసీదు లోపల భాగం

పెషావర్ మసీదులో ఆత్మాహుతి దాడి

- 61 మంది మృతి, 150 మందికి గాయాలు

పెషావర్ : వాయువ్య పాకిస్తాన్‌లోని పెషావర్ నగరంలో మసీదు లోపల సోమవారం జరిగిన ఆత్మాహుతి దాడిలో 61 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 150 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. మృతుల్లో ఎక్కువమంది పోలీసులు, పోలీసు అధికారులే ఉన్నారు. దాడికి లక్ష్యంగా పెట్టుకున్న మసీదు కాంపౌండ్‌లోనే నగర పోలీసు ప్రధాన కార్యాలయం, ఇంటెలిజెన్స్, తీవ్రవాద నిరోధక దళం కార్యాలయాలు వున్నాయి. ఈ దాడి నేపథ్యంలో దేశమంతా అప్రమత్తతను ప్రభుత్వం ప్రకటించింది. పేలుడు ధాటికి మసీదు గోడ మొత్తంగా, పైన కప్పు కొంత భాగం లేచిపోయాయి. అనేకమంది పోలీసులు శిథిలాల్లో చిక్కుకుపోయారని, వారిని వెలికితీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పెషావర్ పోలీసు చీఫ్ మహ్మద్ ఇజాజ్ ఖాన్ తెలిపారు. సాధారణంగా మసీదులో ప్రార్థనలకు 300 నుంచి 400మంది అధికారులు హాజరవుతూ వుంటారని చెప్పారు. పాకిస్తాన్‌కు రక్షణగా విధులను నిర్వరిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని తీవ్రవాదులు భయోత్పాతాన్ని సృష్టించాలనుకున్నారని పాక్ ప్రధాని షెహబాష్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ప్రార్థన జరుపుతున్న వారిలో రెండవ వరుస నుండి దాడి జరిగిందని, ఆత్మాహతి దాడి అని భావిస్తున్నామని అధికారులు తెలిపారు. ఇమామ్ ప్రార్థనలు ప్రారంభించిన సెకన్లలోనే ఈ దాడి జరిగింది. మంగళవారం ఐఎంఎఫ్ ప్రతినిధి బృందంతో పాకిస్థాన్ చర్చలు జరపాల్సి వుంది. దాడికి పాల్పడిన బాంబర్ ప్రవాసంలో వున్న ఆఫ్ఘన్ వాసి అని డిటెక్టివ్‌లు తెలిపారు.

బిబిసి డాక్యుమెంటరీ నిషేధంపై

6న సుప్రీం విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పైనా, 2002 గుజరాత్ అల్లర్లపైనా రూపొందించిన బిబిసి డాక్యుమెంటరీని దేశంలో నిషేధించడంపై వచ్చే నెల 6న విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. 'ఇండియా : ది మోడీ క్వశ్చన్' డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులతో ఇచ్చిన ట్వీట్లను తొలగించడాన్ని సవాల్ చేస్తూ సీనియర్ జర్నలిస్ట్ ఎన్ రామ్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తరపున సీనియర్ న్యాయవాదులు ఎంఎల్ శర్మ, సియు సింగ్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. పౌరులను, విద్యార్థులను అరెస్టులు చేస్తున్నారని, అందుకే పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని విజ్ఞప్తి చేశారు. గుజరాత్ అల్లర్లపై వచ్చే నివేదికలు, వార్తలు, వాస్తవాలను చూసే హక్కు పౌరులకు ఉందో లేదోననే విషయాన్ని నిర్ణయించాలని న్యాయవాది ఎంఎల్ శర్మ తన పిటిషన్ లో పేర్కొన్నారు. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దీవాలాతో కూడిన ధర్మాసనం ఫిబ్రవరి 6న విచారణ చేపడతామని తెలిపింది.

బాధిత బాలికలను పరామర్శిస్తున్న మంత్రి అంబటి

గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్

- 130 మంది బాలికలకు అస్వస్థత
- ఘటనపై పూర్తి విచారణ : అంబటి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయ్యింది. దీంతో 130 మంది బాలికలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారికి వాంతులు విరోచనాలు అవుతుండడంతో సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారికి వైద్యులు చికిత్స అందించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ పరామర్శించారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఏరియా వైద్యశాలతో పాటు, పెదకూరపాడు, ఫణిదం ప్రాథమిక వైద్యశాల నుండి డాక్టర్లను పిలిపించి మెరుగైన చికిత్స అందజేస్తున్నామన్నారు. ఆహారం కలుషితం కావడంతో బాలికలు అస్వస్థతకు గురయ్యారని, ప్రాణాపాయం లేదని తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్‌పై ప్రత్యేక కమిటీతో విచారణ చేయిస్తామన్నారు. గురుకుల పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలో 670 మంది విద్యార్థినులు ఉన్నారని, వీరికి బుధ, ఆదివారం చికెన్ పెడతారని, చికెన్ మిగలడంతో ఆదివారం సాయంత్రం కూడా తిన్నారన్నారు. సోమవారం ఉదయం అల్పాహారం కింద కిచిడి తిన్న అనంతరం ఫుడ్ పాయిజన్ అయ్యి బాలికలకు వాంతులు, విరోచనాలు అయ్యాయని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది బాలికలకు ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత వారిని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించామన్నారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు కోలుకున్నారని వైద్యులు తెలిపారు.

నాటుసారా తాగి ఇద్దరు చేనేత కార్మికులు మృతి

ప్రజాశక్తి - అన్నమయ్య జిల్లా

అన్నమయ్య జిల్లా మదనపల్లిలో విషాదం చోటు చేసుకుంది. నాటుసార తాగి ఇద్దరు చేనేత కార్మికులు మరణించారు. నీరుగట్టువారి పల్లెకు చెందిన రమణ (56) రవి (55) పాతూరులోని పుల్లారెడ్డి వీధిలో నివసిస్తున్నారు. సోమవారం రాత్రి నాటుసారా తాగి వీరిద్దరూ మరణించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్యేక హోదా కోసం

పార్లమెంటును ముట్టడిస్తాం

- సమరయాత్ర సభలో వక్తల హెచ్చరిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు, ప్రత్యేక హోదా అమలుపై బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం ప్రకటించాలని, లేనిపక్షంలో పార్లమెంటును ముట్టడిస్తామని సమరయాత్ర సభలో వక్తలు హెచ్చరించారు. రాష్ట్ర విభజన చట్టం అమలు, హోదాపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. అవసరమయితే రాష్ట్రంలో ఉన్న ఎంపిలంతా మోడీ ఇంటివద్ద ధర్నా చేపట్టాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలో ఉన్న హామీల అమలు కోరుతూ విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన సమరయాత్ర సోమవారం విజయవాడ చేరుకుంది. యాత్రకు బెంజిసర్కిల్లో పెద్దఎత్తున స్వాగతం పలికిన ప్రముఖులు అనంతరం ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో మాట్లాడారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి ఎనిమిదేళ్లు దాటినా ఇప్పటి వరకు చట్టాన్ని అమలు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగులున్నారని తెలిపారు. పరిశ్రమలు లేవని, ప్రత్యేక హోదా వల్ల ఇచ్చే రాయితీల వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయ నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ చట్టంలో పెట్టిన ప్రత్యేక హోదాను బిజెపి తీసేసిందని చెప్పారు. ఎవడి సొమ్మని రాష్ట్రంలో ఉన్న విశాఖస్టీల్ ప్లాంట్‌ను కేంద్రప్రభుత్వం అమ్ముతోందని మండిపడ్డారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని, దీన్ని అన్ని పార్టీలూ ఖండించాలని కోరారు. కేంద్రంపై ఒత్తిడి చేయాల్సిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కేంద్రానికి తాకట్టుపెడుతున్నారని మండిపడ్డారు. సిపిఐ కేంద్ర కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజావ్యతిరేక చట్టాలకు మద్దతిస్తున్న రాష్ట్రప్రభుత్వం రావాల్సిన అంశాలపై ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు హోదాపై మొసలి కన్నీరు కారుస్తున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ భావితరాలకు సంబంధించిన ప్రత్యేక హోదాను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో పాటు సినీ నటులు కూడా కలిసి రావాలని కోరారు. యాత్రలో పాల్గొన్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు కె ప్రసన్నకుమార్, జి రామన్న, లెనిన్ బాబు, శివారెడ్డి, గనిరాజు, శ్రీనివాసు, ఏ రవిచంద్ర మాట్లాడుతూ ఓట్లకోసం, సీట్లకోసం, నోట్ల కోసం తాము యాత్ర చేయడం లేదన్నారు. రాష్ట్రంలో భవితరాల కోసం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దోనేపూడి కాశీనాథ్, దోనేపూడి శంకర్, విద్యార్థి సంఘ నాయకులు సాయికిరణ్, ఏ అశోక్, పావని, వై రాము, జాన్సన్ బాబు, రాజేంద్రబాబు, భాస్కర్ పాల్గొన్నారు. విజయవాడ నుండి బయలుదేరిన యాత్ర రాత్రికి ఏలూరు చేరుకుంది.

సమరయాత్ర ర్యాలీలో బాబూరావు, వనజ, చలసాని శ్రీనివాసరావు, విద్యార్థి, యువజన నాయకులు

సాంకేతిక లోపానికి గురైన విమానం ఇదే

జగన్ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం

- అత్యవసరంగా గన్నవరం విమానాశ్రయంలో ల్యాండింగ్
- మరో విమానంలో రాత్రి ఢిల్లీకి

ప్రజాశక్తి- గన్నవరం

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం ఏర్పడటంతో టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల అనంతరం పైలెట్ సురక్షితంగా గన్నవరం విమానాశ్రయంలో తిరిగి ల్యాండింగ్ చేశారు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. అధికారుల కథనం ప్రకారం... ఢిల్లీలో గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సు సన్నాహక సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక విమానంలో 5.03 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది. ఎసి వాల్వ్‌లో లీకు కారణంగా ప్రెజరైజేషన్ సమస్య తలెత్తినట్లు పైలెట్ గుర్తించి అప్రమత్తమయ్యారు. తిరిగి గన్నవరం విమానాశ్రయంలో విమానం అత్యవసర ల్యాండింగ్ నిమిత్తం విమానాశ్రయ అధికారులకు సమాచారం ఇచ్చారు. విమానాశ్రయ ఎటిసి వెంటనే స్పందించి విమానం అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చారు. దీంతో పైలెట్ విమానాన్ని వెనక్కి మళ్లించి 5.22 గంటలకు విమానాశ్రయంలో అత్యవసరం ల్యాండ్ చేశారు. సురక్షితంగా తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో తాడేపల్లిలోని తన నివాసానికి వెళ్లారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లేందుకు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో రాత్రి పది గంటల ప్రాంతంలో మరో విమానంలో ఆయన ఢిల్లీకి వెళ్లారు.

బోయ/వాల్మీకుల స్థితిగతుల అధ్యయనానికే వచ్చా

- వన్ మ్యాన్ కమిషన్ ఐ. శామ్యూల్ ఆనంద్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రాష్ట్రంలోని బోయ/వాల్మీకుల స్థితిగతులను అధ్యయనం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసిందని వన్ మ్యాన్ కమిషన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం వన్ మ్యాన్ కమిషన్ పబ్లిక్ హియరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ/వాల్మీకుల నాయకులు, ప్రజలు, గిరిజన సంఘాల నాయకుల అభిప్రాయాలు, వాటిపైన అంశాలన్నీ పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వారికి ఎస్‌టిలలో చేర్చే అంశం మీద అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. బోయ/వాల్మీకుల సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో తామంతా ఎస్‌టి జాబితాలోనే ఉన్నామని, 1970 సంవత్సరంలో డీ-నోటిఫైడ్ ట్రైబ్‌గా పేర్కొంటూ బిసిలలో చేర్చారని అన్నారు. పక్క రాష్ట్రాలకు చెందిన బోయ/వాల్మీకులను ఇప్పటికీ ఎస్‌టి జాబితాలో కొనసాగుతున్నారని తెలిపారు. తమను ఎస్‌టి జాబితాలోకి చేర్చాలని కోరారు. ఎస్‌టి హోదా పునరుద్ధరణతోనే ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వన్‌మ్యాన్ కమిషన్ ఐ.శామ్యూల్ ఆనంద్‌కుమార్

ఎస్‌టిల్లో చేర్చ వద్దు...

గిరిజన సంఘాల నాయకులు రాగిరిచంద్రప్ప మాట్లాడుతూ బోయ/వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చవద్దని కమిషన్‌కు సూచించారు. జనాభాలో 7.5 శాతం ఉన్న ఎస్‌టిలు ఇంకా అభివృద్ధి చెందలేదన్నారు. విద్య, వైద్య సౌకర్యాలు గిరిజనుల దరిచేరడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మంది ఎక్కువైతే మజ్జిగ పలచన అన్న చందాన బోయ/వాల్మీకులను ఎస్‌టిలలో చేర్చితే వచ్చే అరకొర సౌకర్యాలు అందవని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు, ఎపి స్టేట్ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, బిసి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బోయ/వాల్మీకి సంఘాల నాయకులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైసిపి అధిష్టానంపై 'కోటంరెడ్డి' అలక..!

- నూతన ఇన్‌ఛార్జిని ప్రకటిస్తారని ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి అధిష్టానంపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అలకపూనారు. ఇటీవల ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలపై ఆయన బహిరంగంగా విమర్శించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ మారుతారని విస్తృత ప్రచారం సాగింది. కోటంరెడ్డికి టికెట్ ఇవ్వరని, టిడిపిలోకి వెళతారని వైసిపిలోని ఓ గ్రూపు ప్రచారం చేసింది. ఈ నేపథ్యంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇటీవల కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ప్రత్యేకంగా పిలిచి మాట్లాడారు. పార్టీ టికెట్ నీదేనని, ఏలాంటి అపోహలూ పెట్టుకోకుండా ప్రజల్లో తిరగాలని సిఎం ఆదేశించారు. అప్పటి నుంచి ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా తిరుగుతున్నారు. కోటంరెడ్డికి రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న ఆనం విజయకుమార్‌రెడ్డిని సిఎం పిలిపించారని, ఆనం రామనారాయణరెడ్డి పార్టీ వీడినా నీవు పార్టీలోనే కొనసాగాలని చెప్పారని సమాచారం. దీంతో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. దీంతో ఆయన తన సొంత ఫోన్ వాడకుండా వేరే ఫోన్ వాడుతున్నానని ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకర్గానికి కొత్త ఇన్‌ఛార్జి నియామకం జరుగుతున్నట్లు ఆదివారం ఉదయం నుంచి ప్రచారం సాగుతోంది. ఇందులో ఆనం విజయకుమార్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి.

ఆర్‌ఎస్‌ఎస్ ప్రమాదాన్ని గుర్తించాలి

- గాంధీ వర్ధంతిలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశంలో ప్రజల మధ్య చీలిక తెస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ ప్రమాదాన్ని గుర్తించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి అన్నారు. సోమవారం ఉదయం వడ్డేశ్వరంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జరుగుతున్న ఐద్వా మహిళా కార్యకర్తల శిక్షణా శిబిరంలో గాంధీ వర్థంతి నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో హిందూ, ముస్లిములు కలిసి ఉండాలని చెప్పిన గాంధీని ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడిగా ఉన్న గాడ్సే దారుణంగా హత్య చేశాడని తెలిపారు. మత ఉన్మాదంతో గాంధీని హత్య చేసిన గాడ్సేని నేడు ప్రధాని మోడీ తదితరులు నెత్తికెత్తుకోవడంతోపాటు స్వాతంత్ర్య సమరయోధుడిగా కీర్తిస్తున్నారని విమర్శించారు. ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులు అమ్ముకునే పనిలో పడిందని తెలిపారు. మూడేళ్ల కాలంలో అదానీ ఆస్తులు పదిలక్షల కోట్లకు చేరాయని, ఇవన్నీ ప్రజల సొమ్మేనని పేర్కొన్నారు. ఇటీవల హిండెన్‌బర్గ్ అనే కంపెనీ అదానీ ఎలా డబ్బు సంపాదించాడో వెల్లడిస్తూ నివేదిక బయటపెట్టిందని పేర్కొన్నారు. ప్రజలను దోచుకోవడమే పనిగా ఉన్న కేంద్రం ప్రజలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, శ్రీనివాసకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆక్వాకు దేశీయ మార్కెట్

- సాధికార కమిటీ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంతర్జాతీయ మార్కెట్‌పై ఆధారపడి ఒడిదుడుకుల సమయంలో ఆక్వా రైతులు నష్టపోకుండా దేశీయంగా మార్కెట్ సదుపాయాలు కల్పించుకోవాలని, అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవకాశాలను ప్రోత్సహించాలని ఆక్వా సాధికార కమిటీ సూచించింది. వెలగపూడి సచివాలయంలో సోమవారం జరిగిన ఆక్వా సాధికార కమిటీ సమావేశానికి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ ఈక్వెడార్, బ్రెజిల్ వంటి దేశాలతో పోటీపడుతూ రాష్ట్రంలో ఆక్వా రైతులు ఎగుమతులు చేస్తున్నారని తెలిపారు. దేశవాళీ వినియోగం కూడా పెంచుకోగలిగితే వ్యాపారానికి మరింత వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఒరిస్సాలో ఉత్పత్తి అవుతున్న ఆక్వా అక్కడి వినియోగానికే సరిపోతోందని చెప్పారు. ఆక్వాసీడ్, ఫీడ్ రేట్లు పెరగకుండా ఎప్పటికప్పుడు ఫిషరీస్ అధికారులు సీడ్ తయారీదారులు, ప్రాసెసింగ్ యూనిట్లతో జరుపుతున్న చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు.

నేటి నుంచి ఎయులో సౌత్‌జోన్ విసిల సదస్సు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీలో రెండ్రోజులపాటు సౌత్ జోన్ యూనివర్సిటీల ఉపకులపతుల సదస్సు జరగనున్నట్టు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) అధ్యక్షులు ఆచార్య సురంజన్ దాస్, ఎయు విసి పివిజిడి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎయు సెనేట్ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతీయ విద్యా విధానం మార్పులకు అవకాశమిస్తోందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధించే ప్రక్రియలో ఉన్నత విద్య, పరిశోధనలు కీలకంగా నిలుస్తాయన్నారు. వీటిని ప్రధానంగా చేసుకుని ఎఐయు సదస్సును మంగళవారం, బుధవారం రెండురోజులపాటు నిర్వహిస్తోందని తెలిపారు. దేశ అభ్యున్నతికి ఉపయుక్తంగా తీసుకోవాల్సిన చర్యలు, అవలంభించాల్సిన విధానాలపై ఒక నివేదికను సిద్ధం చేసి ప్రతి ఏటా అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది 'రీసెర్చ్ - ఎక్సలెన్స్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేటివ్ హయ్యర్ ఎడ్యుకేషన్' అంశంపై సదస్సు నిర్వహించనున్నామని తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఉదయం 11.30 గంటలకు రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరి చందన్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సదస్సును ప్రారంభిస్తారని వెల్లడించారు. సదస్సుకు సౌత్ జోన్‌కు చెందిన 140 మంది విశ్వవిద్యాలయాల ఉపకులపతులు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎఐయు సెక్రటరీ జనరల్ డాక్టర్ పంకజ్ మిట్టల్, ఉపాధ్యక్షులు డాక్టర్ శర్మ పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఎసిపిసి, 26-1-52, కన్నావారితోట, గుంటూరు-4, ఫోన్ : 0863-2337730

(APPENDIX-IV) స్వాధీనత ప్రకటన (స్థిరాస్థుల కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు జారీ చేసిన తేదీ నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలు/ లీగల్ వారసులు / హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.
ఋణగ్రహీతలు / లీగల్ వారసులు/ హామీదారులు సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/ లీగల్ వారసులు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలోని నిబంధనలు 8 మరియు 9తో చదువుకోవల్సిన సదరు చట్టం సెక్షన్13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన **ఆస్తులను స్వాధీనత తీసుకున్నారు.**
ముఖ్యంగా ఋణగ్రహీతలు/ లీగల్ వారసులు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వానిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. **SARFAESI** చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా అస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

	ఋణగ్రహీతలు / లీగల్ వారసులు & హామీదార్ల పేర్లు మరియు చిరునామా
1	ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా: 1) శ్రీ గుడిసేవ హరగోపాల్, తండ్రి : మల్లిఖార్జునరావు, డి.నెం. 16-23-40, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, పాత గుంటూరు, గుంటూరు - 522001. వేరొక చిరునామా : ఫ్లాట్ నెం.007, శ్రీ మహాలక్ష్మి టవర్స్, దేవపురం 5వ లైను, మెయిన్ రోడ్డు, కృష్ణా నగర్ మెయిన్ రోడ్డు, గుంటూరు - 522006. 2) శ్రీమతి కాల్వ రామతులసి, భర్త: గుడిసేవ హరగోపాల్, డి.నెం. 16-23-40, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, పాత గుంటూరు, గుంటూరు - 522001. వేరొక చిరునామా : ఫ్లాట్ నెం.007, శ్రీ మహాలక్ష్మి టవర్స్, దేవపురం 5వ లైను, మెయిన్ రోడ్డు, కృష్ణా నగర్ మెయిన్ రోడ్డు, గుంటూరు - 522006. బి) బకాయిపడిన సొమ్ము : తేది: 29-10-2022 నాటికి రూ.6,18,403/- (అక్షరాల ఆరు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. సి) డిమాండ్ నోటీసు తేది : 29-10-2022, స్వాధీనత నోటీసు తేది : 25-01-2023. డి) స్థిరాస్తి వివరములు : శ్రీ గుడిసేవ హర గోపాల్, తండ్రి: మల్లిఖార్జున రావు గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు పట్టణం, గుంటూరు గ్రామం, దేవపురం 5వ లైన్, మెయిన్ రోడ్, గుంటూరు, డి.నెం.4/ఇ, మున్సిపల్ డోర్ నెం.5-92-3/16లోని 1788.8/9 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో నిర్మించిన "శ్రీ మహాలక్ష్మి టవర్స్" అను పేరు గల అపార్ట్‌మెంట్ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: కోనూరి సత్యనారాయణ మొ॥ వారికి చెందిన ఆస్తి-84'-00", దక్షిణం: సి.రమేష్ బాబు మొ॥ వారికి చెందిన ఆస్తి-145'-00", పడమర: వై.శేషమ్మ గారి ఆస్తి-46'-8", మరల దక్షిణం: వై.శేషమ్మ గారి ఆస్తి-64'-6", మరల పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు-49'-00", ఉత్తరం: యస్.బుల్లయ్య మొ॥ వారు మరియు 2వ ఐటమ్‌కు చెందిన ఆస్తి -222'-0". ఈ హద్దుల మధ్యగల 1788.8/9 చ॥గ॥లు లేదా 1495.74 చ॥మీ॥ల స్థలం, అందులో షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎలోని ఆస్తిలో 26 చ॥గ॥లు లేదా 21.74 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల ఆస్తి అందు గల "శ్రీ మహాలక్ష్మి టవర్స్" నందు క్రింద అంతస్తులో 600 చ॥అ॥ల పరిధిలో (కామన్ ఏరియాలతో సహా) నివాస ఫ్లాట్ నెం.007 అన్ని సదుపాయములు మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో, అన్ని ఈజీమెంటరీ హక్కులు, సదుపాయములతో గల ఆస్తి. హద్దులు: తూర్పు: ఉమ్మడి లిఫ్టు & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఉమ్మడి వరండా & ఓపెన్ టు స్కై, పడమర: ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.008కు మధ్య గల ఉమ్మడి గోడ, ఉత్తరం: గ్రౌండ్ లోని ఓపెన్ ఏరియా. (రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3531/10, తేది.15-04-2010 ప్రకారం)
2	ఎ) ఋణగ్రహీత యొక్క లీగల్ వారసుల పేర్లు మరియు చిరునామా: 1. శ్రీమతి బండి ప్రకాశమ్మ, భర్త : లేటు బండి లక్ష్మీ నారాయణ, ఫ్లాట్ నెం.104, సృజన గ్రాండ్, శ్రీ మల్లిఖార్జునపురం కాలనీ, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గుంటూరు - 522034. 2. కుమారి బండి హారిక, తండ్రి : లేటు బండి లక్ష్మీ నారాయణ, ఫ్లాట్ నెం.104, సృజన గ్రాండ్, శ్రీ మల్లిఖార్జునపురం కాలనీ, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గుంటూరు - 522034. 3. కుమారి బండి సౌమ్య, తండ్రి : లేటు బండి లక్ష్మీ నారాయణ, ఫ్లాట్ నెం.104, సృజన గ్రాండ్, శ్రీ మల్లిఖార్జునపురం కాలనీ, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గుంటూరు - 522034. (ఋణగ్రహీత పేరు & చిరునామా : బండి లక్ష్మీ నారాయణ, తండ్రి : పండు, ఫ్లాట్ నెం.104, సృజన గ్రాండ్, శ్రీ మల్లిఖార్జునపురం కాలనీ, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గుంటూరు - 522034). బి) బకాయిపడిన సొమ్ము : తేది.21-11-2022 నాటికి రూ.33,53,035/- (అక్షరాల ముప్పై మూడు లక్షల యాభై మూడు వేల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. సి) డిమాండ్ నోటీసు తేది : 21-11-2022, స్వాధీనత నోటీసు తేది : 25-01-2023. డి) స్థిరాస్తి వివరములు : శ్రీ బండి లక్ష్మీ నారాయణ, తండ్రి: పండు గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, శ్రీ మల్లిఖార్జునపురం కాలనీ, రెడ్డిపాలెం గ్రామ పంచాయితీ ఏరియా, గుంటూరు డి.నెం.296(బి), 303, 304, 305, 306, 307 మరియు 309, ఉడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.50/89, తేది.09.05.1989 ప్రకారం, ఫ్లాట్ నెం.636లోని విస్తీర్ణం 675.55 చ॥గ॥లు మరియు ఫ్లాట్ నెం.635లోని 732.22 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపు 220 చ॥గ॥లు వీటి మొత్తం విస్తీర్ణం 895.55 చ॥గ॥ల స్థలంలో నిర్మించిన "సృజన గ్రాండ్" అను పేరు గల అపార్ట్‌మెంట్ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు -100'9", దక్షిణం: ఫ్లాట్ నెం.635లోని మిగిలిన స్థలం - 80'0", పడమర: ఇతరుల ఆస్తి - 100'9", ఉత్తరం: ఫ్లాట్ నెం.637 - 80'0". ఈ హద్దుల మధ్యగల 895.55 చ॥గ॥లు లేదా 748.796 చ॥మీ॥ల స్థలం, అందులో షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎలోని ఆస్తిలో 44.77 చ॥గ॥లు లేదా 37.433 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల ఆస్తి అందు గల "సృజన గ్రాండ్" నందు క్రింద అంతస్తులో 1250 చ॥అ॥ల ప్లింత్ ఏరియా పరిధిలో (కామన్ ఏరియా & కార్ పార్కింగ్ ఏరియాతో సహా) నివాస ఫ్లాట్ నెం.104 అన్ని సదుపాయములు మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో, అన్ని ఈజీమెంటరీ హక్కులు, సదుపాయములతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక పార్కింగ్‌తో గల ఆస్తి. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా & ఉమ్మడి మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.103కు మధ్య గల ఓపెన్ టు స్కై. (రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12085/2018, తేది.31-12-2018 ప్రకారం)

తేది.25-01-2023, ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013.
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకం కోసం విక్రయ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనలను చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం 23.01.2023న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 23.012.2023న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ అధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లేరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 22.02.2023, సా.5గం.ల లోపు సమర్పించాలి.క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం
1	10391127 & TCHIN04530001 00062186	శ్రీమతి. దుంపల తులసి చలనకుమారి (రుణగ్రహీత), శ్రీ. దుంపల లక్ష్మణరావు (సహ రుణగ్రహీత)	Rs.23,75,442/- 12.01.2022	రూ. 15,00,000/- (పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 1,50,000/- (ఒక లక్షా యాభై వేల రూపాయలు మాత్రమే)

ఫైనాన్స్ చేయబడిన ప్రాంతంతో స్థిరాస్తి యొక్క వివరణాత్మక చిరునామా: షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రార్ జిల్లా, గుణదల ఎస్‌ఆర్‌ఓ, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నం.190/8, 193/1 సైట్ కొలిచే 435-55 చ.గజాలు ఉన్న హద్దులు: తూర్పు: బి సాంబశివరావు యొక్క ఆస్తి, దక్షిణం: వి. కన్నియ్య యొక్క ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్రమీళారాణి యొక్క ఆస్తి. ఈ సరిహద్దులు పేర్కొనబడని వాటా పరిధిలో 36-00 చ.గజాలు. లేదా 30-09 చ.మీటర్లు. మొత్తం నుండి విస్తీర్ణం కొలిచే 435-55 చ.గజాలు. లేదా 364.16 చ.మీటర్లు.
షెడ్యూల్-బి: పైన వివరించిన షెడ్యూల్-ఎ ఆస్తి మొత్తం "పుల్లమ్మ ఎన్‌క్లేవ్" పేరు మరియు శైలి గల అపార్ట్‌మెంట్ నిర్మాణంలోని 2వ అంతస్తులో ఆ ఫ్లాట్ నం.301, మూల్యాంకనం నం.1812, డో.నం.7-107 ఉన్న హద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.302, దక్షిణం: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్.
పై సరిహద్దులు ఫ్లాట్ నం.301, 2వ అంతస్తు మధ్య కొలిచే 777 చ.అడుగులు., ప్లింత్ ఏరియా, 50 అడుగుల కామన్ ఏరియా, పార్కింగ్‌తో అన్నీ ఉపకరణములు, ఫిక్చర్స్, ఫిట్టింగులతో కలిసి అన్నీ ఉమ్మడి హక్కులు కామన్ సౌకర్యాలు అనగా మెట్లకేస్, డ్రైనేజి, నీరు తో కలిపి దానికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు అహ్వానించడమైనది
రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'అధీకృత ఆఫీసర్‌కు టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను: ఇ-వేలం 23.02.2023న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ **https://sarfaesi.auctiontiger.net** ద్వారా జరుగుతుంది.
నియమాలు మరియు నిబంధనలు:
1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లి ఒకసారి వేలం కొరకు ఉంచబడును.
2) ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు.
3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు)
4) ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్‌ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును.
5) ఆధిక్యతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షిణత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.
6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకంను వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.
7) ఆస్తి యొక్క తనిఖీ 13.02.2023న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో చేపట్టవచ్చును.
8) కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు 'ఆధీకృత అధికారి'కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటి ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది.
9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను అస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా ఆధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను.
10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్థిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్థి దావాలు కోల్పోవలసి ఉంటుంది.
11) ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లెయింలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు.
12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్‌టైగర్), చిరునామా: బి-704, వాల్ స్ట్రీట్-2, ఓరియంట్ క్లబ్, గుజరాత్ కాలేజీ వద్ద, ఎల్లీస్ బ్రిడ్జి, అహమదాబాద్-380006 గుజరాత్ (ఇండియా) మొబైల్: 9265562821 మరియు ఫోన్: 07961200 594 / 598 / 559/ 587 / 554 ఇ మెయిల్ ఐడి: **Gujarat@auctiontiger.net** లేదా మనిష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి: **Manish.bansal@tatacapital.com** ని సంప్రదించవచ్చు. ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి.
13) 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/ రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది.
14) పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ **https://bit.ly/3jj6lsZ** లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.
15. దయచేసి ఈ లింక్ **https://www.tatacapital.com/property-disposal.html** ని కూడా సందర్శించండి. దయచేసి గమనించండి టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

తేది: 31.01.2023,
ప్రదేశం: విజయవాడ.
సం/- ఆధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

MOTILAL OSWAL HOME LOANS
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టార్ ఆఫీసు: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025. టెలి: (022) 47189999,
Website: www.motilaloswalhf.com, Email: hfquery@motilaloswal.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

ఏదైతే మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క దిగువ సంతకందారుడైన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఇన్ కంప్లియన్స్ ఆఫ్ రూల్ 8(1) ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు/ల స్వీకరణ యొక్క నోటీసు(ల)/ తేది నుండి 60 రోజులలోగా ప్రతి ఖాతా ఎదురుగా పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించమని సంబంధిత రుణగ్రహీత/లు పిలుస్తూ ప్రతి ఖాతా ఎదురుగా పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు/లు జారీ చేయబడినాయి.
రుణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తి/లతో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, సదరు ఆస్తి/లతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలకు గమనించాల్సిందేమనగా ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు ఉన్నంత సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలకు అహ్వానించడమైనది.

క్ర. సం	లోన్ గ్రిమెంట్ నెం./రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/హామీదారుడు	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది	తనఖాపెట్టిన ఆస్తు/ల వివరణ
1	LXVIJ00117-180051794 ప్రసన్న కుమారి రఘు తెలగతోటి మరియు రఘు సుబ్బారావు తెలగతోటి	22-03-2021 for Rs. 2385585/-	27-01-2023	ఎస్.వై.నం.124, వార్డు నం.13, ధరణికోట గ్రామ పంచాయతీ, అమరావతి మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522020

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,
తేది: 31.01.2023.
సం/- అధీకృత అధికారి,
(మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)
*అనువాదంలో వ్యత్యాసం ఉన్నట్లయితే, ఇంగ్లీష్ వర్షన్‌ను పరిగణించగలరు.

కోర్టు కెక్కిన ఉద్యోగ సంఘ నేతలు

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇచ్చేలా చట్టం చేయాలని కోరుతూ గవర్నర్‌ను కలిసిన ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నేతలకు ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులను హైకోర్టులో సవాల్ చేశారు. షోకాజ్ నోటీసును ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ సవాల్ చేసిన రిట్‌ను సోమవారం న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు వద్దకు విచారణకు వచ్చింది. ఇది సర్వీస్ మేటర్ అనుకుని ఈ బెంచ్‌కి రిజిస్ట్రీ కేటాయించిందని, ప్రభుత్వం ఈనెల 23న ఇచ్చిన షోకాజ్ నోటీసును సవాల్ చేసిన కేసని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వివరించారు. ఈ రిట్‌ను తగిన బెంచ్‌కి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీకి న్యాయమూర్తి ఆదేశించారు.

వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.50వేల కోట్లు

- రాష్ట్ర సదస్సు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వృత్తిదారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.50 వేల కోట్లు కేటాయించాలని ఏపి చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం విజయవాడలోని ఎంబివికెలో ఏపి చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ సదస్సుకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వెనుకబడిన తరగతుల ఆర్థికంగానూ, సామాజికంగానూ వెనుకబడి వున్నాయని చెప్పారు. దేశంలో నూతన ఆర్థికవిధానాలు అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వాలు చేతివృత్తిదారులను పూర్తిగా విస్మరిస్తున్నాయని అన్నారు. వృత్తిదారులకు అన్ని విధాలా అణిచివేస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కేంద్రంలోని నరేంద్రమోడీ, రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు పోటాపోటీగా చేతివృత్తులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల సేవలో తరిస్తున్నాయరని విమర్శించారు. కార్మిక, కర్షక, చేతివృత్తిదారులకు వ్యతిరేకమైన విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలకు సమాయత్తం కావాలని కోరారు. వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు శాసన మండలిలో ప్రస్తావిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏపి చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మస్తాన్ భాస్కరరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిల పేరు చెప్పి వైసిపి కార్యకర్తలకు ఉపాధి చూపుతోందన్నారు. బిసిలకు సంబంధించిన ఒక వృత్తికులాన్ని కూడా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లోని కుంటలు, మైదానాలను సైతం కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ 215 జీఓను తెచ్చి చేతివృత్తిదారులకు తీవ్రమైన అన్యాయం చేసిందని విమర్శించారు. ఈ జీఓ రద్దుకు ఉద్యమించాలని కోరారు. రజకులు, క్షౌర వృత్తిదారులు సామాజికంగా వివక్షను ఎదుర్కొంటున్నారని వీరికి సామాజిక భద్రత కల్పించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి వృత్తిదారుని సంక్షేమం కోసం కుటుంబానికి రూ.25 వేలు చెల్లించాలని, ప్రమాదంలో మృతిచెందిన వృత్తిదారుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి వృత్తిదారునికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందించాలన్నారు. సదస్సులో ఏపి మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కర్రి చంద్రశేఖర్, కొల్లాటి శ్రీనివాసరావు, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఫుంటా శ్రీరామ్, కెరారి పెద్దబ్బాయి, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జుత్తిగ నరసింహమూర్తి, యర్రా దేముడు, క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అలేటి విఠలరావు, వడ్డెర వృత్తిదారుల సంఘం కన్వీనర్ గుంజి దయాకర్, రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నమర్రివీడు గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు

సిఐడి విచారణకు హాజరైన చింతకాయల విజయ్

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ సోమవారం గుంటూరులోని సిఐడి అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గతంలో భారతి పే పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోను పోస్టింగ్ చేసిన కేసులో ఆయనకు సిఐడి అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇటీవల నర్సీపట్నంలో ఆయనకు సిఐడి నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో విచారణకు విజయ్ హాజరయ్యారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిఐడి కార్యాలయం వద్దకు వచ్చేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. విచారణ అనంతరం చింతకాయల విజయ్ మీడియాతో మాట్లాడుతూ తనకు నోటీసుల ఇవ్వడం ద్వారా అధికారులు ప్రజల దృష్టిని మళ్లించడానికే ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తనకు సంబంధంలేని ప్రశ్నలతో వేధించారని ఆరోపించారు. అధికారుల విచారణకు తాను పూర్తిగా సహకరించానని తెలిపారు. బిసిలను వేధించడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఫిబ్రవరి 16న మళ్లీ విచారణకు హాజరు కావాలని సిఐడి అధికారులు కోరారని విజయ్ తెలిపారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా వ్యవహరింపబడినది)
CIN:L65110TN2014PLC097792
రిజిస్టర్డ్ ఆఫీస్: కెఆర్ఎం టవర్స్, 7వ ఫ్లోర్, హారింగ్టన్ రోడ్, చెట్‌పట్, చెన్నయ్ 600031
ఫోన్: +91 44 45644000 ఫ్యాక్స్ఫ +91 4445644022
అధీకృత అధికారి: దురుభాగ్యరాజు, కాంటాక్ట్ నెం.9573715820
దేవజ్యోతిరాయ్, కాంటాక్ట్ నెం.9874702021

IDFC FIRST Bank

అనుబంధము 4ఎ (రూల్ 8(6))
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2002తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు తమ రుణ సౌకర్యం కోసం బ్యాంకుకు తనఖా పెట్టిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్న దిగువ సంతకందారైన ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా వ్యవహరింపబడినది)కు చెందిన అధీకృత అధికారి 30 జూన్ 2021 నాటికి బ్యాంకుకు రావల్సిన బకాయి మొత్తం రు.27,99,653.04/- మొత్తమును రికవరీ చేయుటకు వీలుగా బ్యాంకు ఆధీనంలో వున్న దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులను 'ఎక్కడ ఎలా వున్నది అలా' 'అందులో ఏముంటే అది' అన్న ప్రాతిపదికపై విక్రయించబడునని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియచేయటమైనది. రుణగ్రహీతలైన 1. ధారా మాణిక్యాలరావు, 2. ధారా రుక్మిణి తాయారు, 3. శ్రీ కాత్యాయనీ ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్‌లు, 30 జూన్ 2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రు.27,99,653.04/-. విక్రయించబడు తనఖా ఆస్తుల రిజర్వ్ ధర రు.31,03,200/- (ముప్ఫయ్ ఒక్క లక్షల మూడు వేల రెండువందల రూపాయలు మాత్రము), ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రు.3,10,320/- (మూడు లక్షల పదివేల మూడువందల ఇరవై రూపాయలు మాత్రము).

తనఖా ఆస్తుల వివరాలు

కృష్ణా జిల్లా విజయవాడ, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా ప్రకాశ్ నగర్ పాయకాపురంలో వార్డు నెం.19, బ్లాక్ నెం.40, ఆర్ఎస్ నెం.8పి,46,47పి,48,57,58,59,60పి,66పి,80,85లో పాత అసెస్మెంట్ నెం.43444, కొత్త అసెస్మెంట్ నెం.157882, డోర్ నెం.77-40/1-5తో వున్న 72.00 చ.గజాలు (60.20 చ.మీటర్ల) విస్తీర్ణం కలిగిన స్థలం, అందులో నిర్మితమైన ఆర్‌సిసి భవనం. హద్దులు: తూర్పు. ప్లాట్ నెం.1045, పశ్చిమం. మున్సిపల్ రోడ్, ఉత్తరం. ప్లాట్ నెం.1015, దక్షిణం. ప్లాట్ నెం.1017.
విక్రయానికి సంబంధించిన మరిన్ని నియమనిబంధనల కోసం ఐడిఎఫ్‌సిఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో పొందుపర్చిన లింక్‌ను www.idfcfirstbank.com పరిశీలించగలరు.

తేదీ: 31/10/2023
సం/-అధీకృత అధికారి,
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా వ్యవహరింపబడినది)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
చినకాకాని బ్రాంచి (29602), చినకాకాని, మంగళగిరి (మం), గుంటూరు,
Mail:ubin0929603@unionbankofindia.bank

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు : ఎఎక్స్ఎ లైఫ్ సైన్సెస్ ప్రై.లి., పార్ట్నర్‌షిప్ ఫర్మ్ వేములపల్లి శ్రీకాంత్ & గరిడేపల్లి అన్వేష్, డి.నెం. 32-30-3/1ఎ, గుమ్మడితోట ఏరియా, మొఘల్‌రాజపురం, విజయవాడ-520010. 2) తనఖాదారు (లు) : వేములపల్లి శ్రీకాంత్, తండ్రి : సాంబశివరావు, డి.నెం. 7-58, లైబ్రరీ వీధి, నిడమానూరు, విజయవాడ-521104. 3) కో-ఆబ్లిగెంట్ / హామీదారు(లు) : గరిడేపల్లి అన్వేష్, తండ్రి : శంకర్‌కుమార్, డి.నెం. 32-13/3-2బి, పటమటవారి వీధి, చలసాని టవర్స్ దగ్గర, మొఘల్‌రాజపురం, విజయవాడ-520010. హామీదారులు : 1) రాజ్‌పతూర్ని క్రాంతికుమార్, తండ్రి : రాజేంద్రప్రసాద్, హెచ్.నెం. 54-16-1/7/1, శ్రీ లక్ష్మినివాస్, రోడ్ నెం. 1, వెటర్నరీ కాలనీ, విజ పాలిటెక్నిక్, విజయవాడ-520008. 2) అర్వపల్లి నాగ సుబ్రహ్మణ్యం, తండ్రి : సుబ్బారావు, హెచ్.నెం. 6-19-232, 1వ అంతస్తు, అచ్చయ్య వీధి, రావిచెట్టు సెంటర్, కొత్తపేట, విజయవాడ-520001. 3) గరిడేపల్లి శిరీష, భర్త : అన్వేష్, హెచ్.నెం. 32-13/3-2బి, పటమట వారి వీధి, చలసాని వారి టవర్స్ దగ్గర, మొఘల్‌రాజపురం, విజయవాడ-520010

ఫెసిలిటీ / లోన్	లిమిట్స్	సమయం	బకాయి మొత్తము (రూ.) ది. 11-12-2022
Cash Credit 565141000041201	రూ. 24,50,000/-	26-10-2017	Rs. 4,70,000.00

ప్రాథమిక హామీ : కృష్ణా జిల్లా, తూర్పు గుణదల జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామ పంచాయితీ ఏరియా, నిడమానూరు గ్రామం, పూర్వపు డి.నెం. 192-3, పూర్వపు అసిస్మెంట్ నెం. 242, ప్రస్తుత అసిస్మెంట్ నెం. 835, డి.నెం. 7-58 వద్ద మొత్తం 8225 చ॥లింకులు లేదా 398.09 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్, మీలో నెం. 1 కి చెందినది. హద్దులు : తూర్పు : అరవపల్లి వీరయ్య గారి స్థలము, దక్షిణం : పువ్వాడ సుబ్బారావు గారి ఆస్తి కొంత వరకు మరియు వేముపల్లి పిచ్చయ్య గారి ఆస్తి కొంత వరకు, ఉత్తరం : పంచాయితీ బోర్డుకి చెందిన రోడ్డు, పడమర : కానూరు వెంకటేశ్వరరావు గారి ఆస్తి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు క్యాష్ క్రెడిట్ లోన్ క్రింద మా చినకాకాని బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను ది. 11-12-2022న నిరర్థక ఆస్తిగా (NPA) వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదీన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుప బడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను [illegible]

తేది : 09-01-2023 సం/- అధీకృత ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Ref No: DCB/Sec13(2)/Dec'22/491107
Date: 16/12/2022

డిసిబి బ్యాంక్

1. గుంటూరు రఘు (మరణించారు) (ఋణగ్రహీత) [illegible]

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు [illegible]

క్ర.సం.	ఋణ ఖాతా నం. & ప్రొడక్ట్	ఋణ మొత్తాలు రూ.	డిస్బర్స్‌మెంట్ తేది	వడ్డీ రేటు	16.12.2022 నాటికి పూర్తి బకాయి మొత్తం (రూ)
1.	DRBLGUN00491107 & హౌసింగ్ లోన్	27,00,000/-	31/08/2019	14.45%	10,68,888.64/-
2.	DRBLGUN00523910 & GECL Loan	5,30,000/-	08/03/2021	9.25%	5,04,450.00/-
	మొత్తం	32,30,000/-			15,73,338.64/-

[illegible]

మీకు విధేయులు,
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరుపున
అధీకృత అధికారి.

రేపు గెలాక్సీ కొత్త ఎస్ సిరీస్ ఆవిష్కరణ

గూర్‌గావ్ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ఫిబ్రవరి 1న తన నూతన గెలాక్సీ ఎస్ సిరీస్ ఫోన్లను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. సౌత్ కొరియన్‌కు చెందిన ఈ కంపెనీ గెలాక్సీ ఎస్23 సిరీస్‌ను విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. గెలాక్సీలో ఈ సిరీస్ కొత్త ఇన్నోవేషన్ అని సామ్‌సంగ్ ఎంఎక్స్ బిజినెస్ ప్రెసిడెంట్ టిఎం రోహ్ పేర్కొన్నారు. ఇది తమ నిబద్ధతను రెట్టింపు చేయనుందన్నారు. ఇందులో గెలాక్సీ23, గెలాక్సీ 23 ప్లస్, గెలాక్సీ 23 అల్ట్రాలను ప్రవేశపెట్టనున్నామన్నారు.

గ్రామ సచివాలయాల విఆర్‌ఓల జాబ్‌చార్ట్

- జిఒఎంఎస్ నెంబరు 31 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ సచివాలయాల్లో పనిచేసే విఆర్‌ఓలు, వార్డు రెవెన్యూ అధికారులకు కలిపి ఉమ్మడి జాబ్ చార్టును ప్రభుత్వం విడుదల చేసింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జీఓ ఆర్‌టి నెంబరు 31ని సోమవారం విడుదల చేసింది. జిఒలో పేర్కొన్న ప్రకారం అగ్నిప్రమాదాలు, తుపానులు, ఆహారాలు, విపత్తు నిర్వహణ విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వ సూచనల ప్రకారం ఓటర్ల జాబితాల తయారీ, ఇతర ఎన్నికల విధులను నిర్వహణలో సహకరించడం, రెవెన్యూ రికార్డుల మ్యుటేషన్ పనులు, నేటివిటీ సర్టిఫికెట్, నివాస ధ్రువీకరణపత్రం, సాల్వెన్సీ సర్టిపికెట్‌లు జారీ చేయడం, చేనేత కార్మికులకు డిపెండెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయడంతోపాటు గ్రామవార్డు సచివాలయాలలో రెవెన్యూశాఖకు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారానికి హాజరుకావాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శి/వార్డు సెక్రటరీతోపాటు లైన్ డిపార్టుమెంట్‌కు తీసుకున్న చర్యలు నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. పంటలు ,పొలాలు అజమాయిషీతో పాటు 100 శాతం రాళ్లను సర్వే తనిఖీలు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ భూములు, ఆస్తులను ఆక్రమణల నుంచి కాపాడేందుకు ప్రజలకు అందుబాటులో ఉన్న భూమితో సహా నష్టం, దుర్వినియోగం జరగకుండా చూడటం చేయాల్సి ఉంటుంది. రోడ్లు, వీధులు, బహిరంగ ప్రదేశాలు, ఆదాయానికి సంబందించిన సెస్ పన్నులు, ఇతర మొత్తాల సేకరణ వసూలు చేయాల్సి ఉంటుందని జీఓలో పేర్కొంది.

రెవెన్యూ రికవరీ చట్టం అమలుతోపాటు తహసీల్దార్, జిల్లా రెవెన్యూ అధికారులు, సిసిఎల్ఎ నుంచే వెలువడే ఉత్తర్వులను అమలు చేయడం చేయాల్సి ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఒకే సమయంలో అనేక విధులు నిర్వహించాల్సి ఉన్న సమయంలో జాబ్‌చార్ట్ ప్రకారం ఏదైతే ఇంపార్టెంట్ అంశమైతే ఆ అంశానికి ప్రాధాన్యత నివ్వాలని జీఓలో స్పష్టం చేశారు.

వైసిపి పాలనలో పెరిగిన అప్పులు

- బిసిలకు తీవ్ర అన్యాయం
- ఆదరణ పథకాన్ని నీరు గార్చారు : లోకేష్

ప్రజాశక్తి- వి.కోట (చిత్తూరు జిల్లా)

వైసిపి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని నీరుగార్చిందని, ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. ప్రభుత్వం ఆదాయ మార్గాలను వదిలేసి పన్నుల భారాలు మోపుతోందని దుయ్యబట్టారు. బిసిలకు అన్యాయం చేస్తోందని, ఆదరణ పథకాన్ని నీరుగార్చిందని విమర్శించారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం నాటికి నాల్గో రోజుకు చేరుకుంది. పలమనేరు నియోజకవర్గంలోని వి.కోట మండలంలోనికి ప్రవేశించింది. వి.కోట మండలం అన్నవరంలో టిడిపి శ్రేణులు ఈ పాదయాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికాయి. మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం పాదయాత్ర కొనసాగింది. పడగలకుప్పం వద్ద పట్టు రైతులతో లోకేష్ ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గందారుమాకులపల్లె వద్ద నియోజక వర్గంలోని వడ్డెర సామాజిక తరగతి వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. టిడిపి ప్రభుత్వంలో చేతి వృత్తుల వారికి అందించిన ఆదరణ పథకాన్ని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. వైసిపి పాలనలో బిసిలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఉపకులాల వారీగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసినా వాటికి నిధులు మంజూరు చేయకపోవడం బిసిలను మోసగించడమేనని అన్నారు.

తెలుగు యువత 'హలో లోకేష్'

స్థానిక జిఎంఆర్ కల్యాణ మండపంలో నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో యువతతో లోకేష్ మమేకమయ్యారు. ఫీజు రీయింబర్స్ సక్రమంగా జరగక ఉన్నత చదువులకు అవస్థలు పడుతున్నామని పలువురు విద్యార్థులు ఆయన ముందు ఏకరువుపెట్టారు. గత ప్రభుత్వంలో వి.కోటలో ఏర్పాటు చేసిన గార్మెంట్స్‌ను ప్రస్తుత ప్రభుత్వం మూసివేయడంతో ఉపాధి కోల్పోయామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు పొందిన యువతకు ఈ ప్రభుత్వం తొలగించిందని పలువురు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వీటిపై లోకేష్ స్పందిస్తూ 39,400 కంపెనీలను చంద్రబాబు గత ప్రభుత్వంలో తీసుకొచ్చి 5.13 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించారన్నారు. జగన్ అధికారం చేపట్టాక రివర్స్ పాలనలో యువత నిరుద్యోగులుగా మారారని దుయ్యబట్టారు.

మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ ఆకర్షణీయ ఫలితాలు

మెకానికల్ విభాగం ఉత్తమ ప్రదర్శన

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, డిజైనింగ్ సేవల్లో ఉన్న మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సివిల్, మెకానికల్ విభాగాల ప్రధాన మద్దతుతో 452.5 శాతం వద్ధితో రూ.9.2 కోట్ల నికర లాభాలు సాధించింది. అంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.1.67 కోట్ల లాభాలను నమోదు చేసింది. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ టర్నోవర్ 71 శాతం అధికమై రూ.40.7 కోట్లుగా ఉంది. ఏప్రిల్-డిసెంబర్ కాలంలో రూ.104 కోట్ల టర్నోవర్‌తో రూ.19 కోట్ల నికరలాభం సాధించింది. సివిల్, మెకానికల్ విభాగాలు రెండూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాయని మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ సిఎండి జె.లక్ష్మణ రావు తెలిపారు. 'మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన కంపెనీల మోడళ్లకు 3డి, 2డి, రోబోటిక్స్ సేవలను అందిస్తోంది. ఇటువంటి సర్వీసులను ఆఫర్ చేస్తున్న అతికొద్ది భారతీయ కంపెనీల్లో మోల్డ్‌టెక్ ఒకటి. యూరప్, ఉత్తర అమెరికాలోని ఆటోమొబైల్ కంపెనీలకు అనుభవం కలిగిన డిజైన్ హౌస్‌గా ఈ ప్రస్థానం సహాయకారిగా ఉంది. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్ సంస్థల నుంచి డిజైన్ సేవల కోసం పెద్ద ఎత్తున డిమాండ్ ఉండబోతోంది. యూరప్, మెక్సికో నుంచి ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి. ఇవిలపై ఇప్పుడు దష్టిసారించాం. అక్కడి మార్కెట్లో విస్తరణ కోసం కనెక్షన్ డిజైన్, స్ట్రక్చరల్ డిజైనింగ్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ రంగ కంపెనీలను కొనుగోలు చేస్తాం. ఇవి కంపెనీలతో ఉన్న భాగస్వామ్యం మెకానికల్ విభాగం వద్ధికి దోహదం చేసింది. ఆర్డర్ బుక్ ఎన్నో రెట్లు పెరిగింది. రానున్న త్రైమాసికాల్లో ఈ వృద్ధి కొనసాగుతుంది' అని లక్ష్మణ రావు ధీమా వ్యక్తం చేశారు.

అదాని గ్రూపును ప్రశ్నిస్తాం..!

- ఎల్ఐసి ఎండి కుమార్ వెల్లడి

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు కంపెనీల షేర్లు భారీగా పతనం అవుతోన్న నేపథ్యంలో వాటిలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) తాజాగా స్పందించింది. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు అదానీ కంపెనీల షేర్ల పతనంతో ఎల్ఐసి కూడా వేల కోట్ల నష్టాలు చవి చూస్తోంది. ఈ విషయమై అదానీ గ్రూపును ప్రశ్నించే హక్కు తమకు ఉందని ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ కుమార్ రాయిటర్స్‌తో పేర్కొన్నారు. దీనిపై త్వరలోనే స్పష్టత తీసుకుంటామన్నారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూపు ఇచ్చిన స్పందనను విశ్లేషిస్తున్నామన్నారు. వచ్చే కొన్ని రోజుల్లో అదానీ గ్రూపు ప్రతినిధులతో సమావేశమై పూర్తి సమాచారం కోరుతామన్నారు. తమ సంస్థ ఆందోళన చెందుతున్న అంశాలపై అదానీ గ్రూపు నుంచి ఏ విధమైన సమాధానం వస్తుందో చూస్తామన్నారు. ఒకవేళ సరైన సమాచారం రాకుంటే మరింత స్పష్టత కోరతామని వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితులు వేగంగా మారుతున్నాయన్నారు. భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టిన సంస్థగా ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రశ్నలు అడిగే హక్కు తమకు ఉందన్నారు. ప్రస్తుతం కొంత చెడు పరిణామాలు చోటు చేసుకుంటున్నప్పటికీ.. తాము దీర్ఘకాల దృష్టితో వ్యవహరిస్తామన్నారు. కాగా తమ మొత్తం రూ.41.66 లక్షల కోట్ల ఆస్తుల్లో 0.975 శాతం మాత్రమే అదానీ గ్రూపులో పెట్టుబడులుగా పెట్టినట్లు ఎల్ఐసి మరో ప్రకటనలో తెలిపింది. అదానీ గ్రూపులో 2022 డిసెంబర్ 31 నాటికి వివిధ దశల్లో మొత్తంగా ఈక్విటీ, రుణాల రూపంలో రూ.35,917.31 కోట్లు పెట్టుబడి చేయగా.. జనవరి 27 నాటికి మార్కెట్ విలువ ప్రకారం రూ.56,142 కోట్ల విలువ ఉందని పేర్కొంది.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీస్: 1వ ఫ్లోర్, 'డేర్‌హౌస్', నెం.2, ఎన్ఎస్‌సి బోస్ రోడ్, చెన్నయ్ 600001
బ్రాంచ్: ఇంటి నెం.6-9-23, వార్డు 3, 9వ లేన్, 2వ ఫ్లోర్, అరండల్ పేట, గుంటూరు 522002

(రూల్ 8(1) కింద) స్వాధీనతా నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(12)తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలతో దిగువ సంతకందారైన మెస్సర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన అధీకృత అధికారి సంస్థ నుండి రుణసౌకర్యమును పొందిన రుణగ్రహీతలు 1. శ్రీనివాసరావు దేవరశెట్టి, 26-20-73, ఎటి అగ్రహారం, 18వ లైన్, శివరామ్‌నగర్ ఎదురుగా, చుట్టుగుంట వద్ద, గుంటూరు 522004, 2. మేఘనా చిల్లీస్, 26-20-73, ఎటి అగ్రహారం, 18వ లైన్, శివరామ్‌నగర్ ఎదురుగా, చుట్టుగుంట వద్ద, గుంటూరు 522004, 3. ఝాన్సీ దేవరశెట్టి 26-20-73, ఎటి అగ్రహారం, 18వ లైన్, శివరామ్‌నగర్ ఎదురుగా, చుట్టుగుంట వద్ద, గుంటూరు 522004, 4. చంద్రశేఖర ప్రసాద్ దేవరశెట్టి 26-20-73, ఎటి అగ్రహారం, 18వ లైన్, శివరామ్‌నగర్ ఎదురుగా, చుట్టుగుంట వద్ద, గుంటూరు 522004, 5. పద్మజ దేవరశెట్టి, 26-20-73, ఎటి అగ్రహారం, 18వ లైన్, శివరామ్‌నగర్ ఎదురుగా, చుట్టుగుంట వద్ద, గుంటూరు 522004, 6. వెంకట స్వామి దేవరశెట్టి, 26-20-73, ఎటి అగ్రహారం, 18వ లైన్, శివరామ్‌నగర్ ఎదురుగా, చుట్టుగుంట వద్ద, గుంటూరు 522004లకు వారు 07-06-2021 నాటికి బకాయి పడిన మొత్తం రు.36,12,079.04/- (ముప్ఫయ్ ఆరు లక్షల పన్నెండు వేల డెబ్బయ్ తొమ్మిది రూపాయల నాలుగు పైసలు మాత్రము)ను వడ్డీతో సహా నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించాలని కోరుతూ 10-06-2021వ తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీతలు నిర్దేశిత గడువులోగా బకాయి మొత్తమును చెల్లించటంలో విఫలం కావటంతో వారు రుణసౌకర్యము పొందుటకు హామీగా సంస్థకు తనఖా పెట్టిన ఈ దిగువ పేర్కొన్న స్థిరాస్తులను గౌ.ఛీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ గుంటూరు వారు ది 24-1-2023వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులు Crl.M.P.No.101 /2022 . ప్రకారం దిగువ సంతకందారైన మెస్సర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ది 28-01-2023వ తేదీన స్వాధీనం చేసుకున్నారని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకానికి, రుణగ్రహీతలకు తెలియచేయటమైనది. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనల కింద ఈ నోటీసు ద్వారా అందుబాటులోకి వచ్చిన గడువులో బకాయి సొమ్మును పూర్తి వడ్డీ, వర్తించే ఇతర ఛార్జీలతో కలిపి మొత్తము చెల్లించి తనఖా ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా రుణగ్రహీతలకు సూచించటమైనది.
ఈ దిగువ పేర్కొనబడిన తనఖా ఆస్తులు మెస్సర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీకి రుణగ్రహీతలు 07-06-2021 నాటికి బకాయి పడిన మొత్తం రు.36,12,079.04/- (ముప్ఫయ్ ఆరు లక్షల పన్నెండు వేల డెబ్బయ్ తొమ్మిది రూపాయల నాలుగు పైసలు మాత్రము)ను వడ్డీతో సహా కలిపిన మొత్తానికి హామీగా వున్నందున వాటిపై ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు సూచించటమైనది.
స్థిరాస్థి వివరములు
గుంటూరు జిల్లా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చుట్టుగుంట శివరామ్‌నగర్ పాత డోర్ నెం.54-67, కొత్త డోర్ నెం.26-20-73, వార్డు (పాత) నెం. 17, కొత్త నెం.23, బ్లాక్ నెం.1 పాత అసెస్మెంట్ నెం.39309/Z/79 కొత్త అసెస్మెంట్ నెం.1021030015, టిఎస్ నెం.41,42,44లో ప్లాట్ నెం.4లో వున్న 135.75 చ.గజాల విస్తీర్ణం కలిగిన భూమి. దీనిని గుంటూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ది. 30-11-2017వ తేదీన రిజిస్టరైన గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.9965/2017 ద్వారా పొందారు. హద్దులు ఉత్తరం. డి చంద్రశేఖరప్రసాద్, దక్షిణం. ఎం శ్రీనివాసరావు, తూర్పు. జి సుబ్బారావు, పశ్చిమం. ఎటి అగ్రహారం మెయిన్‌రోడ్.

తేదీ: 31-01-2023
స్థలం: గుంటూరు
సం/- అధీకృత అధికారి
మెస్సర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీస్: 1వ అంతస్తు, 'దారె హౌజ్' నం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600001

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారులకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సిక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, వాటిని చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సిఐఎన్: ఎల్65993టిఎన్1978పిఎల్‌సి007576), సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత వివరించిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన మరియు నిర్మాణాత్మక స్వాధీనంచేసుకోబడినది. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిగా రుణ ఒప్పందం యొక్క నియమాలలో వర్తించబడు తదుపరి వడ్డీతోసహా వాస్తవ చెల్లింపు తేది వరకు అసలు బకాయి, ఏరియర్స్ (సరైన ఆలస్యపు చార్జీలతో కలిపి) మరియు వడ్డీలను రికవరీచేయుట కొరకు వాటిని ఇ-వేలం ద్వారా "ఏది ఎక్కడ ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన" 16.02.2023న మ. 02.00గం.ల నుండి సా॥ 04.00గం.ల వరకు (టెండరు పత్రం యొక్క నియమాలలో ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) విక్రయించబడుతుంది.

	[A]	[B]	[C]	[D]	[E]&[F]	[G]
క్ర. సం.	ఖాతా నం. & రుణగ్రహీత, తాకట్టుదారుల/హామీదారుల పేరు	స్వీకరించాల్సిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ డెట్స్)	స్థిరాస్తి వివరణలు	స్వాధీనతా విధానం	రిజర్వు ధర (రూ.లలో)/ ధరావత్తు (రూ.లలో)	వేలం తేది & సమయం
1	Loan Account No. X0HLVJI00001958286 గుంటుపల్లి పూర్ణ వంశి, డోర్ నం.12-207, ఫ్లాట్ నం.120, 5వ రోడ్డు, పోరంకి, విజయవాడ, కృష్ణా-521137, ఆం.ప్ర., గుంటుపల్లి కస్తూరి, డోర్ నం.12-207, ఫ్లాట్ నం.120, 5వ రోడ్డు, పోరంకి, విజయవాడ, కృష్ణా-521137, ఆం.ప్ర.,	24.04.2021 నాటికి రూ.50,13,421/- (రూపాయలు యాభై లక్షల పదమూడు వేల నాలుగు వందల ఇరువై ఒకటి మాత్రమే)	కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, గోషాల గ్రామం& గ్రామపంచాయతి వద్దగల ఆర్ఎస్ నం.3/1, 3/2లో 888.2చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 43.76చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతోపాటు 765.0చ.అ.ల నిర్మిత ఏరియాతో నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-2 ఆస్తి. మరియు సరిహద్దులు: ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఉమ్మడి కారిడార్, మెట్లు, పడమర: ఒపెన్ టుస్కై, ఉత్తరం: నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-3, స్థలానికి సరిహద్దులు: తూర్పు: పంచాయత్ బజార్, దక్షిణం: విజయవాడ నుండి మచిలీపట్నం రోడ్డు, పడమర: [illegible]	భౌతిక స్వాధీనం	రూ. 19,00,000/- (రూపాయలు పందొమ్మిది లక్షలు మాత్రమే) / రూ.1,90,000/- (రూపాయలు ఒక లక్ష తొంబై వేలు మాత్రమే)	16.02.2023 మ.02.00గం.ల నుండి సా॥ 04.00గం.లు వరకు (టెండరు పత్రం యొక్క నియమాలలో ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

1. పరిశీలించు తేది & సమయం: 14.02.2023.
2. బిడ్ ఇంక్రిమెంట్ విలువ: రూ.10,000/-
3. బిడ్/డాక్యుమెంట్స్/ధరావత్తు సమర్పణకు చివరి తేది: 15.02.2023న సా.5.00గం.లకు

క్ర. సం.	ఖాతా నం. & రుణగ్రహీత	బకాయి	స్థిరాస్తి వివరణలు	స్వాధీనతా విధానం	రిజర్వు ధర / ధరావత్తు	వేలం తేది & సమయం
2	Loan Account No.X0HLGUT00002472104 [illegible]	24.04.2021 నాటికి రూ.33,54,622/- [illegible]	[illegible]	భౌతిక స్వాధీనం	రూ.20,10,000/- [illegible] / రూ.2,01,000/- [illegible]	16.02.2023 మ.02.00గం.ల నుండి సా॥ 04.00గం.లు వరకు [illegible]

1. పరిశీలించు తేది & సమయం: 14.02.2023.
2. బిడ్ ఇంక్రిమెంట్ విలువ: రూ.10,000/-
3. బిడ్/డాక్యుమెంట్స్/ధరావత్తు సమర్పణకు చివరి తేది: 15.02.2023న సా.5.00గం.లకు

[illegible] https://chola-lap.auctiontiger.net & https://www.cholamandalam.com/auction-notices [illegible]

తేదీ: 31.01.2023,
ప్రదేశం: విజయవాడ/గుంటూరు
అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరుపున.

సంపాదకీయం

ధాన్యం రైతు గోడు

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్వాకాలతో రైతుకు కంటి మీద కునుకు కరువైంది. ఈ మారైనా వరి పంటకు కనీస ధర దక్కుతుందని ఆశ పడ్డ అన్నదాతలకు సవాలక్ష ప్రతిబంధకాలు చుట్టుముట్టి వారి ఆశలను ఆవిరి చేశాయి. ఖరీఫ్‌లో ప్రకృతి కాస్తంత అనుకూలించడంతో రైతులు ఒక మేరకు వరి పంట సాగు చేశారు. తీరా పంట చేతికొచ్చాక అమ్మబోతే అన్నీ అడ్డంకులే. వచ్చినకాడికి అమ్ముకొని బయట పడటమే మహా యజ్ఞం అన్నట్లు తయారైంది రైతు పరిస్థితి. ప్రభుత్వం మాత్రం రైతు పండించిన ప్రతి గింజకూ 'మద్దతు' ఇప్పించి తీరతామని గుక్కతిప్పుకోకుండా ఆర్భాటపు ప్రకటనలు చేసింది. ఆచరణలో అందుకు ఎంతమాత్రం పొసగని విరుద్ధ చర్యలు చేపట్టింది. ఇది ప్రభుత్వ రైతు వ్యతిరేకతను తెలుపుతుంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి నిబద్ధత లేదనడానికి లక్ష్యాల నిర్ణయమే ఒక ఉదాహరణ. ఖరీఫ్‌లో 67 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేసి, 37 లక్షల టన్నులు సేకరించాలని టార్గెట్ పెట్టుకుంది. నిరుడు 40 లక్షల టన్నుల లక్ష్యం తీసుకొని ఈ ఏట ఎందుకు తగ్గించారో జవాబు లేదు. ఉత్పత్తిని బట్టి సేకరణ లక్ష్యాలు నిర్ణయమవుతాయన్నది సర్కారు ఉవాచ. ముందటేడు సేకరణ లక్ష్యం 45 లక్షల టన్నులు. అంతకు ముందు సంవత్సర టార్గెట్ 45 లక్షల టన్నులే. క్రమేణ ప్రభుత్వం ధాన్యం సేకరణ లక్ష్యాలను తగ్గిస్తోందని ధ్రువపడుతుంది.

లక్ష్యాలే ఇంత సొంపుగా ఉంటే ఇక వాస్తవ సేకరణ ఇంకెలా ఉంటుందో ఊహించవచ్చు. ధాన్యం ఉత్పత్తి అంచనాలూ ఒక పట్టాన లేవు. ప్రభుత్వ రెండవ ముందస్తు ఎస్టిమేషన్‌లో ధాన్యం ఉత్పత్తి 76 లక్షల టన్నులకు పెరిగింది. ఉత్పత్తి పెరిగినప్పుడు ప్రభుత్వ సేకరణ పెరగాలి. రైతులను సర్కారు వారి మానాన వారిని గాలికొదిలేసింది. కొంటామన్న దానికి ఎన్నో కొర్రీలు. రైతు భరోసా కేంద్రాలే (ఆర్‌బికె) ధాన్యం కొనుగోలు కేంద్రాలని, మిల్లర్ల ప్రమేయం లేదని పేర్కొంది. అంతలోనే రైతులు ఎక్కడైనా అమ్ముకోవచ్చని సడలించింది. ఈ మార్పు మిల్లర్లకు అనుకూలం తప్ప రైతులకు కాదు. రవాణా, హమాలీ ఛార్జీలు, గోనె సంచులు ఇస్తామనగా ఎక్కడా అమలు లేదు. ఎకరాకు సగటున 30 బస్తాలే కొంటామని పరిమితి విధించింది. అంతకంటే ఎక్కువ పండిన పంటను రైతు ఎవరికి అమ్ముకోవాలి? 'ఎ' గ్రేడ్‌లో ఉన్న కొన్ని వరి రకాలను కామన్ వెరైటీ జాబితాలో చేర్చడంతో రైతులు ధర నష్టపోతున్నారు. ఇ-క్రాప్, ఇ-కెవైసి షరతులు సరేసరి. ఇవి కౌలు రైతులను రాచి రంపాన పెడుతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల గడప ఎక్కనీకుండా అడ్డుకుంటున్నాయి. అన్ని గండాలనూ దాటుకొన్నా ధాన్యం అమ్మేది మళ్లీ మిల్లర్లకే. తేమ, తూకం, నాణ్యత పేరుతో దోపిడీ చెప్పనలవి కాదు. అంతా చేసి సొమ్ము ఎప్పుడు అకౌంట్‌లో పడుతుందో స్పష్టత ఇవ్వరు. ఈ బాధలు పడలేకనే రైతులు తెగనమ్ముకొని నష్టపోతున్నారు.

సమస్యలను పరిష్కరించి రైతుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం మొత్తానికే ధాన్యం కొనుగోళ్లను నిలిపివేస్తుండటం గోరుచుట్టుపై రోకలి పోటు చందం. ఇప్పటికి ప్రభుత్వం సేకరించిన ధాన్యం 29 లక్షల టన్నులు. పెట్టుకున్న లక్ష్యం చేరాలంటే ఇంకా 8 లక్షల టన్నులు సేకరించాలి. మార్చి వరకు ఖరీఫ్ ధాన్యం కొనాలి. జనవరి నుంచే కేంద్రాలు మూసివేస్తున్నారు. టార్గెట్ల భర్తీ కోసం, డిమాండ్‌నుబట్టి, రైతులు ఒత్తిడి చేసిన చోట, మండలాల వారీగా కొన్ని రోజులు, అదీ పరిమితంగా కొనుగోళ్లకు పర్మిషన్ ఇస్తున్నారు. డిసెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు పలు జిల్లాల్లో ధాన్యం తడిచి రంగు మారింది. కేంద్రంతో మాట్లాడి నాణ్యతా ప్రమాణాల్లో మార్పు చేసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించింది లేదు. పంట పండించిన రైతుకు ధర ఇప్పించటం ప్రభుత్వ బాధ్యత. అందుకు అన్ని చర్యలూ చేపట్టాలి. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎఫ్‌సిఐ, పిడిఎస్‌లను నిర్వీర్యం చేస్తూ ఆహార ధాన్యాల సేకరణకు కోతలు పెడుతోంది. రాష్ట్ర ప్రజల, రైతుల ప్రయోజనార్థం బిజెపి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఘటించాలి.

మంచి మాట

విద్య అసలు లక్ష్యం సమాధానాలను అందించడం మాత్రమే కాదు. మరిన్ని ప్రశ్నలను సంధించడం.

- హెలెన్ కెల్లర్
అమెరికన్ రచయిత్రి, ఉపాధ్యాయురాలు.

Helen Keller

'అద్దె సరుకులు'- సామ్రాజ్యవాదం

ప్రభాత్ పట్నాయక్

> పెట్టుబడి ఈ ప్రపంచం నెత్తిమీద కూచుని కోట్లాదిమంది కార్మికులను వేలాది మైళ్ళ దూరాలకు తరలిస్తోంది. అది కేవలం తన పెట్టబడి పోగుబడడం కోసం మాత్రమే. అంటే పెట్టుబడి పోగుబడే ప్రక్రియను కార్మికశక్తి నియంత్రించడం లేదు. పెట్టుబడి పోగుబడడం అనేది నిరంతరాయంగా కొనసాగడానికి వీలుగా కార్మికశక్తి సర్దుబాటు అవుతోంది. అందుచేత ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు చెప్పేటట్టు కార్మికశక్తి "అద్దె సరుకు" అన్న భావన పూర్తిగా తప్పు.

అర్థశాస్త్రంలో "అద్దె సరుకు" అనేదాని గురించి చాలా చర్చ ఉంది. మామూలుగా పెట్టుబడిదారుడు తాను ఎన్ని సరుకులు ఉత్పత్తి చేయదలిస్తే అంత పెట్టుబడి పెడతాడు. కాని కొన్ని రకాల సరుకులు ఎంత పెట్టుబడి పెట్టినప్పటికీ, అనుకున్నంత మేరకు ఉత్పత్తి కావు. వాటి ఉత్పత్తి ప్రకృతి విధించే పరిమితులకు లోబడి వుంటుంది. వ్యవసాయ ఉత్పత్తులు అటువంటివే. ఉదాహరణకు పత్తి. పెట్టుబడిదారుడు ఎంత పత్తి కావాలనుకుంటే అంత పరిమాణంలో దానిని అన్ని వేళలా సంపాదించలేడు. ఎంత పత్తి దొరికితే అంతమేరకే వస్త్రాలను ఉత్పత్తి చేయగలడు. ఈ పత్తి పంట ఏ మేరకు అభివృద్ధి చెందుతూ వుంటుందో ఆ మేరకే అతడు తన ఉత్పత్తిని పెంచుకోగలడు. శాస్త్ర సాంకేతిక పరిశోధనలతో ఆ పత్తి దిగుబడిని పెంచగలిగినా, అది కొంతమేరకే సాధ్యం అవుతుంది. అందుచేత వస్త్రాల ఉత్పత్తిపై అంతిమంగా పత్తి లభ్యత నిర్ణయాత్మక ప్రభావం చూపుతుంది. పత్తి వంటివే చాలా "అద్దె సరుకులు" ఇంకా ఉన్నాయి.

సాంప్రదాయ పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలలో పేరు పొందిన డేవిడ్ రికార్డో భూమిని కూడా ఒక అద్దె సరుకుగా పరిగణించాడు. యూరప్ లో కార్మికులు ప్రధానంగా ఆహారంలో వినియోగించే మొక్కజొన్న (ఇక్కడ మనం బియ్యం లేదా గోధుమ ఉపయోగించినట్టుగా) ఉత్పత్తికి అవసరమైన భూమి పరిమితంగా ఉంది. నాసిరకం భూముల్లో మొక్కజొన్నను పండించడానికి సిద్ధపడినా, అంతకంతకూ పనికిరాని భూమి మాత్రమే దొరికే పరిస్థితి వచ్చింది. చివరికి ఆ భూమిమీద పండించడానికి పనిచేసే కూలీలకు చాలినంత కూడా పండని భూములే మిగిలాయి. అందుచేత మొక్కజొన్న సాగు ద్వారా మిగులును ఒకానొక స్థాయికి మించి పోగు చేసుకోవడం పెట్టుబడిదారుడికి అసాధ్యం అయిన పరిస్థితి వచ్చింది. దీనినే రికార్డో "నిశ్చల స్థితి" అన్నాడు. అంటే ఆ స్థితిలో మిగులు శూన్యం. కనుక వృద్ధి కూడా శూన్యంగానే ఉంటుంది. ఒక "అద్దె సరుకు"గా భూమి పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను ఒక నిశ్చల స్థితిలోకి నెట్టింది. అటువంటి స్థితిని వాయిదా వేయగలమేమో గాని పూర్తిగా ఆపు చేయడం అసాధ్యం. ఇదీ రికార్డో చెప్పినది.

రికార్డో అభిప్రాయాల ప్రకారం శ్రమ ఎన్నటికీ అద్దె సరుకు కాదు. కార్మికుల నిజవేతనాలు ఒకానొక స్థాయి దాటి పెరగగానే కార్మికులు తమను తాము పునరుత్పత్తి చేసుకోవడం ప్రారంభిస్తారు. ఒకవేళ కార్మిక శక్తికి కొరత ఏర్పడితే వారి డిమాండ్ పెరిగి జీతాలు పెరుగుతాయి. అప్పుడు వారు తమను పునరుత్పత్తి చేసుకుంటారు (వివాహాలు చేసుకుని సంతానాన్ని కంటారు). దాంతో కార్మిక శక్తి కొరత తీరిపోతుంది. అందుచేత కార్మికులు ఎన్నటికీ అద్దెసరుకు కారు. కొత్త తరం కార్మికులు తయారు కావడానికి కొంత సమయం పట్టవచ్చు. కాని దీర్ఘకాలంలో కార్మికశక్తి (ఇందాకటి ఉదాహరణలో భూమి మాదిరిగా) పెట్టుబడి పోగుబడడాన్ని ఎన్నటికీ నిరోధించలేదు. ఇది రికార్డో అవగాహన.

దానికి పూర్తి విరుద్ధంగా ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు కార్మికశక్తిని అద్దెసరుకుగానే పరిగణిస్తారు. జనాభా పెరుగుదల రికార్డో చెప్పినట్టుగా ఒకే తీరుగా ఎప్పుడూ పెరుగుతూ వుండదు. జనాభా పెరుగుదలను నియంత్రించే అంశాలు అనేకం ఉంటాయి. అందుచేత పెట్టుబడి తగినంత ఉన్నా పని చేసే కార్మికులు దొరకని పరిస్థితి వస్తుంది. అందుచేత కార్మికులు కూడా అద్దెసరుకుగానే ఉంటారు. సాంకేతిక అభివృద్ధి కొంతవరకూ కార్మిక కొరతను అధిగమించడానికి తోడ్పడవచ్చు. కాని కార్మికులే అవసరం లేని ఉత్పత్తి అంటూ ఏదీ ఉండదు. జనాభా పెరుగుదల 3 శాతం ఉందనుకోండి. అప్పుడు కార్మిక శక్తి పెరుగుదల కూడా 3 శాతం ఉంటుంది. ఉత్పాదకత పెరుగుదల 2 శాతం ఉందనుకోండి. అప్పుడు ఆర్థిక వృద్ధి దీర్ఘకాలంలో 5 శాతం ఉంటుంది. అంతకన్నా ఎక్కువ ఉండదు. ఇదీ ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు భావించేది.

> తనకు అవసరమైన ముడిసరుకులను కావలసిన మేరకు పొందడానికి సామ్రాజ్యవాదం ఆ సరుకులను ఉత్పత్తి చేసే దేశాల మార్కెట్లను అవసరమైతే నియంత్రిస్తుంది. వాటి ఉత్పత్తి ఒకవేళ తగ్గినా, తనకు కావలసిన మేరకు వాటిని పొందడానికి వీలుగా మూడో ప్రపంచ దేశాలలో వాటి వినియోగం తక్కువ ఉండేలా చేయగలుగుతుంది. అందుకు ఇప్పుడు ఎటువంటి ప్రత్యక్ష రాజకీయ జోక్యమూ అవసరమే లేదు. నయా ఉదారవాద విధానాలే ఆ పని చేస్తాయి.

ఒక పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక వృద్ధిరేటు దీర్ఘకాలంలో ఏవిధంగా ప్రభావితం అవుతుందో వివరించడానికి సాంప్ర దాయ పెట్టుబడి దారీ ఆర్థికవేత్తలు కాని, ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు కాని అద్దె సరుకు అనే భావనను ఏ విధంగా తెరమీదకు తెచ్చారో మనం చూశాం. కాని ఈ దృక్పథం 'సామ్రాజ్యవాదం' అన్న అంశాన్ని అసలు లెక్కలోకి తీసుకోనే తీసుకోదు. అందుచేత వాస్తవంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పరిణామంలో జరిగేదేమిటో ఈ దృక్పథం వివరించలేదు.

ఒక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా తన దేశపు అంతర్గత మార్కెట్‌కు మాత్రమే పరిమితం అయివుండదో, అదే విధంగా అది తన అంతర్గత వనరుల లభ్యతకే పరిమితం చేసుకోదు. అది ప్రపంచం అంతా తిరిగి నిర్దాక్షిణ్యంగా ఎక్కడెక్కడి వనరులనూ, మానవ వనరులతో సహా, కొల్లగొట్టి తన దేశీయ మార్కెట్‌కు తోడు చేస్తుంది. అందుచేత అద్దె సరుకు పెట్టుబడిదారీ ఆర్థిక వృద్ధిరేటును దీర్ఘకాలంలో నియంత్రిస్తుంది అన్న సిద్ధాంతం అర్థం లేనిది.

కార్మికశక్తినే ఉదాహ రణగా తీసుకుందాం. 19వ శతాబ్దపు తొలి సంవత్సరాలలో ఆఫ్రికా ఖండం నుండి దాదాపు రెండు కోట్లమందిని బలవంతంగా బానిసలుగా మార్చి "కొత్త ప్రపంచానికి" (అమెరికా ఖండానికి) తరలించారు. వారిని అక్కడ గనుల్లో, తోటల్లో చాకిరీకి వినియోగించారు. అక్కడి ఉత్పత్తులు సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో (యూరప్ లోని దేశాలు) అదనపు మిగులు పోగుబడడానికి దోహదం చేశాయి. ఆ తర్వాత బానిస విధానం అంతం అయింది. అటు తర్వాత, 19వ శతాబ్దపు రెండవ భాగం నుండి (అంటే 1850 తర్వాత నుండి) మొదటి ప్రపంచ యుద్ధం వరకూ 5 కోట్లమంది భారతీయ, చైనా కార్మికులు ప్రపంచంలోని ఇతర ఉష్ణ, సమశీతోష్ణ మండలాల్లో పని చేయడానికి తరలించబడ్డారు. భారతీయ కార్మికులను వెస్ట్ ఇండీస్ దీవులలో, ఫిజీ లో, మారిషస్ లో, తూర్పు, దక్షిణ ఆఫ్రికాల్లో పనులకు నియమిస్తే, చైనా కూలీలను పసిఫిక్ మహాసముద్ర తీరం వెంబడి ఉన్న దేశాల్లో పనుల్లో నియమించారు. ఈ విధంగా వలసలు పోయినవారంతా అక్కడే స్థిరపడకపోయినా, వారిలో గణనీయమైన భాగం మాత్రం స్థిరపడ్డారు.

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం పెట్టుబడిదారీ విధానం అంతకు ముందెన్నడూ చూడని వృద్ధిని చవి చూసింది. ఆ కాలంలో సంపన్న దేశాల్లో జనాభా వాస్తవానికి తగ్గిపోయింది. అంటు కార్మిక శక్తిలో కూడా వృద్ధి సున్నా అయిపోయింది. కాని అప్పుడు కూడా ఆ సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికశక్తికి ఏనాడు కొరత రాలేదు. భారతదేశం నుండి, పాకిస్తాన్ నుండి, వెస్ట్ ఇండీస్ నుండి కార్మికులు బ్రిటన్ లో పనులు చేయడానికి వెళ్ళారు. అల్జీరియా, ట్యునీషియా, మొరాకో దేశాల నుండి ఫ్రాన్స్ కు వెళ్ళారు. టర్కీ కార్మికులు జర్మనీ వెళ్ళారు. ఇప్పుడు కూడా తూర్పు యూరప్ లోని పూర్వ సోషలిస్టు దేశాల నుండి పశ్చిమ యూరప్ లోని సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు కార్మికులు తరలివస్తున్నారు. అటు లిథువానియా నుండి ఇటు ఉక్రెయిన్ దాకా అన్ని దేశాల కార్మికులూ పశ్చిమ యూరప్ దేశాలలో పనులకు తరలిపోతున్నారు. పశ్చిమ సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో సంపద పోగుబడడం కోసం వెనుకబడ్డ ఇతర దేశాల నుండి చౌకగా తమ శ్రమను అమ్ముకోడానికి సిద్ధపడిన కార్మికులు పోతున్నారు.

ఆ విధంగా పెట్టుబడి ఈ ప్రపంచం నెత్తిమీద కూచుని కోట్లాదిమంది కార్మికులను వేలాది మైళ్ళ దూరాలకు తరలిస్తోంది. అది కేవలం తన పెట్టబడి పోగుబడడం కోసం మాత్రమే. అంటే పెట్టుబడి పోగుబడే ప్రక్రియను కార్మికశక్తి నియంత్రించడం లేదు. పెట్టుబడి పోగుబడడం అనేది నిరంతరాయంగా కొనసాగడానికి వీలుగా కార్మికశక్తి సర్దుబాటు అవుతోంది. అందుచేత ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు చెప్పేటట్టు కార్మికశక్తి "అద్దె సరుకు" అన్న భావన పూర్తిగా తప్పు.

పెట్టుబడి పోగుబడడం అనేది కేవలం సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో పరిమిత భూభాగాలలో లభించే ముడిసరుకులను ఉపయోగించి చేసే ఉత్పత్తి కార్యకలాపాలకే పరిమితం కాలేదు. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం జౌళి పరిశ్రమకు సంబంధించిన పారిశ్రామిక విప్లవంతో మొదలైంది. కాని ఆ పారిశ్రామిక విప్లవం సంభవించిన శీతల ప్రదేశాలలో అసలు పత్తి ఏనాడూ పండదు. అంటే, మొదటి నుంచీ పెట్టుబడిదారీ వ్యవస్థ ముడిసరుకుల కోసం, ఆహార ధాన్యాల కోసం ఇతర ప్రాంతాల మీద ఆధారపడి నడిచింది. వాటిని తన సామ్రాజ్యవాద ఆధిపత్య విధానాల ద్వారా సేకరించింది. ఆ సంపన్న పెట్టుబడి దారీ దేశాలకుండే పరిమిత భూభాగం పెట్టుబడి పోగుబడడానికి ఏనాడూ ఒక సమస్య కానేలేదు.

వలసపాలన కాలంలో ఆహారధాన్యాలు, ముడిసరుకులు వలసల నుండి ఎటువంటి ప్రతిఫలమూ చెల్లించకుండానే బలవంతంగా పట్టుకుపోయేవారు. ఆ వలస పాలన అంతం అయిపోయాక, అటువంటి ఏకపక్ష బదలాయింపులు తగ్గాయి. కాని అప్పటికే ఆ ఉత్పత్తుల విలువలను ఎంతగా కుదించివేశారంటే, ఆ పాటి ధరను వాటికి చెల్లించడం సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు పెద్ద సమస్యగా లేకుండా పోయింది. రికార్డో తన 'అద్దె సరుకుల' సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పుడు సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు పరిమిత భూభాగం మాత్రమే ఉన్నందువలన అక్కడ అవసరమైన ముడిసరుకుల (వ్యవసాయ ఉత్పత్తుల, ఖనిజాల) ధరలు క్రమంగా పెరిగిపోతాయని, దాని ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు సాపేక్షంగా తక్కువగా ఉంటాయని ఊహించాడు. కాని వాస్తవంగా పెట్టుబడిదారీ వ్యవస్థ చరిత్ర మొత్తంగా చూసినప్పుడు (ప్రపంచ యుద్ధాల వంటి అరుదైన సందర్భాలలో తప్ప) ఎప్పుడూ పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు వ్యవసాయ ఉత్పత్తుల ధరల కన్నా ఎక్కువగానే కొనసాగుతున్నాయి. రికార్డో సిద్ధాంతానికి భిన్నంగా వాస్తవ అనుభవం ఉంది.

తనకు అవసరమైన ముడిసరుకులను కావలసిన మేరకు పొందడానికి సామ్రాజ్యవాదం ఆ సరుకులను ఉత్పత్తి చేసే దేశాల మార్కెట్లను అవసరమైతే నియంత్రిస్తుంది. వాటి ఉత్పత్తి ఒకవేళ తగ్గినా, తనకు కావలసినమేరకు వాటిని పొందడానికి వీలుగా మూడో ప్రపంచ దేశాలలో వాటి వినియోగం తక్కువ ఉండేలా చేయగలుగుతుంది. అందుకు ఇప్పుడు ఎటువంటి ప్రత్యక్ష రాజకీయ జోక్యమూ అవసరమే లేదు. నయా ఉదారవాద విధానాలే ఆ పని చేస్తాయి. ఆ విధానాలలో అంతర్గతంగా ఇమిడివున్న షరతుల ద్వారా, ఆ యా దేశాలమీద "పొదుపు" చర్యలను రుద్దుతాయి. అప్పుడు అక్కడి ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుంది. దాని కారణంగా వారి వినియోగం తగ్గిపోతుంది. అప్పుడు అక్కడ మిగులు సరుకును సామ్రాజ్యవాదుల చవకగా కొనుగోలు చేయగలుగుతారు. అందుచేత రికార్డో చెప్పినట్టు "అద్దె సరుకులు" అనేవి ఏ దశలోనూ పెట్టుబడి పోగుబడడానికి ఆటంకంగా నిలవలేదు.

(స్వేచ్ఛానువాదం)

అంతర్జాతీయం

రష్యా చమురు దిగుమతి అసలు మతలబు ఇదా!

ఎం. కోటేశ్వరరావు

> ఆంక్షలకు ముందు అమెరికా కంపెనీలు రష్యాలో ముడిచమురు నుంచి ఉత్పత్తి చేసే వర్జిన్ గ్యాస్ ఆయిల్ (విజిఓ)ను దిగుమతి చేసుకొనేవి. ఇప్పుడు భారత్ నుంచి కొనుగోలు చేస్తున్నాయి. రష్యా నుంచి రిలయన్స్, నయారా ఎనర్జీ కంపెనీలు ముడి చమురు దిగుమతి చేసుకొని విజిఓ, ఇతర ఉత్పత్తులుగా మార్చి అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి.

2021 డిసెంబరు నెలతో పోలిస్తే 2022 డిసెంబరులో రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ముడి చమురు 33 రెట్లు పెరిగింది. మన దిగుమతుల్లో అగ్రస్థానంలో ఉన్న ఇరాక్‌ను వెనక్కు నెట్టి రష్యా ముందుకు వచ్చింది. డిసెంబరు నెలలో రోజుకు పన్నెండు లక్షల పీపాలను మనం దిగుమతి చేసుకున్నాము. జనవరిలో 17 లక్షలకు పెరిగింది. మన దేశం ఏడాది క్రితం దిగుమతి చేసుకున్న ముడిచమురులో అక్కడి నుంచి వచ్చేది కేవలం 2 శాతమే, అలాంటిది ఇప్పుడు 25 నుంచి 30 శాతానికి చేరింది. ఇరాక్ నుంచి 8.86 లక్షలు, సౌదీ అరేబియా నుంచి 7.48 లక్షల పీపాలు దిగుమతి చేసుకున్నాము. ఉక్రెయిన్‌పై ప్రత్యేక సైనిక చర్యను అమలు చేస్తున్న రష్యాను దెబ్బ తీసేందుకు ప్రకటించిన అనేక ఆంక్షల్లో భాగంగా డిసెంబరు ఐదవ తేదీ నుంచి తాము నిర్ణయించిన పీపా 60 డాలర్ల ధరకు మించి ఎవరూ కొనుగోలు చేయరాదని, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే వారి మీద కూడా ఆంక్షలు ప్రకటిస్తామని అమెరికా, ఐరోపా సమాఖ్య, జి7 కూటమి, మరికొన్ని దేశాలు ప్రకటించాయి. వాటిని ఆమోదించిన దేశాలకు తాము విక్రయించేది లేదని పుతిన్ ప్రకటించాడు. ఉక్రెయిన్ సంక్షోభానికి ముందు మన దేశం వంద పీపాలు దిగుమతి చేసుకుంటే 60 మధ్యప్రాచ్య దేశాల నుంచి 14 అమెరికా, 12 ఆఫ్రికా, ఐదు లాటిన్ అమెరికా, రెండు పీపాలు రష్యా నుంచి దిగుమతి ఉండేది.

పశ్చిమ దేశాలు ప్రకటించిన ఆంక్షలను ఖాతరు చేయరాదని భారత్, చైనా మరికొన్ని దేశాలు నిర్ణయించాయి. ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా తమ ఇంధన భద్రతను తాము చూసుకోవాలని అందుకోసమే రష్యా నుంచి దిగుమతి చేసుకుంటామని కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రకటించారు. ఇంధన ధరలు అదుపు తప్పకుండా ఉండేందుకే కొనుగోలు అని ఆర్థికవేత్త అశోక్ గులాటీ అన్నారు. రష్యా ప్రతిపాదనను అంగీకరించకపోతే లీటరు పెట్రోలు రూ.150 నుంచి 175కు పెరిగేదని చెప్పారు. ఇక కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్...ప్రధాని రాజనీతిజ్ఞత, ధైర్యం కారణంగానే రష్యా నుంచి కొనుగోళ్లు పెంచినట్లు చెప్పారు. తమ ఆంక్షలను ధిక్కరించినా భారత్ మీద ఎలాంటి ప్రతికూల చర్యలు తీసుకోకూడదని పశ్చిమ దేశాలు నిర్ణయించాయి. దాంతో మన అవసరం వారికి ఉంది కనుకనే అమెరికా దిగివచ్చిందని, ఇదంతా నరేంద్ర మోడీకి ప్రపంచంలో ఉన్న పలుకుబడి, అమెరికా మెడలు వంచే సత్తా కలిగి ఉండటమే అని ప్రచారం చేశారు. దశాబ్దాలుగా సోవియట్, తరువాత రష్యా మనకు మిత్రదేశంగా ఉంది కనుక అనేక మంది నిజమే అని నమ్మారు. తాజాగా వచ్చిన సమాచారం ఇప్పుడు అనేక అనుమానాలను ముందుకు తెస్తున్నది. ముందే చెప్పుకున్నట్లు రికార్డు స్థాయిలో తక్కువ ధరకు కొనుగోలు చేసిన రష్యా చమురుతో వినియోగదారులకు ఒరిగిందేమిటో ఇంతవరకు ఎవరూ చెప్పలేదు. గతేడాది ఏప్రిల్ తరువాత ధరలను తగ్గించిందీ లేదు. దానిని అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రిలయన్స్, నయారా సంస్థలు ఎక్కడా ఒక్క లీటరు పెట్రోలు, డీజిల్ కూడా తక్కువ ధరలకు అమ్మిన జాడలేదు. రష్యా ఇచ్చిన రిబేటు ఎవరి జేబుకు వెళ్లినట్లు?

నిజానికి రష్యా చమురును అమెరికా, ఇతర దేశాలకు అమ్మేందుకే అని, అంబానీకి లాభాలు కట్టబెట్టేందుకే అని ఇప్పుడు అసలు సంగతి వెల్లడైంది. ఆ చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న అంబానీ, ఇతర ప్రైవేటు చమురుశుద్ధి కర్మాగారాలు దాన్నుంచి ఉత్పత్తి చేసిన వివిధ ఉత్పత్తులను అమెరికా, బ్రిటన్‌కు సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నాయి. ఒక వైపు రష్యా మీద ఆంక్షలు, మరోవైపు అక్కడి నుంచి దిగుమతి చేసుకొని మరో దేశంలో ఉత్పత్తి చేస్తున్న చమురు ఉత్పత్తులను చౌకగా కొనుగోలు చేసి లబ్ధి పొందుతున్న పశ్చిమ దేశాల మోసకారితనం దాస్తే దాగేది కాదు. ఇదంతా నరేంద్రమోడీ సర్కార్‌కు తెలియకుండా జరుగుతుందా? ఆంక్షలకు ముందు అమెరికా కంపెనీలు రష్యాలో ముడిచమురు నుంచి ఉత్పత్తి చేసే వర్జిన్ గ్యాస్ ఆయిల్ (విజిఓ)ను దిగుమతి చేసుకొనేవి. ఇప్పుడు భారత్ నుంచి కొనుగోలు చేస్తున్నాయి. రష్యా నుంచి రిలయన్స్, నయారా ఎనర్జీ కంపెనీలు ముడి చమురు దిగుమతి చేసుకొని విజిఓ, ఇతర ఉత్పత్తులుగా మార్చి అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి.

ప్రస్తుతం రోజుకు మన దేశం 17 లక్షల పీపాలు కొనుగోలు చేస్తుండగా దానిలో ఒక్క రిలయన్స్ కంపెనీ రోజుకు ఆరు లక్షల పీపాలు దిగుమతి చేసుకుంటోంది. దాని చమురు శుద్ధి సామర్ధ్యంలో ఇది సగం. నయారా ఎనర్జీ ఇటీవల దాదాపుగా రష్యన్ చమురునే శుద్ధి చేస్తోంది. భారత్‌కు పీపాకు పది డాలర్ల చొప్పున తక్కువ ధరకు ఇస్తున్నందున ఇక్కడి చమురుశుద్ధి కంపెనీలకు ఒక ట్యాంకరుకు కోటి డాలర్ల మేరకు లాభం వస్తున్నదని, ప్రస్తుతం భారత రేవులకు వచ్చినవి లేదా దారిలో ఉన్నవిగానీ 68 ట్యాంకర్లు ఉన్నట్లు కెప్లర్ సంస్థలో ముడిచమురు విశ్లేషకుడిగా ఉన్న విక్టర్ కాటోనా వెల్లడించాడు. డిసెంబరు నెల సమాచారాన్ని చూసినపుడు విజిఓ ఎక్కువగా అమెరికా, తరువాత ఐక్య అరబ్ ఎమిరేట్స్, సింగపూర్ వెళ్లినట్లు కాటోనా చెప్పాడు. మన దేశం నుంచి అమెరికా ఒక్కటే కాదు, రష్యా మీద కాలు దువ్వుతున్న బ్రిటన్ కూడా దొడ్డిదారిన కొనుగోలు చేస్తున్నట్లు కెప్లర్ సమాచారం వెల్లడించింది.

అమెరికా, బ్రిటన్ తదితర దేశాలు తమ చమురు ఉత్పత్తులను కొనుగోలు చేసి తమకు డాలర్లను సమకూర్చుతున్నందున, మన దేశం ద్వారా లబ్ధి కలుగుతున్నది కనుక రష్యా ఎలాంటి అభ్యంతరాలు పెట్టటం లేదు, మనం ఎంత కోరితే అంత పంపుతున్నది. ఈ పరిణామం రష్యా చమురు కొనుగోలు నిలిపివేసిన ఐరోపా దేశాలు-అమెరికా మధ్య విబేధాలను కలిగిస్తే అదీ పుతిన్‌కు లాభమే కనుక చూసీ చూడనట్లు ఉన్నాడని అనుకోవాలి. ఐరోపాలో ప్రస్తుతం పెట్రోలు, డీజిలు ధరలు భారీ ఎత్తున పెరిగాయి. ముడి చమురు ఎక్కడిదైనా మన దేశం తక్కువ ధరలకు ఎగుమతి చేస్తే తీసుకొనేందుకు వాటికి అభ్యంతరం లేదు. గతంలో కూడా కొంత మేర దిగుమతి చేసుకున్నందున ఇప్పుడు ఇంకా పెంచుకుంటున్నాయి. బ్రిటన్ నిబంధనలు కూడా ఈ దిగుమతులకు అవకాశం కలిగిస్తున్నాయి. పశ్చిమ దేశాల తరపున రష్యాతో తలపడుతున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ దీని గురించి తెలిసినా పైకి చెప్పుకోలేని స్థితి. జెలన్‌స్కీ సలహాదారు ఒలెగ్ ఉస్టెంకో మాట్లాడుతూ ఆంక్షలు విధించిన దేశాల బలహీనతలను ఈ కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నట్లు వాపోయాడు. "తమ సరిహద్దుల పొడవునా నెత్తుటి ఇంధనాన్ని పారించటం ద్వారా ఉక్రెయిన్‌కు ఇస్తున్న మద్దతును నీరుగార్చే నిబంధనలను బ్రిటన్ సరిచేసుకోవాలి. ఆ కంపెనీలు శుద్ధి చేస్తున్న ప్రతి ఐదు పీపాల్లో ఒకటి రష్యాదే, అవి ఉత్పత్తి చేస్తున్న దానిలో పెద్ద మొత్తం డీజిలు రష్యా ముడిచమురు నుంచే" అన్నాడు. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన తరువాత జామ్‌నగర్ లోని రిలయన్స్ కర్మాగారం నుంచి బ్రిటన్ 2022లో కోటి పీపాల డీజిల్, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. ఈ మొత్తం 2021తో పోల్చితే రెండున్నర రెట్లు ఎక్కువ అని కెప్లర్ సమాచారం తెలిపింది.

ఒక్క అమెరికా, బ్రిటన్ మాత్రమే దొడ్డిదారిన డీజిల్, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకోవటం లేదు. పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలలో ఎల్ఎన్‌జి లేకపోవటంతో ఐరోపా దేశాలు భారీ ఎత్తున రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. 2021 ఆగస్టుతో పోల్చితే 2022 ఆగస్టులో 41 శాతం ఎల్ఎన్‌జి దిగుమతి పెరిగింది. లేనట్లయితే ఇంధన ధరలు ఇంకా పెరిగి ఉండేవని లండన్ లోని ఒక సంస్థ పేర్కొన్నది. ఫిబ్రవరి ఐదు నుంచి మరిన్ని ఆంక్షలు అమల్లోకి రానున్నందున అప్పుడేం జరుగుతుందో చూడాల్సి ఉంది. ఒకవైపు రష్యాను నిలువరించే ఎత్తుగడలో భాగంగా ఉక్రెయిన్‌ను శిఖండిగా నిలిపిన ఐరోపా దేశాలు ఊహించని పరిణామాలను ఎదుర్కొంటున్నాయి. ఆ సంక్షోభం ఎప్పుడు ముగుస్తుందో తెలియదు. ఇంధన కొరత కారణంగా పెట్టుబడులను ఆకర్షించటంలో జర్మనీ వెనుకబడిందని జర్మన్ దినపత్రిక ఒకటి తెలిపింది. జర్మనీ పరిశోధనా సంస్థ జె రూపొందించిన సూచికల ప్రకారం 21 దేశాలలో జర్మనీ 18వ స్థానంలో ఉంది. గతంతో పోలిస్తే నాలుగు స్థానాలు దిగజారింది. ప్రభుత్వం 200 బిలియన్ యూరోల సబ్సిడీ ప్రకటన, 2024 వరకు గ్యాస్ ధరల అదుపు వంటి పథకాలను ప్రకటించినప్పటికీ ఇంధన ధరలు తక్కువగా ఉన్న అమెరికా, ఆసియా దేశాలకు జర్మనీ వ్యాపారులు వలస పోతున్నారు. గడచిన నాలుగు సంవత్సరాల సగటుతో పోల్చితే 2022లో జర్మనీలో 14 శాతం గ్యాస్ వినియోగం తగ్గింది. పారిశ్రామిక డిమాండ్ 15 శాతం పడిపోయింది. గతంలో వెనిజులాను సాధించేందుకు విధించిన ఆంక్షలను తన అవసరాల కోసం అమెరికా ఎత్తివేసింది. ఇప్పుడు రష్యా నుంచి మన దేశం దిగుమతి చేసుకున్న చమురును శుద్ధి చేసిన తరువాత దొడ్డి దారిన దిగుమతి చేసుకుంటోంది. ఆ విధంగా మోడీ ప్రభుత్వం అమెరికా సేవలో తరిస్తున్నదన్నమాట!

★

కాంట్రాక్టు లెక్చరర్లకు రెండు నెలల పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను రాష్ట్రప్రభుత్వం రెండు నెలల పొడిగించింది. ఇందుకు సంబంధించి చిన జీవో 12ను పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సోమవారం విడుదల చేశారు. 2022-23 విద్యాసంవత్సరంలో ఒక రోజు బ్రేక్‌తో కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

DCB BANK

షార్ఫెసి యాక్ట్ 2002 క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద స్థిరాస్తులు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, డిసిబి బ్యాంకుకు చార్జ్‌చేయబడిన స్థిరాస్తుల అమ్మకం కొరకు బహిరంగ ఇ-వేలం ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు అధీకృత అధికారిచేత ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొనబడిన ఆస్తి డిసిబి బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టబడినది. దానిని బ్యాంకు యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** పట్టికలో ఇచ్చిన వివరాల ప్రకారం దిగువ పేర్కొన్న బకాయిలు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు మొ॥వాటిని రికవరీచేయుట కొరకు దిగువ పేర్కొన్నట్లుగా ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుంది.
ఆస్తి "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" షరతుపై విక్రయించబడుతుంది.

1) రుణగ్రహీత పేరు & వివరాలు: 1) శ్రీమతి వల్లూరి అనసూయ (రుణగ్రహీత), 2) వల్లూరి శ్రీనివాస కిరణ్ (సహ-రుణగ్రహీత)

స్థిరాస్తి వివరాలు: పార్ట్-1- గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిల్లో, 1వ లేన్, విద్యానగర్, గుంటూరు సిటీ వద్ద సర్వే ఆఫ్ అర్బన్& ల్యాండ్ సీలింగ్స్, గుంటూరు ప్రకారం డోర్ నం.48 గల, డోర్ నం.48/1బి, ఎక.5-88సెంట్ల కొరిటెపాడు గ్రామం, డోర్ నం.4-5-32/23/బి, 4308చ.గ.ల విస్తీర్ణపు సైటు 'ఫార్చ్యూన్ టవర్స్", 4308చ.గ.లు లేదా 3601.91చ.మీ.ల సైటు తోపాటు అన్ని ఈసిమెంట్స్& అప్పుటెనెన్స్‌తోసహా; పార్ట్-2: 1152చ.అ.లు (ఉమ్మడి ఏరియాతో) ప్లింత్ ఏరియాతో 'ఫార్చ్యూన్ టవర్స్' గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న బి-బ్లాక్, రెండు బెడ్ రూముల ఫ్లాట్ నం.104తోపాటు 4308చ.గ.లు లేదా 3601.91చ.మీ.ల సైటు పూర్తి విస్తీర్ణంలో 40చ.గ.లు లేదా 33.44చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని, పేర్కొనని వాటా మరియు సరిహద్దులు: గ్రౌండ్ ఫ్లోర్ వద్దగల ఒక అసంపూర్తి ఫ్లాట్ నం.104 అనగా., అన్ని అమెనిటీస్& ఉమ్మడి హక్కులతో ఈసిమెంట్, అప్పుటెనన్స్ మొ॥వాటితోపాటు సదరు 'ఫార్చ్యూన్ టవర్స్' యొక్క స్టిల్ట్ ఫ్లోర్.

రిజర్వు ధర	ఇ-వేలం తేది& సమయం	ధరావత్తు డిపాజిట్	పరిశీలించు తేది& సమయం	స్వాధీనతా విధానం
Rs. 24,00,000/-	Form 11:30 on 16.02.2023	Rs.2,40,000/-	10.02.2023	భౌతికం

సెక్యూర్డ్ డెట్ వివరాలు: రూ.38,56,632 (06.09.2019 నాటికి)

పాల్గొనుటలో అభ్యర్ధనతో కెవైసి, పాన్ కార్డు, ధరావత్తు చెల్లించిన రుజువుతోపాటు ధరావత్తును దాఖలుచేయుట తేది& సమయం 14 ఫిబ్రవరి 2023న లేదా ముందుగా సా.5గం.లకు ముందు. ఎం. పద్ద రాజు- 9885548845 & పి. మురళి కృష్ణ-8008123434.
ఆసక్తిగల కొనుగోలుదారులు/బిడ్డరుదారులు ధరావత్తు డిపాజిట్‌ను బెనెఫిషరీ, డిసిబి బ్యాంక్, ఖాతా పేరు- ఆర్ఎఐయు ఎన్ఒఎన్ పిడిసి, ఖాతా నం. 0272955100223, ఐఎఫ్ఎస్‌సి కోడ్: డిసిబిఎల్0000027, అబిడ్స్ శాఖ- హైదరాబాద్ వారి పేరున డిడి/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా కాని ధాకలుచేయవలసిందిగా కోరబడుచున్నది.

ఇ-వేలం యొక్క నియమాలు& నిబంధనలు దిగువ విధంగా:

1. ఇ-వేలం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన మరియు "ఆన్ లైన్" ద్వారా నిర్వహించబడుతుంది. వేలం అనునది బ్యాంకు యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ 4 క్లోజర్ ఇండియా (సంప్రదించాల్సిన నం......................) ద్వారా వారి వెబ్ పోర్టల్ **https://www.bankauctions.in**వద్ద నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు& నిబంధనలు కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం **https://www.bankauctions.in** లో అందుబాటులో ఉంటాయి.

2. అధీకృత అధికారికి తెలిసిన మరియు సమాచారం ఉన్నంత వరకు, ఆస్తి పై ఎటువంటి రుణభారాలు లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణభారాలు, వేలంకు పెట్టు ఆస్తి/ల టైటిల్ మరియు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/హక్కులు/బకాయిలుపు వారి బిడ్ సమర్పించుటకు ముందు వారి స్వంత విచారణ జరుపుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఏవేని ఒప్పందం లేదా ఏదేని ప్రాతినిథ్యంకు బాధ్యత వహించదు. బ్యాంకుకు ఆస్తిపై ఏవేని తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలతో విక్రయించబడుతుంది. ఏదేని మూడవ వ్యక్తి పార్టీ క్లెయింలు/హక్కులు/బకాయిల కొరకు అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ బాధ్యత వహించరు.

3. గెలుపొందని బిడ్డరుదారులకు ఎటువంటి వడ్డీ లేకుండా ధరావత్తు తిరిగి ఇచ్చివేయబడుతుంది. క్రింది సంతకందారు ఏ కారణం చూపకుండానే ఏవేని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు లేదా అమ్మకంను నిలిపివేయు/ వాయిదావేయు అధికారాలు కలిగియుంటారు. ఒకవేళ ఆఫర్ ఆమోదించబడినచో, కొనుగోలుదారు వేలం వేసిన రోజున వెంటనే అమ్మకపు ధరలో 25% (ధరావత్తు మొత్తంను తీసివేసి) డిపాజిట్‌చేయవలసి ఉంటుంది మరియు ఒకవేళ కొనుగోలుదారు దానిని డిపాజిట్‌చేయుటలో విఫలం చెందినచో, ధరావత్తు చెల్లించిన మొత్తాలు బ్యాంకుచేత జప్తుచేయబడుతుంది మరియు ఆస్తిని తిరిగి విక్రయించబడుతుంది. కొనుగోలుచేసిన ధరలో మిగతా నగదును అమ్మకం ఆమోదించిన తరువాత 15వ రోజున లేదా ముందుగా చెల్లించవలసి ఉంటుంది మరియు నిర్ణీత కాలవ్యవధిలోగా చెల్లించుటలో డిఫాల్టిచెందినచో, ధరావత్తుకు డిపాజిట్ నగదు జప్తుచేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది. ఏవేని ఇతర చట్టబద్ధ బకాయిలు/పన్నులు/స్టాంపు డ్యూటీ/ రిజిస్ట్రేషన్ ఫిజు/ట్రాన్సఫర్ ఫీజులను విడిగా కొనుగోలుదారుచేత భరించవలసి ఉంటుంది.

4. అమ్మకం అనునది ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసుచేసిన నియమాలు/ షరతుల ప్రాతిపదికన ఉంటుంది.

తేది: 31.01.2023
ప్రదేశం: గుంటూరు
సం/-
అధీకృత అధికారి
డిసిబి బ్యాంక్ లిమిటెడ్

Ref No:- DCB/Sec13(2)/Dec'22/428528
Date: 16/12/2022

డిసిబి బ్యాంక్

1. శ్రీ. కొండ శ్రీనివాసరావు (రుణగ్రహీత), 26-5-3, అమ్మిశెట్టి వారి వీధి, నాగరపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-522004.
ఇక్కడ కూడా: శ్రీ. కొండ శ్రీనివాసరావు (రుణగ్రహీత), 26/21/55ఇ కె ఎస్ ఆర్ ట్రేడర్స్, టింబర్ డిపోర్ట్ ఏరియాస్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-522004.
2. శ్రీ. కొండ పవన్ శ్రీరామ్ (సహ రుణగ్రహీత), 26-5-3, అమ్మిశెట్టి వారి వీధి, నాగరపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-522004.
3. శ్రీమతి. కేశవర్ధిని కుమారి (సహ రుణగ్రహీత), 26-5-3, అమ్మిశెట్టి వారి వీధి, నాగరపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-522004.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

సర్/మేడం,

1. మా డిసిబి బ్యాంకు కార్యాలయం: 8-2-120/84, 2వ అంతస్తు, జ్యోతి మజెస్టిక్, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 యొక్క ఒకరు మీ అభ్యర్ధనపై మీకు బిజినెస్ (బిఎల్ రిటైల్ తనఖాదారులు) లోన్ రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు మాత్రమే) మరియు రూ.4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) రుణం మంజూరు చేశారు, వరుసగా మీ పేర్లలో 30.05.2017 మరియు 31.03.2021న బ్యాంకు మరియు మీ మధ్య మరియు తెరిచిన రుణ ఖాతా నం.DRBLGUN00428528 & DRBLGUN00475169 & DRBLGUN00525694 లోకి రుణ ఒప్పందంలోకి ప్రవేశించారు.
2. వాయిదాలు మరియు రుణం యొక్క పూర్తి మొత్తాలు రుణ మొత్తాలకుగాను మీ నుండి ఇప్పటికీ బకాయిగా 16.12.2022 నాటికి రూ.22,79,582.31/- (ఇరవై రెండు లక్షల డెభై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయల ముప్పై ఒక పైసలు మాత్రమే) లుగా మీరు డిఫాల్టిచెందారు. అదే విచ్ఛిన్నం క్రింద పేర్కొనబడింది.

క్ర.సం.	రుణ ఖాతా నం.& ప్రాడక్ట్	రుణ మొత్తాలు రూ.	డిస్బర్స్‌మెంట్ తేది	వడ్డీ రేటు	19.12.2022 నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ)
1	DRBLGUN00428528 & వ్యాపార రుణం	15,00,000/-	30/05/2017	13.36%	13,31,570.31/-
2	DRBLGUN00475169 & వ్యాపార రుణం	5,00,000/-	31/01/2019	15.00%	5,46,522.00/-
3	DRBLGUN00525694 & వ్యాపార రుణం	4,00,000/-	31/03/2021	12.90%	4,01,490.00/-
	మొత్తం	24,00,000/-			22,79,582.31/-

3. సదరు రుణం క్రింద ఆర్ధిక క్రమశిక్షణను గమనించుటలో మీరు వరసగా డిఫాల్టిలు చెందినందున, సమయానుసారం రిజర్వు బ్యాంక్ చేత జారీచేయబడిన మార్గదర్షకాలు మరియు ఆదేశాలతో అనుసరించి మీ రుణఖాతాలు 04/డిసెంబర్/2022న నాన్ పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి.
4. మీరు జాగ్రత్త వహించవలసింది ఏమనగా, సదరు రుణం మంజూరు కొరకు, ఆస్తి యొక్క షెడ్యూలులో మరింత వివరంగా పేర్కొన్నట్లు, తాకట్టుపెట్టిన దిగువ పేర్కొన్న ఆస్తి వివరాలు, మీ యొక్క యజమాని నం.1 ఆస్తిపై తాకట్టు ద్వారా మాకు హామీచూపారు. గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు టౌన్, నాగారంపాలెం, అమ్మిశెట్టివారి వీధి, మున్సిపల్ పాత వార్డు నం.17, కొత్త వార్డు నం.23, బ్లాక్ నం.12, టి.ఎస్.నం.303, మున్సిపల్ డో.నం.26-5-3, మూల్యాంకనం నం.37463, పాత మాంగలూరు టైల్డ్ హౌస్ తో విస్తీర్ణం 80 చ.గజాలు.
5. ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60(అరవై) రోజుల కాలవ్యవధిలో పూర్తిగా మీ బకాయిలు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ పై ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి "సెక్యూర్డ్ యాక్ట్"గా పిలువబడును) యొక్క సెక్షన్ 13 క్రింద చర్యలు తీసుకొందుము.
6. దిగువ వాటితోపాటు ది సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క సెక్షన్ 13 క్రింద మాకు అందుబాటులోని అధికారాలు: (1) సెక్యూర్డ్ అసెట్ రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు హక్కులతోసహా సెక్యూర్డ్ అసెట్ స్వాధీనంకు హక్కులు ఉంటాయి. (2) మీచేత బదిలీచేయబడినప్పటికీ బదిలీచేయబడిన సెక్యూర్డ్ అసెట్ రియలైజేషన్‌లో అన్ని హక్కులతె ట్రాన్స్‌ఫెరీలో మాకు వెస్ట్ ద్వారా సెక్యూర్డ్ అసెట్ యొక్క ఏవేని బదిలీ మరియు సెక్యూర్డ్ అసెట్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు హక్కులతోపాటు సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ చేపట్టబడును.
7. పై పేర్కొన్న హక్కులతో రియలైజ్ అయిన మొత్తాలు, మొదటగామాచేత వెచ్చించిన మా ఉద్దేశ్యంలో అన్ని ఖర్చులు (లీగల్ ఖర్చులు మరియు లాయర్ ఫీజులు& వ్యయాలుతోసహా) చార్జీలు మరియు వ్యయాలకు వర్తింపజేయబడును మరియు రెండవది ఈ నోటీసు తేది నుండి వాస్తవ రియలైజేషన్ తేదీ వరకు మా బకాయిల డిస్‌చార్జీలలో వర్తింపజేయును మరియు మిగిలిన మొత్తాలు మీకు చెల్లించబడుతుంది.
8. ఈ నోటీసు జారీ తేది తరువాత మీరు మా ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలలో స్వాధీనంతో లేదా దానిలోని కొంత భాగాన్ని కూడా మీరు బదిలీచేయలేరు.
9. మేము మీకు ఇది కూడా తెలియజేయునది ఏమనగా, ఒకవేళ మీ బాకీలుతో సదరు సెక్యూర్డ్ అసెట్ యొక్క అమ్మకం ప్రక్రియలతో సంతృప్తిచెందని పక్షంలో మీ నుండి మిగతా మొత్తాల రికవరీ కొరకు, సరైన కోర్టు సమక్షంలో మీ పై (ఉమ్మడిగా మరియు విడివిడిగా) చర్యలను మేము తీసుకొందుము.
10. దయచేసి గమనించండి: 16.12.2022 నాటికి మాకు మీ నుండి బకాయిగా మొత్తాలు రూ.22,79,582.31/- (ఇరవై రెండు లక్షల డెభై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయల ముప్పై ఒక పైసలు మాత్రమే) మరియు సదరు తేదీ నుండి పూర్తిగా చెల్లించు తేదీ వరకు (నెలవారిగా) కాంట్రాక్చువల్ నియమాల ప్రకారం ఖర్చులు మరియు తదుపరి వడ్డీతోపాటు మీ నుండి (ఉమ్మడిగా మరియు విడివిడిగా) దానిని రికవరీచేయు అధికారాలు కలిగియున్నాము.

షెడ్యూలు ఆస్తి:
గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు టౌన్, నాగారంపాలెం, అమ్మిశెట్టివారి వీధి, మున్సిపల్ పాత వార్డు నం.17, కొత్త వార్డు నం.23, బ్లాక్ నం.12, టి.ఎస్.నం.303, మున్సిపల్ డో.నం.26-5-3, మూల్యాంకనం నం.37463, పాత మాంగలూరు టైల్డ్ హౌస్ తో విస్తీర్ణం 80 చ.గజాలు. సైట్ హద్దులు: తూర్పు: పసుపులేటి రామారావు యొక్క ఇల్లు 18-1/2", దక్షిణం: విక్రేత మిగిలిన టైల్డ్ ఇల్లు 39-9", పడమర: మున్సిపల్ రోడ్డు 18-1/2", ఉత్తరం: అమ్మిశెట్టి పులయ్య యొక్క టైల్డ్ ఇల్లు 39-9".
మీకు ధన్యవాదాలు,
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి.

వరికి కాసుల వర్రీ

- ఏప్రిల్ వరకు అవసరాలకు 7,100 కోట్లు
- ధాన్యం సేకరణకు 3,093 కోట్లు అప్పుల అసలుకు 1,000, వడ్డీకి 914 కోట్లు
- మిల్లర్లకు 1,488 కోట్లు బకాయిలు
- ప్రభుత్వం ముందు భారీ ప్రతిపాదనలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వరికి కాసుల సమస్య వేధిస్తోంది. ఈ ఖరీఫ్ కష్టాల నుంచి గట్టెక్కాలంటే ఏకంగా రూ.7,100 కోట్లు అవసరముంటుందని అంచనా వేస్తున్నారు. ఇంత భారీ నిధులు సమకూర్చుకోవడం ఖజానాకు భారంగానే అధికారులు చెబుతున్నారు. ధాన్యం సేకరణకే కాకుండా ఇతర అవసరాలు కూడా వేల కోట్లు కావాల్సి ఉండడంతో ఏం చేయాలన్నది కొంతలో అటు పౌరసరఫరాల శాఖ, ఇటు ఆర్థిక శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. తాజాగా పౌరసరఫరాల శాఖ అధికారులు తయారుచేసిన నిధుల అవసరాల జాబితా మేరకు ధాన్యం కొనుగోలుకే 3,093 కోట్లు కావాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని రైతులకు అందించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి ఈ నిధులను రుణాలు తీసుకుని కాలం నెట్టుకొస్తున్నారు. రుణదాతలకు అసలు, వడ్డీ భారం కూడా పెరిగిపోవడంతో కొత్త రుణాలు రావడం కష్టమేనని ఆ శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఇతర అవసరాలకు మరో 4,002 కోట్లు కావాల్సిన ఉంటుందని వారంటున్నారు. ఇందులో గతంలో నబార్డ్ నుంచి తీసుకున్న రుణంలో వాయిదాలకింద వెయ్యి కోట్లు చెల్లించాల్సి ఉంది. అదే రుణానికి వడ్డీగా మరో రూ.914 కోట్లు చెల్లించాలి.

మిల్లర్లకు బకాయిలే

ఇక ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు కూడా భారీగానే ఉండిపోయాయి. మొత్తం రూ.600 కోట్లు బకాయి మిల్లర్లకు బకాయిలు ఉన్నట్లు ఇటీవల జరిగిన ఒక భేటీలో ముఖ్యమంత్రికి కూడా పౌరసరఫరాల అధికారులు వివరించారు. ఇక మరో రూ.1488 కోట్లను ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇతర రంగాలకు అవసరమని వారు వివరించారు.

ఏప్రిల్‌లోగానే...

ఈ మొత్తం రూ.7,100 కోట్ల నిధులు కేవలం మూడు నెలల్లోగానే సమకూర్చాల్సి ఉంటుంది. మొత్తం ధాన్యం సేకరణ ఏప్రిల్‌లోగా పూర్తి కావాల్సి ఉన్నందున, ఆ లోగా మొత్తం నిధులను సమకూర్చుకోవాలని అధికారులు చెబుతున్నారు. ముందుగా రూ.3100 కోట్లను ఈ నెలలోనే చేయాలని వారు ఆర్థికశాఖను కోరుతున్నారు. జనవరిలో రూ.2100 కోట్లు, మార్చిలో రూ.200 కోట్లు, ఏప్రిల్‌లో రూ.800 కోట్లు చేయాలని వారు ప్రతిపాదించారు. ఇప్పుడు ఆర్థికశాఖ కూడా ఈ నిధులను ఎలా సమకూర్చాలన్న కోణంలో పరిశీలిస్తున్నట్లు తెలిసింది. బ్యాంకులతో చర్చించి కొత్త రుణాల కోసం ప్రయత్నించడం, లేదా ముందుగా ఇతర శాఖల నిధులను పౌర సరఫరాల శాఖకు మళ్లించడంపై ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది.

ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్షసాధింపు

టిడిపి ఎమ్మెల్సీ అశోక్ బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జగన్ సర్కార్ ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కక్షకట్టి వారి జీవితాలతో ఆటలాడుతోందని టిడిపి ఎమ్మెల్సీ అశోక్ బాబు విమర్శించారు. ఉద్యోగ సంఘాలు ఒక్కతాటిపైకి వస్తే తమకు ముప్పు అనే ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. అందుకనే సంఘనేతల మధ్య కులాలు, పార్టీల పేరుతో చిచ్చురేపి పబ్బం గడుపుకుంటోందని ఆరోపించారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగులు ప్రభుత్వం కాళ్లపట్టుకోవడం నేర్చుకోవాలంటూ మంత్రులు వెటకారంగా మాట్లాడుతున్నారని తెలిపారు. జీతాలివ్వలేని జగన్ ప్రభుత్వం జిపిఎఫ్ సొమ్ము స్వాహాకు సిద్ధమైందని, మ్యాచింగ్ గ్రాంట్ చెల్లింపులు ఆపేసిందని విమర్శించారు. వారంలో నాలుగు రోజులు విజయవాడలో, మిగిలిన రోజులు ఢిల్లీలో ఉంటూ కాలయాపన చేస్తున్న పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌కే జీతం ఇవ్వడం దండగ అని విమర్శించారు.

ఇంటిలిజెన్స్ చీఫ్‌ను సస్పెండ్ చేయాలి : వర్ల రామయ్య

ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతున్న ఇంటిలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులును తక్షణమే సస్పెండ్ చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కీలక సూత్రధారి అయిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు సహా, ప్రతిపక్షనేతల ఫోన్లు ట్యాప్ చేసే అధికారం, హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. ట్యాప్‌చేయడం లేదంటూ ఇన్నాళ్లూగా బుకాయిస్తున్న ప్రభుత్వం సొంతపార్టీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యవిరుద్ధంగా తన ప్రభుత్వంలో జరిగిన దానికి బాధ్యత వహిస్తూ సిఎం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

సింహం డైలాగులు సినిమాల్లోనే బాగుంటాయి : అచ్చెన్నాయుడు

సింహం డైలాగులు సినిమాల్లోనే బాగుంటాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఉద్దేశించి టిడిపి రాష్ట్రఅధ్యక్షులు కె అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఒంటరిగా ఉండడానికి, వెలివేయడానికి చాలా తేడా ఉందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి పంపించి తాను సింహాన్ని, సింగిల్‌గా ఉంటానని చెప్పుకోవడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. ఇలాంటి డైలాగులు విని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని జగన్ తెలుసుకోవాలని తెలిపారు. పార్టీ నుంచి కూడా నేతలంతా బయటికెళ్లి జగన్‌ను ఒంటరిని చేసేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు.

చిన్నపాటి విషయాలపైనా కోర్టుకు వచ్చే పరిస్థితులు

హైకోర్టు వ్యాఖ్య

ప్రజాశక్తి-అమరావతి

చిన్న విషయాలకు కూడా హైకోర్టుకు వచ్చే పరిస్థితులను ప్రభుత్వం కల్పిస్తోందని హైకోర్టు వ్యాఖ్యానించింది. వైఎస్సార్ గ్రామీణ గృహ పథకం కింద ఇళ్లు నిర్మించుకున్న వాళ్లకు బిల్లులు చెల్లించకపోవడంపై ఏలూరుకు చెందిన ఆర్. శాంతి సుధాదేవి, మరొకరు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.దేవానంద్ సోమవారం విచారించారు. రూ.58 వేల బిల్లు కోసం బాధితుడు హైకోర్టుకు వచ్చేలా ప్రభుత్వం చేస్తే ఎలాగంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల భవిష్యత్తు అవసరాల నిమిత్తం పొదుపు చేసుకునే జిపిఎఫ్ డబ్బును ప్రభుత్వం వేరే అవసరాలకు వినియోగించడం గురించి పత్రికల్లో వచ్చిందని గుర్తు చేశారు. గృహ పథకం డబ్బులు ఎందుకు చెల్లించలేదో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. విచారణను ఫిబ్రవరి 15కి వాయిదా వేశారు.

ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కర్నూలు నగరంలో ఫిబ్రవరి 5న జరుగనున్న ఎపి జెఎసి అమరావతి ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ ఆర్‌టిసి ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వైవి రావు, పలిశెట్టి దామోదరరావు, ఉపాధ్యక్షులు పి సుబ్రమణ్యంరాజు, కార్యదర్శులు ఆవుల ప్రభాకర్, జివి నరసయ్యలు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎపి జెఎసి అమరావతి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పనిచేస్తోందని తెలిపారు.

గాంధీజీకి ఘన నివాళి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతిపిత మహాత్మాగాంధీ జీవితాన్ని ప్రజలందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. రాజ్‌భవన్ దర్బార్ హాలులో సోమవారం గాంధీజి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి నారాయణస్వామి, రాజ్‌భవన్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల కోసం గాంధీ అడుగుజాడల్లో నడుస్తా : సిఎం జగన్

రాష్ట్ర ప్రజల కోసం మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుస్తానని, దేశం పట్ల ఆయన దార్శనికతను సాకారం చేసుకుందామని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీవర్ధంతి సందర్భంగా సోమవారం ఈ మేరకు ట్వీట్ చేశారు. నాకు, నా రాష్ట్రానికి, ఎప్పటికీ మనకు ప్రియమైన గాంధీ తాత' అంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు.

గాంధీకి చంద్రబాబు నివాళి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మహాత్మా గాంధీకి సోమవారం నివాళలర్పించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో చంద్రబాబు ఆయన చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు.

కోర్టు ధిక్కార కేసులో రాయలసీమ వర్సిటీ విసి, రిజిస్ట్రార్ హాజరు

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ధిక్కార కేసులో కర్నూలులోని రాయలసీమ విశ్వవిద్యాలయం విసి ఆనందరావు, రిజిస్ట్రార్ మరుసూచన వర్మ సోమవారం హైకోర్టుకు హాజరయ్యారు. హైకోర్టు ఆదేశాల మేరకు పిటిషనర్లకు నీట్‌లో ప్రవేశాలను కల్పించినట్లు చెప్పడంతో వారిపై కోర్టు ధిక్కార కేసును జస్టిస్ బి.దేవానంద్ మూసేశారు.

ఆదరణలో లక్షయితే, జగనన్న చేదోడులో 3.3లక్షలు

మంత్రి వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు ఏ ప్రభుత్వంలో మేలు జరిగిందనే అంశంపై తెలుగుదేశం పార్టీ చర్చకు రావాలని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి చెన్నుబోయిన వేణుగోపాలకృష్ణ డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుకునే ఆధరణ పథకంలో మొత్తం లబ్దిదారులు కేవలం లక్ష మందికాగా తమ ప్రభుత్వం జగనన్న చేదోడు పథకం కింద 3.3లక్షల మంది బిసిలకు ప్రయోజనం చేకూర్చుతున్నామని తెలిపారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బిసిల గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబునాయుడికి లేదన్నారు. రాష్ట్రంలోని ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనార్టీలకు ఏనాడైనా సెంటుభూమి ఇచ్చారా అని ప్రశ్నించారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం 33లక్షల మందికి ఇళ్లస్థలాలను ఇచ్చిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 20శాతం రిజర్వేషన్‌లను ఎన్‌టి రామారావు ఇస్తే 33.33 శాతానికి కోట్ల విజయభాస్కరెడ్డి పెంచారని ఆ తర్వాత మళ్లీ ఎన్‌టి రామారావు 34శాతం చేశారని తెలిపారు. ఇందులో చంద్రబాబునాయుడి పాత్ర ఏమీ లేకున్నా లోకేష్ పాదయాత్రలో చంద్రబాబునాయుడు ఇచ్చినట్లుగా అబద్దాలను ప్రచారం చేసుకుంటూ పోతున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని బిసిలకు డిక్లరేషన్‌ను ప్రకటించి అమలు చేసిన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డిదని, ఇచ్చిన హామీలను అమలు చేయలేని చరిత్ర చంద్రబాబునాయుడిదని అన్నారు.

ప్రాజెక్టులు నిర్మించి వలసలు నివారించాలి

హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - కొతకోట (కర్నూలు జిల్లా)

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలో ప్రాజెక్టులు నిర్మించి వలసలు నివారించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం నియోజకవర్గంలోని మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొదలకుంట గ్రామంలో వారు ప్రజలతో మాట్లాడారు. నియోజకవర్గం నుంచి వలసలు ఎక్కువగా ఉన్నాయన్నారు. తుంగభద్ర నది ప్రవహిస్తున్నా సాగునీటి వనరులు అంతంతమాత్రంగానే ఉన్నాయన్నారు. ఆర్‌డిఎస్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారాయని తెలిపారు. నదీతీరంలో ఎత్తిపోతల పథకాలు ఉన్నా అవి అలంకారంగానే మారాయని చెప్పారు. ఒకటి, రెండు తప్ప చాలా పథకాలు పని చేయని పరిస్థితిలో ఉన్నాయన్నారు. సారవంతమైన భూములు ఉన్నా సాగునీటి వనరులు లేకపోవడంతో వందల ఎకరాలు వర్షాలపైనే ఆధారపడ్డాయని తెలిపారు. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి కారణంగా పత్తి, మిరప తదితర పంటలు పూర్తిగా దెబ్బతినడంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా పోయిందన్నారు.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే, రూల్ 8(5)& (6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద హామీచూపిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇవ్వబడిన కాలంలో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీగా దీని సమర్థ్యం మేరకు ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఆర్థిక సదుపాయాలు అసైన్‌చేయబడినవి. సదరు అసైన్‌మెంట్ అనుసరించి, షార్ఫసి యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద ఇఎఆర్‌సి అసైనర్‌లోకి అడుగుడినాది మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని హక్కులను వినియోగిస్తుంది. ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, దీని సామర్థ్యం మేరకు, సెక్యూర్డ్ క్రెడిటర్ గా దీని అన్ని హక్కులను ఇఎఆర్‌సి వినియోగించి మరియు రుణగ్రహీతలచేత పొందిన ఆర్థిక సహాయంకు సంబంధించి ఇఎఆర్‌సిలో దిగువ చూపిన సెక్యూరిటీ ఇంటెరెస్ట్, హామీదారులు, తాకట్టుపెట్టిట తోపాటు ఆర్థిక సహాయంకు సంబంధించిన అన్ని హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్ కలిగియుంది.
అందుకుగాను, క్ర.సం.1 కొరకు 15 రోజుల నోటీసు మరియు క్ర.సం.2 కొరకు 30 రోజుల నోటీసు ఇస్తూ, రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించిన ఏవేని సొమ్ము కొరకు తీసివేసిన తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోసహా ఇఎఆర్‌సికి అందు పేర్కొనబడిన దిగువ బాకీయున్న మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన **విక్రయించబడుతుంది.** ప్రతి ఆస్తి కొరకు రిజర్వు ధర మరియు ధరావత్తు డిపాజిట్ ఇందు దిగువ పేర్కొనబడినవి.

ఇ-వేలం కొరకు పెట్టిన సెక్యూర్డ్ అసెట్ వివరాలు:

క్ర.సం.	రుణ ఖాతా నం./ విక్రయిస్తున్న సంస్థ	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు& బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు& ఐఎఫ్ఎస్‌సి కోడ్	30.01.2023 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్ లో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేది& సమయం	స్వాధీనం విధానం
1	HM/0219/H/17/100282/	1. శ్రీ ఎస్. విజయ రాఘవేంద్ర రావు ("రుణగ్రహీత")(మరణించారు, వారి చట్టబద్ధవారసులు), 2. శ్రీమతి సంగపల్లి గీతా వెంకట రాధిక ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 425	ఐసిఐసిఐ బ్యాంక్ 000405124815, నారిమన్ పాయింట్ ఐసిఐసి0000004	Rs. 28,69,846.54	Rs. 14,00,000/-	Rs. 1,40,000/-	16.02.2023 At 2:00 PM	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, (గుంటూరు సిటీ, చౌత్ర సెంటర్, గుడివాడవారి వీధి), గుంటూరు మున్సిపల్ పాత వార్డు నం.13, బ్లాక్ నం.4, టౌన్ సర్వే నం.436, మరియు దానిని డోర్ నం.20-5-3, అసెస్మెంట్ నం.28479, అసెస్మెంట్ నం.1021086672లో 57 1/2 చ.గ.ల విస్తీర్ణంలో కవరుచేయబడిన ఒక సింగిల్ ప్లాటుగా విభజించారు. **సరిహద్దులు: తూర్పు:** కురిచేడు సుబ్బారాయుడు ఆస్తి-15.00అ.లు, **దక్షిణం:** పారెపల్లి శేషావతారం & ఇతరుల ఆస్తి-12అ.లు, **పడమర:** తాడిబోయిన ధన రాజు-3.9అ.లకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** గుడువాడ కోటి రత్నంకు చెందిన ఆస్తి-39.03అ.లు, తిరిగి **దక్షిణం:** తాడిబోయిన ధన రాజుకు చెందిన ఉమ్మడి గోడ-19.6అ.లు, తిరిగి **పడమర**: మున్సిపల్ గల్లి-5.03అ.లు, తిరిగి **దక్షిణం:** మున్సిపల్ గల్లి-8.02అ.లు, తిరిగి **పడమర:** మున్సిపల్ గల్లి-8.02అ.లు, ఈ సరిహద్దుల్లో అన్ని ప్రస్తుత నిర్మాణాలతో 57 1/2చ.గ.లు లేదా 48.08చ.మీ.ల ఆర్‌సిసి దాబా ఇల్లు.

క్ర.సం.	రుణ ఖాతా నం./ విక్రయిస్తున్న సంస్థ	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు& బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు& ఐఎఫ్ఎస్‌సి కోడ్	30.01.2023 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్ లో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేది& సమయం	స్వాధీనం విధానం
2	PR00621196/PR00624952-SBFC	1. శ్రీ మెసర్స్ ఖాన్'స్ ప్లాస్టిక్ స్క్రాప్ ప్రాసెస్ ("రుణగ్రహీత"), 2. శ్రీ పఠాన్ శంషీర్ ఖాన్ ("సహ-రుణగ్రహీత"), 3. శ్రీమతి పి. సిద్ధిఖ సుల్తాన ("సహ-రుణగ్రహీత"), 4. శ్రీ రాపతి ఖాన్ పఠాన్ ("సహ-రుణగ్రహీత"), 5. శ్రీ రహీం ఖాన్ అహ్మద్ ("సహ-రుణగ్రహీత"), 6. శ్రీ రషీద్ ఖాన్ పఠాన్ (సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 424	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 000405124811, ఐసిఐసి0000004 నారిమన్ పాయింట్	Rs. 1,45,81,669.01	Rs. 30,00,000/-	Rs. 3,00,000/-	02.03.2023 at 11:00 am	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి, జిఎన్‌టి రోడ్డు, గోరిల్ల బజార్ వద్దగల సర్వే నం.250/1, మున్సిపల్ వార్డు నం.7, విస్తీర్ణం 217చ.గ.లు, అసెస్మెంట్ నంబరు: 1023009552, డోర్ నం.7-48ఎ (ఆర్‌సిసి రూఫ్డ్ భవన నిర్మాణము)గల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** ముషిఖాన్ సయ్యద్ సాహెబ్‌కు చెందిన ప్రహారీగోడ-77అ.లు, **పడమర:** మస్తాన్ ఖాన్‌కు చెందిన ఇల్లు-37.9అ.లు, **ఉత్తరం:** సయ్యద్ సాహెబ్‌కు చెందిన షేక్ ఖాదర్ బిల్డింగ్‌కు చెందిన ఇల్లు-49-0అ.లు, **దక్షిణం:** మున్సిపల్ బజార్, 6-0అ.లు.

వేలం ప్రక్రియకు చెందిన ముఖ్యమైన సమాచారం:

1	డ్రాఫ్టులన్నీ కూడా ముంబయి వద్ద చెల్లుబడునట్టుగా పై పేర్కొన్న ట్రస్ట్ పేరున తీయవలెను.	
2	ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడును
3	బిడ్స్ సమర్పించుట కొరకు ప్రదేశం	1వ అంతస్తు, ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	ఫోన్ నం.లతో సంప్రదించాల్సిన వ్యక్తుల పేర్లు	మహ్మద్ ఆరిఫ్: 8828215470, అజయ్ పి కుమార్: 9867945407
6	ఆస్తి పరిశించు తేది & సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి యొక్క వెబ్‌సైట్ అనగా., https://auction.edelweissarc.in లో ఇవ్వబడిన లింకును రెఫర్‌చేయండి.

ప్రదేశం: ముంబయి
తేది: 30.01.2023
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss Ideas create, values protect | ASSET RECONSTRUCTION

స్వాధీనతా ప్రకటన

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098.

ఏదైతే, క్రింది సంతకందారు **సెక్యూర్డ్ క్రెడిటర్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (యాక్ట్), 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **డిమాండ్ నోటీసు** జారీచేసి, ఇందు దిగువ పేర్కొన్న **రుణగ్రహీతలను** సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగాచెల్లించు సదరు నోటీసులో పేర్కొనబడిన **రుణ మొత్తాలను** తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
ఆ తరువాత, సెక్యూర్డ్ క్రెడిటర్స్ **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** కు ఆర్థిక సహాయం చేశారు మరియు దీని సామర్థ్యంతో షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద ఇఎఆర్‌సిగా పేర్కొనుట జరిగింది వాటిని మరింత స్పష్టంగా దిగువ పేర్కొనబడినది. సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని హక్కులన్నింటిని వినియోగించుకొని రుణగ్రహీత మరియు ఇఎఆర్‌సి ద్వారా అందుబాటులోగల ఆర్ధిక సహాయంకు సంబంధించి ఇఎఆర్‌సిలో దిగువ హామీ ఇంటరెస్ట్, హామీలు, తాకట్టులుతోపాటు అర్ధిక సహాయంకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటరు అన్ని హక్కులు, టైటిల్సు& ఆసక్తిలుతో ఇఎఆర్సి ప్రవేశించింది.
మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, **ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకొన్నారు.**

క్ర.సం.	అసైనరు పేరు	ట్రస్ట్ పేరు	రుణఖాతా నంబరు	రుణగ్రహీత పేరు& సహ-రుణగ్రహీతల పేరు	డిమాండు నోటీసు తేది& మొత్తాలు	స్వాధీనతా తేది	స్వాధీనతా స్తితి
1	ఈడెలువీసు హౌసింగు ఫైనాన్సు లిమిటెడు	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 447	LVIJ0HL0000044345 and LVIJ0TU0000044276	1) శ్రీ కొక్కు నాగబాబు (రుణగ్రహీత), 2) శ్రీమతి కొక్కు రాజేశ్వరి (సహ-రుణగ్రహీత)	01.11.2022 and Rs. 28,26,653.73	27.01.2023	లాంఛనప్రాయ స్వాధీనం

ఆస్తి వివరణ: విజయవాడ జిల్లా రిజిస్ట్రారు, గునడాల రిజిస్ట్రారు, విజయవాడ రూరలు మండలం, ఎనికపాడు గ్రామపంచాయతి వద్దగల ఎనికెపాడు, ప్లాటు నం.19, ఇంటి నం.9-36 గల ఆరు.ఎసు.నం.212/16, 212/17 మరియు 212/18లో ఆస్తి మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** పంచాయతి బజారు-28అ.లు, **దక్షిణం:** నాగేశ్వర రావుకు చెందిన ప్లాటు నం.18, 59.6అ.లు, **పడమర:** రమేష్ ఆస్తి-28.4అ.లు, **ఉత్తరం:** దాకారపు ప్రసాద్ ఆస్తి-59.6అ.లు, 80చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 130చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 670చ.అ.ల ప్లింత్ ఏరియాతో సంధ్యా నిర్మాణాల్లో 1వ అంతస్తు, ఫ్లాట్ నం. ఎఫ్ఎఫ్-2,

క్ర.సం.	అసైనరు పేరు	ట్రస్ట్ పేరు	రుణఖాతా నంబరు	రుణగ్రహీత పేరు& సహ-రుణగ్రహీతల పేరు	డిమాండు నోటీసు తేది& మొత్తాలు	స్వాధీనతా తేది	స్వాధీనతా స్తితి
2	ఈడెలువీసు హౌసింగు ఫైనాన్సు లిమిటెడు	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 447	LVI-JSTH0000064861	1) శ్రీ తలతోటి ప్రసన్న కుమార్ (రుణగ్రహీత), 2) శ్రీమతి తలతోటి శ్రీ లేఖ (సహ-రుణగ్రహీత)	07.11.2022 and Rs.13,72,885.17	27.01.2023	భౌతిక స్వాధీనం

ఆస్తి వివరణ: కృష్ణా, విజయవాడ రిజిస్ట్రేషన్ ఉప జిల్లా, ముత్యాలంపాడు గ్రామం& రిజిస్ట్రేషన్ ఉప జిల్లా లోగల ఆర్ఎస్ నం.17 పార్ట్, డోర్ నం.42-81-16, పాత అసెస్మెంట్ నం.188827/22/2, కొత్త అసెస్మెంట్ నం.134213, విస్తీర్ణం 33-33చ.గ.లు లేదా 27.86చ.మీ.లుతో అజిత్ నగర్ కాలనీ యొక్క బ్లాక్ నం.22, ప్లాట్ నం.546పార్ట్ మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.547, **దక్షిణం:** ప్లాట్ నం.546 పార్ట్, **తూర్పు:** ప్లాట్ నం.553, **పడమర:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు.

క్ర.సం.	అసైనరు పేరు	ట్రస్ట్ పేరు	రుణఖాతా నంబరు	రుణగ్రహీత పేరు& సహ-రుణగ్రహీతల పేరు	డిమాండు నోటీసు తేది& మొత్తాలు	స్వాధీనతా తేది	స్వాధీనతా స్తితి
3	ఈడెలువీసు హౌసింగు ఫైనాన్సు లిమిటెడు	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 451	LVI-JSTH0000028647	1) శ్రీ కొత్తూరు కళ్యాణ్ బాబు (రుణగ్రహీత), 2) శ్రీమతి కొత్తూరు నాగ మాధురి (సహ-రుణగ్రహీత)	31.10.2022 And Rs. 35,42,967.05	27.01.2023	లాంఛనప్రాయ స్వాధీనం

ఆస్తి వివరణ: గునడాలా సబ్-రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ఎనికెపల్లి గ్రామం& గ్రామపంచాయతి యొక్క ఆర్.ఎస్.నం.212/3ఎలో డోర్ నం.5-19-68, ప్రస్తుత 9-44, అసెస్మెంట్ నం.పాత 40, కొత్త 66 గల ఆస్తి 192చ.గ.లు లేదా 162.185చ.మీ.లకుగాను 27.428చ.గ.లు లేదా 22.933చ.మీ.ల విడదీయలేని భాగంగల ఆస్తి యొక్క మొత్తం భాగం. **ఆస్తికి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.33, **దక్షిణం:** ప్లాట్ నం.35, **తూర్పు:** 15అ.ల వెడల్పు బజార్, **పడమర:** జి. భద్రాచలం ఆస్తి, పై షెడ్యూల్డు ఆస్తిలో అన్ని ఈసిమెంట్ హక్కులతో 134చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 20చ.అ.ల స్కూటర్ పార్కింగ్ ఏరియాతోపాటు 675చ.అ.ల ప్లింత్ ఏరియాతో వైభవం యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.జి-1. సరిహద్దులు: **ఉత్తరం:** ఫ్లాట్ నం.33, **దక్షిణం:** ఫ్లాట్ నం.35, **తూర్పు:** లిఫ్టు మెట్లు, ఉమ్మడి కారిడార్, **పడమర:** జి. భద్రాచలం ఆస్తి.

క్ర.సం.	అసైనరు పేరు	ట్రస్ట్ పేరు	రుణఖాతా నంబరు	రుణగ్రహీత పేరు& సహ-రుణగ్రహీతల పేరు	డిమాండు నోటీసు తేది& మొత్తాలు	స్వాధీనతా తేది	స్వాధీనతా స్తితి
4	ఈడెలువీసు హౌసింగు ఫైనాన్సు లిమిటెడు	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 451	LVI-JSTH0000008979	1) శ్రీ బి. శ్రీనివాస్ (రుణగ్రహీత), 2) శ్రీమతి లీలావతి బలిజెపల్లి (సహ-రుణగ్రహీత)	01.11.2022 and Rs. 15,31,513.93	27.01.2023	లాంఛనప్రాయ స్వాధీనం

ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, యనమలకుదూరు గ్రామం& గ్రామపంచాయతి ఏరియా, గణేష్ టవర్స్‌లో గల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్.ఎస్.నం.9/3, ఫ్లాట్ నం.జిఎఫ్-1 గల 100చ.అ.ల ఉమ్మడి ఏరియా, 25చ.అ.ల స్కూటర్ పార్కింగ్‌తో 750చ.అ.ల ప్లింత్ ఏరియాలో గ్రౌండ్ ఫ్లోర్, దానిపై ఓట్‌తోపాటు 246.67చ.గ.లు లేదా 206.24చ.మీ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 25చ.గ.లు లేదా 20.902చ.మీ.ల విస్తీర్ణంతో విడదీయలేని ఉమ్మడి హక్కుల్లో స్థలము యొక్క మొత్తం భాగం, సరిహద్దులు: **సైట్ కొరకు: ఉత్తరం:** ఇతరుల ఆస్తి: 60అ.లు, **దక్షిణం:** కొక్కిలిగడ్డ శివ శంకర్ ఆస్తి-60అ.లు, **తూర్పు:**ధేనుకుల శేషగిరి రావు ఆస్తి-37అ.లు, **పడమర:** 30అ.ల వెడల్పు రోడ్డు-37అ.లు, **ఫ్లాట్ కొరకు: ఉత్తరం:** ఇతరుల ఆస్తి, **దక్షిణం:** కొక్కిలిగడ్డ శివ శంకర్ ఆస్తి, **తూర్పు:**ధేనుకుల శేషగిరి రావు ఆస్తి, **పడమర:** ఫ్లాట్ నం. జిఎఫ్-1& జి.ఎఫ్-2 మధ్య ఉమ్మడి గోడ & కొంత విస్తీర్ణంతో ఉమ్మడి కారిడార్.

క్ర.సం.	అసైనరు పేరు	ట్రస్ట్ పేరు	రుణఖాతా నంబరు	రుణగ్రహీత పేరు& సహ-రుణగ్రహీతల పేరు	డిమాండు నోటీసు తేది& మొత్తాలు	స్వాధీనతా తేది	స్వాధీనతా స్తితి
5	HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 449	7986361	1) మెసర్స్ సీతా మహాలక్ష్మి హ్యాండ్లూమ్స్ (రుణగ్రహీత), 2) శ్రీమతి సీతా మహాలక్ష్మి పొట్లబాతుని (సహ-రుణగ్రహీత), 3) మెసర్స్ సాయి లక్ష్మి హ్యాండ్లూమ్స్ (సహ-రుణగ్రహీత), 4) శ్రీ శివ శంకర పొట్లబాతుని (సహ-రుణగ్రహీత), 5) శ్రీ పొట్లబాతుని ప్రకాష్ (సహ-రుణగ్రహీత)	20.10.2022 and Rs.63,03,702.18	27.01.2023	భౌతిక స్వాధీనం

ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-డిస్ట్రిక్ట్, మంగళగిరి మున్సిపాలిటీ, పాత మంగళగిరి, 11వ వార్డు, డోర్ నం.11-285/13/ఎ, అసెస్మెంట్ నం.1023016888, సర్వే నం.130/ఎ1, సర్వే నం.119, విస్తీర్ణం 145.2చ.గ.ల సైటు మరియు ఆర్.సి.సి.భవనము యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** రైస్ మిల్ యజమానుల ఆస్తి, **దక్షిణం:** కవిత ఆస్తి, **ఉత్తరం:** పంచాల శివ మోహన్ రావు ఆస్తి, **పడమర:** జాయింట్ బజార్, ఈ సరిహద్దుల్లో 145.2చ.గ.లు లేదా 121.986చ.మీ.ల సైటు ఆర్‌సిసి భవనము& ఎలక్ట్రిసిటీ వినియోగ కనెక్షన్ మొ॥వాటితో గుంటూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్ పరిదిలోనిది.

క్ర.సం.	అసైనరు పేరు	ట్రస్ట్ పేరు	రుణఖాతా నంబరు	రుణగ్రహీత పేరు& సహ-రుణగ్రహీతల పేరు	డిమాండు నోటీసు తేది& మొత్తాలు	స్వాధీనతా తేది	స్వాధీనతా స్తితి
6	ఈడెలువీసు హౌసింగు ఫైనాన్సు లిమిటెడు	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 451	LVI-JSTH0000020133	1) శ్రీ ధనికొండ హరి ప్రసాద్ (రుణగ్రహీత), 2) శ్రీమతి దుర్గ లక్ష్మి ధనికొండ (సహ-రుణగ్రహీత).	31.10.2022 and Rs. 32,58,856.09	27.01.2023	లాంఛనప్రాయ స్వాధీనం

ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్టర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అజిత్‌సింగ్ నగర్, ముత్యాలంపాడు గ్రామం, మున్సిపల్ వార్డు పాత నం.16ఎ, బ్లాక్ నం.47, ఆర్.ఎస్.నం.17(పార్ట్), ప్లాట్ నం.1174 పి(ఎ)(బి)లో, ఇంటి నం.42-47-2, మున్సిపల్ అసెస్మెంట్ నం.30083ఇ/6, 30083ఇ/5, కొత్త నం.134434, 134433 గల 526చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనముతో 66చ.గ.లు లేదా 55.18చ.మీ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. **ఆస్తికి సరిహద్దులు: ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం.1193, **తూర్పు:** ప్లాట్ నం.1175, **పడమర:** ప్లాట్ నం.1174పార్ట్.

తేది: 30.01.2023
ప్రదేశం: ఆం.ప్ర
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss Ideas create, values protect | ASSET RECONSTRUCTION

ఆశ మాలవీయను సత్కరిస్తున్న పరమేశ్వరరెడ్డి

మహిళా సాధికారత, భద్రతే ధ్యేయంగా సైకిల్ యాత్ర

- తిరుపతి నగరానికి చేరిన ఆల్ ఇండియా సైకిల్ టూరిస్టు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

'మహిళా సాధికారత, మహిళా భద్రత' ధ్యేయంగా సైకిల్ యాత్రను ఒంటరిగా ప్రారభించిన ప్రముఖ సైకిల్ రైడర్ ఆశ మాలవీయ సోమవారం తిరుపతి నగరానికి చేరుకున్నారు. ఆమెను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్ రాష్ట్రం రాజగర్ జిల్లా నాటారం గ్రామానికి చెందిన ఆశ మాలవీయ 2022 నవంబర్ ఒకటిన భోపాల్ నుంచి ఆల్ ఇండియా సైకిల్ టూర్ ప్రారంభించారన్నారు. ఈ యాత్ర ఏడు రాష్ట్రాల మీదుగా 8,200 కిలోమీటర్ల యాత్ర కొనసాగిందని, సోమవారం నాటికి 91వ రోజు పూర్తి చేసుకొని ఆదివారం సాయంత్రం చెన్నై నుంచి తిరుపతి జిల్లాలోకి ప్రవేశించడం సంతోషించదగ్గ విషయమన్నారు. మహిళా సాధికారత, మహిళా భద్రత గురించి ఆమె చేస్తున్న ప్రచారయాత్ర సంకల్పాన్ని మెచ్చి తన వంతు ప్రోత్సాహంగా ఆమెను సన్మానించి, అభినందించినట్లు తెలిపారు. అదనపు ఎస్పిలు వెంకటరావు అడ్మిన్, విమల కుమారి క్రైమ్, డిఎస్పిలు పాల్గొన్నారు.

సముద్రంలో గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-సింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలోని పాకల సముద్ర తీరంలో గల్లంతైన విద్యార్థి అబ్దుల్ హమీద్ సిద్ధి (15) మృతదేహం సోమవారం పాకల పంచాయతీ చెల్లమ్మ పట్టపాలెం తీరానికి కొట్టుకు వచ్చింది. చెల్లెమ్మ పట్టపాలెం గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా ఆధ్వర్యంలో మృతదేహాన్ని పరిశీలించారు. సిద్ధి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. సిద్ధికి మృతితో అయన చదువుతున్న గీతం పాఠశాలకు సెలవు ప్రకటించారు.

ప్రజాసంఘాల దీక్షా శిబిరంపై పోలీసుల దాడి

- పాడేరులో 12 మంది అరెస్టు
- నేడు ఏజెన్సీలోని 11 మండలాల్లో నిరసనలకు పిలుపు

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలోని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల మరణాలపై విచారణ జరపాలని, పెదబయలు తహశీల్దార్ ఆత్మహత్యపై ఉన్నత స్థాయి దర్యాప్తు నిర్వహించాలని, పాడేరు ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణను సరెండర్ చేయాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 42 రోజులుగా పాడేరు ఐటిడిఎ గేటు వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. పాడేరు సిఐ, ఎస్ఐ తమ సిబ్బందితో వచ్చి దీక్షలను భగ్నం చేశారు. 12 మంది ప్రజా సంఘాల నాయకులను బలవంతంగా వాహనాల్లో ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఎపి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలికి లక్కు, పృధ్వీరాజ్, నాయకులు సుందరరావు, బొజ్జన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్, గిరిజన సమాఖ్య కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు నరేష్, మహిళా సంఘాల నాయకులు లతా కుమారి, గంగా భవాని, స్వరూప, విజయలక్ష్మి, అరుణకుమారి ఉన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్రజా సంఘాల నాయకులు రెండు నెలలుగా పోరాడుతూనే ఉన్నారు. అధికారుల నుంచి కనీస స్పందన లేకపోవడంతో ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. వినతిపత్రాలు అందజేశారు. అయినప్పటికీ వారు స్పందించకపోవడంతో రిలే దీక్షలకు దిగారు. దీక్షలు విరమించాలని ఆందోళనకారులకు పోలీసులు నోటీసులు అందించినా వారు వెరవలేదు. సమస్యలను పరిష్కరించనిదే కదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో వారిపై పోలీసులు సోమవారం అరెస్టులకు తెగబడ్డారు. అక్రమ అరెస్టులను సిపిఎం, పలు ప్రజా సంఘాలు ఖండించాయి. ఈ నెల 31న పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో నిరసన కార్యక్రమాలకు, ఫిబ్రవరి ఒకటిన విద్యాసంస్థల బంద్‌కు ప్రజా సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది.

గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు లక్కును అరెస్టు చేస్తున్న పోలీసులు

జెడ్‌పి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న దళితులు

సాగు హక్కు పట్టాలివ్వండి

- జడ్‌పి కార్యాలయం వద్ద దళితుల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

కొండపోడు భూములకు సాగు హక్కు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద దళితులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ..లావేరు మండలం తామాడ రెవెన్యూ పరిధిలోని కొండపోడు భూములను కొన్నేళ్లుగా దేశిపాలెం దళితులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. వారికి సాగు హక్కు కల్పించాలని పలుమార్లు మండల రెవెన్యూ అధికారులను కోరినా స్పందన లేదన్నారు.కలెక్టర్ జోక్యం చేసుకుని కొండపోడు భూములను సాగు చేస్తున్న దళితులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. చిట్టిబారికి వెంకటేష్, ఆదినారాయణ, ఈశ్వరమ్మ, యలగాడ అసిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హజ్ హౌస్‌ను పునఃప్రారంభించాలి

- ఉప ముఖ్యమంత్రికి కడప హజ్‌హౌస్ యాక్షన్ కమిటీ వినతి

ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

ప్రజాశక్తి- కడప అర్బన్

కడప జిల్లా చెన్నూరు మండలంలో రూ.30 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎపి హజ్ హౌస్ భవనాన్ని పునఃప్రారంభించాలని డిప్యూటీ సిఎం అంజాద్‌బాషాకు కడప హజ్ హౌస్ యాక్షన్ కమిటీ సభ్యులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హజ్ హౌస్ భవనం ప్రారంభించి నేటికీ ఐదేళ్లు కావస్తోందన్నారు. సంరక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల భవనం చుట్టూ పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయని తెలిపారు. హజ్ భవనం చుట్టూ ప్రహరీ, మెయిన్ గేటు లేనందున అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన హజ్ హౌస్‌ను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సలావుద్దీన్, డాక్టర్ గౌసేపీర్, కో-కన్వీనర్ తన్వీర్ అహ్మద్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల వద్ద పహారాకాస్తున్న పోలీసు అధికారి

దోసపాడు భూ పోరాటం ఉధృతం

- ఉద్యమకారులపై ఆక్రమణదారుడు కిరాయి గూండాలతో దాడికి యత్నం

ప్రజాశక్తి - దెందులూరు(ఏలూరు జిల్లా)

తమ భూములు తమకు ఇప్పించాలని ఆందోళన చేస్తున్న ఏలూరు జిల్లా దోసపాడు దళితులపై ఆక్రమణదారులు కిరాయి గుండాలతో దాడికి యత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. రెండు కార్లలో వచ్చిన గుండాలు ఒక్కసారిగా దళితులపైకి దూసుకొచ్చారు. దళితులు తీవ్రంగా ప్రతిఘటించారు. దెందులూరు మండలం దోసపాడులోని దళితుల భూములను భాజీప్రసాద్, ఆయన అనుచరులు అక్రమంగా ఆక్రమించి చేపల చెరువులుగా మార్చుకున్నారు. దీంతో తమ భూములు తమకు ఇప్పించాలంటూ దీర్ఘకాలంగా దళితులు పోరాటాలు చేస్తున్నారు. ఈ క్రమంలో వారంరోజులుగా పోరాటం ఉధృతం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం చెరువు వద్ద వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యాన ఆందోళనకు దిగారు. భాజీప్రసాద్ కిరాయి గూండాలతో దళితులపై దాడికి యత్నించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువురినీ చెదరగొట్టారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి.ఆనందరావు మాట్లాడుతూ.. భూములు కోల్పోయి దళితులు ఆర్థికంగా నష్టపోతుంటే ఆ భూములను అక్రమంగా అనుభవిస్తున్న వారు కిరాయి గూండాలతో దాడి చేయడం అమానుషమన్నారు. పేదల భూములు ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 25 ఏళ్లుగా భాజీ ప్రసాద్ తన రౌడీలతో, గూండాలతో బెదిరించి దళితుల భూములను లాగేసుకున్నారని తెలిపారు. ఆందోళన చేస్తున్న మహిళల పట్ల కూడా నిరంకుశంగా వ్యవహరించారని, దాడికి పాల్పడ్డారన్నారు. వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దోసపాడు కమిటీ నాయకులు, దళిత రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందులలో సిబిఐ బృందం

- మరికొందరి అనుమానితులకు నోటీసు ఇచ్చే అవకాశాలు?

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి సిబిఐ అధికారులు పులివెందులలో సోమవారం పర్యటించారు. పట్టణంలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి పరిశీలించారు. అవినాష్‌రెడ్డిని విచారించిన తర్వాత పులివెందులలో సిబిఐ అధికారులు పర్యటించడం చర్చనీయాంశంగా మారింది. మరోసారి ఎవరికి నోటీసులు ఇస్తారోనన్న ప్రచారం ఉంది. అవినాష్‌రెడ్డి విచారణలో ఏ ప్రశ్నలు అడిగారు, వాటికి ఆయన సమాధానం ఏం చెప్పారన్నది తెలియకపోవడం, సిబిఐ అధికారులు పులివెందులకు రావడంతో పట్టణంలో ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ రాష్ట్రానికి కేసు అప్పగించిన తర్వాత సిబిఐ అధికారులు వెంట వెంటనే పులివెందులకు రావడం, కేసులో ఇదివరకే అరెస్టు అయిన వారిని ఫిబ్రవరి పదిన సిబిఐ కోర్టు విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసులు ఇవ్వడం చూస్తుంటే త్వరలో ఈ కేసులోని సూత్రదారులు, పాత్రదారులు బయటకు వస్తారన్నది స్పష్టమవుతోంది.

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న కార్మికులు

'ఫేస్ యాప్'నుంచి మినహాయింపు ఇవ్వాలి

- కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'ఫేస్ యాప్' (ముఖ హాజరు) విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సోమవారం మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ (సిఐటియు అనుబంధం) యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని బారాషాహిద్ దర్గా నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేశారు. మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచలనర్సయ్య, సిఐటియు నగర, రూరల్ కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, కిన్నెరకుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఫేస్ యాప్ నుంచి మున్సిపల్ కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని, క్లాప్ వెహికల్స్ డ్రైవర్లకు బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరికీ స్మార్ట్ ఫోన్ ద్వారా ఫేస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని హాజరు వేసుకోవాలని సూచించడం దారుణమన్నారు. వాస్తవానికి మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న వారిలో అత్యధికులు నిరక్షరాస్యులు, స్మార్ట్ ఫోన్ వాడే విధానం తెలియని వారు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

5 కిలోమీటర్ల లోపు గ్యాస్ సిలిండర్ డెలివరీ ఉచితం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ డెలివరీ కోసం గ్యాస్ అధీకృత డీలర్ నుంచి వినియోగదారుని నివాసం ఐదు కిలోమీటర్ల లోపు ఉంటే ఎటువంటి అదనపు రుసుము చెల్లించనవసరం లేదని పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిఒఆర్‌టి నెంబరు 12 సిఎఫ్ అండ్ సిఎస్ డిపార్టుమెంట్ తేదీ 18.02.2019 ప్రకారం అదనపు చార్జీలు ప్రభుత్వం సూచించిన మేరకు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. ఎల్‌పిజి సిలిండర్ కోసం రవాణా ఛార్జీలను ఐదు కిలోమీటర్ల నుంచి 15 కిలోమీటర్ల వరకు అదనపు రుసుము సిలిండర్ ధరకు రూ.20, 15 కిలోమీటర్లు ఆపైన దూరం ఉంటే అదనపు చార్జీలు రూ.30 మాత్రమే చెల్లించాలన్నారు. డెలివరీ బాయ్స్ ప్రభుత్వం అనుమతించిన దానికంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తే సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు లేదా జిల్లా పౌరసరఫరాల అధికారి లేదా సేల్స్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎల్‌పిజి వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబరు 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటర్‌కు లేదా ఆయిల్ కంపెనీ టోల్ ఫ్రీ నెంబరు 1800 2333555నకు ఫిర్యాదు చేయాలని కమిషనర్ సూచించారు. ఫిర్యాదులపై సంబంధిత అధికారులు విచారణ జరిపి గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకుంటారని అరుణ్‌కుమార్ తెలిపారు.

తెలంగాణలో కుదిరిన సయోధ్య

- గవర్నర్ ప్రసంగంతోనే బడ్జెట్ సమావేశాలు
- పిటిషన్‌ను ఉపసంహరించుకున్న ఆ రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

గవర్నర్ ప్రసంగంతోనే తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో 2023-24 వార్షిక బడ్జెట్ ఆమోదం విషయంలో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. బడ్జెట్ పద్దులకు తెలంగాణ గవర్నర్ అనుమతి ఇవ్వడంలేదని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ టి.తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ పిటిషన్‌ను పరిశీలించి కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు నోటీసులిచ్చే నిబంధన ఏమిటో చెప్పాలని తెలంగాణ అడ్వకేట్ జనరల్‌ను కోరింది. ప్రభుత్వం తరుపున సీనియర్ అడ్వకేట్ దుష్యంత్ దవే వాదనలు వినిపిస్తారని ఎజి తెలిపారు. ప్రభుత్వం తరుపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే, తెలంగాణ గవర్నర్ కార్యదర్శి తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆనంద్ కుమార్ వాదనలు వినిపించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్‌కు ప్రభుత్వం నుంచి గౌరవం లభించడం లేదని ఆనంద్‌కుమార్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. తెలంగాణ మంత్రులు, ప్రజాప్రతినిధులు గవర్నర్‌ను అవమానిస్తూ ప్రకటనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడంలేదని చెప్పారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి గవర్నర్ కార్యాలయం సమాచారం అడిగినా అధికారులు స్పందించడంలేదని తెలిపారు. దుష్యంత్ దవే తన వాదనను వినిపిస్తూ.. గవర్నర్ ఏమీ రాజ్యాంగానికి అతీతులు కాబోరని, వ్యక్తిగత అభిప్రాయాలతో గవర్నర్ ఉండకూడదని అన్నారు. మంత్రిమండలి, అసెంబ్లీ తీర్మానాలకు గవర్నర్ ఆమోదం తెలపాలన్నారు. గవర్నర్‌కు హైకోర్టు నోటీసులు ఇవ్వొచ్చని, గతంలో పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇరు వాదనలు విన్న న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు నోటీసులు ఇచ్చేలా ఏ రాజ్యాంగ నిబంధనలో ఉన్నదో తెలియజేయాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేయడం సబబుకాదని పేర్కొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇరువురు కలిసి చర్చించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. దీంతో, ఇరువురు అడ్వకేట్లు సమావేశమయ్యారు. తమ పిటిషనర్లతో మాట్లాడి సయోధ్యకు వచ్చారు. గవర్నర్ ప్రసంగంతోనే బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయని, ఆ మేరకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దవే కోర్టుకు తెలిపారు. పిటిషన్ వెనక్కి తీసుకునేలా అనుమతులివ్వాలని కోరగా కోర్టు అందుకు అంగీకరిస్తూ విచారణను ముగించింది.

8న క్యాబినెట్ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఫిబ్రవరి 8న ఉదయం 11గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరుగనుంది. క్యాబినెట్‌కు సంబంధించిన నోట్‌ను అన్ని శాఖల హెచ్‌ఒడిలు ఫిబ్రవరి 6వ తేదీ సాయంత్రం 4గంటల లోగా అందజేయాలని సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జిఓ 677 రద్దు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వం పేదలు, దళితులకు ఇచ్చిన భూములను అసైన్డ్ చట్టానికి విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని అక్టోబర్ 2022న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఓ నెంబరు 677ను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటన విడుదల చేశారు. జిఓను రద్దు చేయడంతోపాటు దళితుల భూముల అమ్మకాలు, కొనుగోళ్లు రిజిస్ట్రేషన్ చేయకూడదని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం 1908 సెక్షన్ 22ఎ, 1954 చట్ట ప్రకారం కూడా ప్రభుత్వం ఇచ్చిన భూములను రిజిస్ట్రేషన్ చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం 2018లో జిఓ విడుదల చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అక్టోబరు 7న ఇచ్చిన జిఓలో షరతులతో ఇచ్చిన పట్టాలను, ఫీల్డ్ కో ఆపరేటివ్ సొసైటీ భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఎవరో కోరారనే పేరుతో జిఓ ఇవ్వడం సరైంది కాదని తెలిపారు. దీని ప్రకారం కృష్ణాజిల్లాలోని నందివాడ మండలంలో 1100 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కలెక్టర్ అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. దీనివల్ల దళితుల భూములను భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లయిందని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన భూములను తిరిగి దళితులకు ఇవ్వాలని 9/77 చట్టాన్ని అమలు చేయాలని పెద్దఎత్తున పోరాటాలు జరుగుతున్నాయని వివరించారు. 2022లో ఇచ్చిన జిఓ 677 ప్రకారం 9/77 చట్టాన్ని తుంగలో తొక్కారని పేర్కొన్నారు. కొంతమంది భూస్వాములకు, అధికారపార్టీ అనుయాయులకు భూములు కట్టబెట్టేందుకే ఈ జిఓ తీసుకొచ్చారని పేర్కొన్నారు. తక్షణమే 2022లో ఇచ్చిన జిఓ 677ను రద్దు చేసి 9/77 చట్టాన్ని అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

LAURUS Labs

Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corp.Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and nine months ended December 31, 2022 which are prepared in compliance with Indian Accounting Standards.

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Nine months ended		Year ended
		31-Dec-22	30-Sep-22	31-Dec-21	31-Dec-22	31-Dec-21	31-Mar-22
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	1,544.82	1,575.89	1,028.76	4,659.65	3,510.74	4,935.57
2	Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items)	277.85	328.07	203.50	961.80	782.14	1,083.85
3	Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items)	277.85	328.07	203.50	961.80	782.14	1,083.85
4	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items)	202.54	233.39	154.95	688.16	600.51	832.23
5	Total Comprehensive Income for the period	202.43	228.78	154.02	682.44	597.72	833.26
6	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) attributable to:						
	i) Equity holders of the Company	203.04	232.81	153.73	687.13	597.02	827.52
	ii) Non-controlling interests	(0.50)	0.58	1.22	1.03	3.49	4.71
7	Total Comprehensive Income for the period attributable to:						
	i) Equity holders of the Company	202.93	228.20	152.80	681.41	594.23	828.55
	ii) Non-controlling interests	(0.50)	0.58	1.22	1.03	3.49	4.71
8	Equity Share Capital	107.73	107.47	107.47	107.73	107.47	107.47
9	Reserves (Excluding Revaluation Reserve) and Non-controlling interests as shown in the Audited Balance Sheet						3,243.72
10	Earnings Per Share (of ₹ 2/- each)						
	1. Basic : ₹ *	3.78	4.33	2.87	12.79	11.13	15.42
	2. Diluted : ₹ *	3.76	4.32	2.85	12.74	11.07	15.35

* Not annualised for quarter and nine months ended.

Notes :

1. Additional information on Unaudited standalone financial results for the quarter and nine months ended December 31, 2022

(₹ in Crores)

SL. No.	Particulars	Quarter ended			Nine months ended		Year ended
		31-Dec-22	30-Sep-22	31-Dec-21	31-Dec-22	31-Dec-21	31-Mar-22
		(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
1	Total revenue from operations	1,500.70	1,498.16	932.58	4,494.11	3,329.38	4,707.04
2	Profit before tax	270.34	316.68	141.95	914.63	690.44	975.41
3	Profit after tax	199.05	227.44	109.16	658.10	528.87	750.09
4	Total Comprehensive Income for the period	198.91	227.28	108.83	657.65	527.88	750.89

2. The above is an extract of the detailed format of Quarterly/Nine months ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Nine months ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com

3. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on January 30, 2023.

By order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : January 30, 2023

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer

ప్రజల జీవనోపాధిపై దాడులకు వ్యతిరేకంగా

ఫిబ్రవరి 22నుంచి 28 వరకు దేశవ్యాపిత నిరసనలు

- త్రిపురలో ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలి
- అదానీ అక్రమాలపై సుప్రీం పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపించాలి
- సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ ప్రకటన

కోల్‌కతా : నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతుండడంతో ప్రజల జీవనోపాధిపై నిరంతరం దాడులు కొనసాగుతున్నాయని, వీటికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 22 నుండి 28 వరకు వారం రోజుల పాటు దేశవ్యాపితంగా నిరసనలు చేపట్టాలని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ తన పార్టీ శ్రేణులకు సోమవారం పిలుపునిచ్చింది. త్రిపురలో ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరగాలంటే అక్కడ ప్రజాతంత్ర హక్కులను వెంటనే పునరుద్ధరించాలని అది పునరుద్ఘాటించింది. ఈ నెల 28, 29 తేదీల్లో కోల్‌కతాలో సమావేశమైన పార్టీ కేంద్ర కమిటీ పలు అంశాలపై కూలంకషంగా చర్చించింది. సమావేశం ముగిసిన అనంతరం సోమవారం నాడిక్కడ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.

ముదురుతున్న మతోన్మాద పోకడలు

మతోన్మాద పోకడలకు మరింత పదును పెట్టేందుకు హిందూత్వ శక్తులు అనేక మార్గాల్లో తమ యత్నాలను ఉధృతం చేస్తున్నాయి.. తమ రాష్ట్రాల్లో ఉమ్మడి పౌర స్మృతి అమలుతో ముందుకు సాగుతామని బిజెపి పాలిత రాష్ట్రాలు ఇప్పటికే ప్రకటించాయి. దీని వెనుకనే ముస్లిం పర్సనల్ లాను రద్దు చేయాలంటూ గావు కేకలు పెడుతున్నాయి.. ఇప్పటికే లవ్ జిహాద్ లేదా గో సంరక్షణ పేరుతో ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటూ బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తెచ్చాయి.. స్వచ్ఛందంగా మత మార్పిడి, మతాంతర వివాహాలను నిషేధిస్తూ అందులో షరతులు పెట్టారు.. విద్యా సంస్థల్లో ముస్లిం విద్యార్థులపై ప్రమాదకరమైన రీతిలో విద్వేష ప్రచారాన్ని ఉధృతం చేస్తున్న వార్తలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి.

ముస్లిం మైనారిటీల మౌలిక రాజ్యాంగ హామీలను తిరస్కరిస్తూ అభ్యంతరకరమైన రీతిలో మతోన్మాద దృక్పథాన్ని ఉత్తరప్రదేశ్ బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తోంది. ఇటీవలే, ఉత్తరప్రదేశ్‌లోని బరేలి జిల్లాలో ప్రఖ్యాతి చెందిన ఉర్దూ ప్రార్థనా గీతాన్ని పాడుతున్న పిల్లలను ఆ స్కూలు ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు.

చత్తీస్‌ఘడ్‌లోని ఉత్తర బస్తర్ జిల్లాలో క్రైస్తవులపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. బలవంతంగా మత మార్పిడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఈ దాడులకు తెగబడుతున్నారు. బలవంతంగా మత మార్పిడి జరిగిన కేసు ఒక్కటి కూడా లేదని పరిశీలనలో తేలింది. . క్రైస్తవ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకుని, దాడులకు పాల్పడాలన్న ఎజెండాను వారు ఇక్కడ అనుసరించారని, అలాగే ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిల ప్రాపకంలో బజరంగ్ దళ్ చేపట్టిన 'ఘర్ వాపసి'ని ఆమోదించేలా వారిపై ఒత్తిడి తీసుకువచ్చారని స్పష్టమవుతోంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలపై హింసతో నేరపూరిత దాడులు జరిగాయి.

అంతర్జాతీయ టోర్నమెంట్‌ల్లో పతకాలు గెలుచుకున్న మహిళా రెజ్లర్లపై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వార్తలొచ్చాయి.. అటు ప్రభుత్వం లేదా ఇటు పార్టీ ఎవరూ ఆయనపై ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు.

బిల్కిస్ బానో కేసులో దోషుల యావజ్జీవ శిక్షను తగ్గించిన వెంటనే 2014 జూన్‌లో పూణెలో మొహిసిన్ షేక్ కేసులో అల్లర్లతో ప్రమేయమున్నట్లు భావిస్తున్న 21మందిని నిర్దోషులుగా విడిచిపెట్టారు. హిందూత్వ శక్తులు ఈ చర్యను స్వాగతించాయి. దీన్ని సవాలు చేస్తూ పై కోర్టులో పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం ఇంతవరకు పిటిషన్ దాఖలు చేయలేదు.

న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే యత్నాలు

తమకు అనుకూలంగా వ్యవహరించే న్యాయ వ్యవస్థ వుండాలని కోరుకుంటున్న ప్రభుత్వం, సుప్రీం కోర్టు, హైకోర్టు కొలీజియంలు సిఫార్సు చేసిన వివిధ పేర్లకు ఆమోద ముద్ర వేయడంలో జాప్యం చేయడం లేదా తిరస్కరించడం ద్వారా హైకోర్టులు, సుప్రీం కోర్టుకు న్యాయమూర్తుల నియామకాల్లో జోక్యం చేసుకుంటోంది.

అత్యున్నత న్యాయ స్థానం ప్రభుత్వానికి అణగిమణగి ఉండేలా చూడాలని మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాజ్యాంగ ప్రసాదించిన న్యాయ వ్యవస్థ స్వతంత్రతను హరించడమంటే అది నిరంకుశ ప్రభుత్వ పూర్తి ఆధిపత్యం కిందికి పోవడమే.

గవర్నర్ల పాత్ర

సమాఖ్యవ్యవస్థపై దాడిని ఉధృతం చేసేలా, బిజెపి యేతర పాలిత రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు తమ రాజ్యాంగ పదవిని దారుణంగా ఉల్లంఘిస్తూ, అధికార పార్టీ రాజకీయ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. కేరళ, తెలంగాణా, మహారాష్ట్ర, ఇప్పుడు తమిళనాడు గవర్నర్లు, ఢిల్లీ లక్షద్వీప్, అండమాన్, పుదుచ్చేరి ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు వారి రాజ్యాంగ పదవులను ఘోరంగా దుర్వినియోగం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగ పాత్రను దెబ్బ తీయడానికి, ఫెడరల్ వ్యతిరేక ధోరణిని కొట్టిపారేయడానికి, అధికారాల కేంద్రీకరణకు మొగ్గు చూపడానికి గవర్నర్ కార్యాలయాన్ని ఒక పావుగా వాడుకుంటున్నారు.

త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు

భయోత్పాత రాజకీయాలకు, హింసకు పాల్పడుతూ, ప్రజాస్వామ్యాన్ని, చట్టబద్ధ పాలనను హరిస్తున్న బిజెపి రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారం నుండి తొలగించేందుకు గాను త్రిపురలో అన్ని లౌకికవాద ప్రజాస్వామిక శక్తుల సహకారాన్ని సిపిఎం కోరుతోంది.

భయానక, భీతావహ వాతావరణాన్ని సృష్టించడం ద్వారా స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరిగే పరిస్థితి లేకుండా చేయడమే లక్ష్యంగా హింసను ప్రేరేపిస్తోంది. పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎన్నికల కమిషన్ తక్షణమే తగు చర్యలు చేపట్టాల్సి వుంది. త్రిపురలో స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరిగేలా చూసేందుకు ఎన్నికల సంఘం క్రియాశీల జోక్యం అవశ్యం.

1. త్రిపురలో ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరగాలంటే ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించడమనేది ఒక ముందస్తు షరతుగా ఉండాలి. ఇందుకోసం లౌకికవాద, ప్రజాస్వామిక శక్తులకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించాలి

2. పెరుగుతున్న నిరుద్యోగం, దారిద్ర్యం, అసమానతలతో ప్రజల జీవనోపాధులపై దాడులు కొనసాగడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి చివరి వారంలో అంటే 22 వతేదీ నుండి 28 వరకు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలి.

2023-24 కేంద్ర బడ్జెట్‌లో లేవనెత్తే అంశాలతో పాటూ, ఈ నిరసన కార్యాచరణ ప్రచారాలు ఈ క్రింది డిమాండ్లను ప్రస్తావించాలి.

- ఉపాధి అవకాశాలను సృష్టించే మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలి.
- 5కిలోల ఉచిత ఆహార ధాన్యాలతో పాటూ 5కిలోల సబ్సిడీ ఆహార ధాన్యాలను పునరుద్ధరించాలి.
- అధిక వేతనాలతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అపారంగా కేటాయింపులు పెంచాలి.
- సంపద, వారసత్వ పన్నులను విధించాలి
- సంపన్నులకు పన్ను రాయితీలను ఉపసంహరించాలి. అతి సంపన్నులపై పన్ను విధించాలి.
- ఆహారం, మందులతో సహా నిత్యావసర వస్తువులపై జిఎస్‌టిని ఉపసంహరించాలి.

3.ఏప్రిల్ 5న పార్లమెంట్‌కు ర్యాలీని నిర్వహించాలన్న మజ్దూర్-కిసాన్ పిలుపునకు సిపిఎం తన పూర్తి మద్దతును ప్రకటించింది.

మార్చినెలలో దేశవ్యాప్తంగా ఈ క్రింది అంశాలపై సిపిఎం రాజకీయ ప్రచారాన్ని, ఆందోళనలను నిర్వహించాలి.

(ఎ) ఫెడరలిజంపై దాడులకు తోడు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల పట్ల ముఖ్యంగా బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల బిజెపి అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలి. ఫెడరల్ స్వరూపాన్ని నాశనం చేసి, దాని స్థానంలో కేంద్రీకృత రాజ్య వ్యవస్థను రుద్దేందుకు చేస్తున్న యత్నాలను తిప్పికొట్టాలి.

(బి) న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు నిరసిస్తూ ప్రచారోద్యమం చేపట్టాలి. అత్యున్నత న్యాయస్థానం స్వతంత్రతను హరించి, తనకు తాబేదారుగా మార్చుకోవాలని మోడీ ప్రభుత్వం చేస్తున్న యత్నాలను తిప్పికొట్టేందుకు ప్రజాతంత్ర శక్తులన్నిటినీ సమీకరించాలి.

(సి) ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరిగేలా చూసేందుకు, అందరికీ సమాన పాత్ర కల్పించేలా ఎన్నికల సంస్కరణలు తీసుకురావాలి. సిపిఎం 23వ మహాసభ తన రాజకీయ తీర్మానంలో ప్రధానంగా నొక్కి చెప్పిన ఎన్నికల సంస్కరణలను వెంటనే ప్రవేశపెట్టాలి.

(డి) పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా, అక్కడి మితవాద ఇజ్రాయిల్ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన అణచివేత విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించాలి.

ఆర్థిక వ్యవస్థను వెంటాడుతున్న మాంద్యం

మాంద్యం ధోరణులు ఉధృతమవుతుండడంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం మరింత తీవ్రతరం కావడంతో స్తబ్దత అలానే కొనసాగుతోంది. ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందని ప్రభుత్వం ఎంతగా ఊదరగొడుతున్నప్పటికీ భారతదేశ ఉత్పాదక సామర్ధ్యాలను పెంచేలా పెట్టుబడులు పెరగడం లేదు. అంటే ఉపాధి కల్పన స్తబ్దుగా వుందని అర్థమవుతోంది. క్షీణించకపోయినా మరింతగా దారిద్ర్యం, ఇబ్బందులు పెరగడానికి దోహదపడుతోంది.

విపరీతంగా పెరుగుతున్న అసమానతలు

40శాతానికి పైగా ప్రజల సంపదంతా కేవలం ఒక్క శాతం మంది దగ్గర పోగు పడిందని 'సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ : ది ఇండియా సప్లిమెంట్' శీర్షికతో విడుదల చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. దేశంలో 10మంది సుసంపన్నుల మొత్తం సంపద 2022లో రూ.27.52 లక్షల కోట్లు వుంది. 2021తో పోలిస్తే ఇది 32.8శాతం ఎక్కువ. కిందిస్థాయిలోని 50శాతం మంది జనాభా వద్ద కేవలం 3శాతం సంపద మాత్రమే వుంది.

2020లో మొత్తం శత కోటీశ్వరుల సంఖ్య 102గా వుండగా, 2022లో ఈ సంఖ్య 166కి పెరిగింది. దీనికి పూర్తి విరుద్ధంగా దాదాపు 23కోట్ల మంది ప్రజలు దారిద్ర్యంలో మగ్గుతున్నారు. ఈ సంఖ్య ప్రపంచంలోనే అత్యధికం. భారతదేశంలోని తిరోగమన పన్నుల వ్యవస్థను ప్రస్తావిస్తూ, అత్యంత సంపన్నులైన 10శాతం మందితో పోలిస్తే దిగువన ఉన్న 50శాతం మంది జనాభా పరోక్ష పన్నుల రూపేణా చెల్లిస్తున్న మొత్తం ఆరు రెట్లు అధికంగా ఉన్నట్లు ఆ నివేదిక పేర్కొంది. ఆహారం, ఆహారేతర నిత్యావసరాల నుండి వసూలు చేసిన మొత్తం పన్నుల్లో దిగువ 50శాతం మంది 64.3శాతం చెల్లిస్తున్నారు.

మోడీ ప్రభుత్వం సంపన్నులకు ఇస్తూ వస్తున్న పన్ను రాయితీలను సవరించాల్సిన సమయం ఆసన్నమైంది. సంపద పన్ను, వారసత్వపు పన్నులను ప్రవేశపెట్టాలి. అన్ని నిత్యావసరాలపైన ముఖ్యంగా ఆహార ఉత్పత్తులపై జిఎస్‌టిని రద్దు చేయాలి.

అదానీ షేర్ల కుంభకోణం

అదానీ గ్రూప్ అక్రమాలను బట్టబయలు చేస్తూ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి. ఈ విచారణను సుప్రీం కోర్టు రోజువారీ ప్రాతిపదికన పర్యవేక్షించాలి. విచారణ పూర్తయి, వాస్తవాలు వెల్లడయ్యేవరకు భారతదేశ, ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడాలి. ఎల్‌ఐసికి చెందిన దాదాపు రూ.80వేల కోట్లు అదానీ కంపెనీల్లో పెట్టుబడులుగా పెట్టారు. అదానీ గ్రూపు జాతీయ బ్యాంకుల నుండి తీసుకున్న మొత్తం రుణాల్లో దాదాపు 40శాతం ఎస్‌బిఐ ద్వారా తీసుకున్నవే. కోట్లాదిమంది భారతీయులు తమ భవిష్యత్ భద్రత కోసం ఎల్‌ఐసి, ఎస్‌బిఐల్లో దాచుకున్నారు. హిండెన్‌బర్గ్ నివేదిక వెలుగు చూసినప్పటి నుండి స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపుల పెట్టుబడుల సమీకరణ ఏకంగా 5వేల కోట్ల డాలర్లకు పైగానే పడిపోయినందున, ఈ ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రజల జీవితకాలపు పొదుపు మొత్తాలు నాశనమయ్యే స్థితికి ఇది దారి తీయరాదు.

సిపిఎం ఇతర లౌకిక ప్రతిపక్ష పార్టీలతో సమన్వయం చేసుకుని రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అదానీ వ్యవహారాన్ని లేవనెత్తనుంది.

ఎలక్టోరల్ బాండ్ల పిటిషన్లపై నేడు నిర్ణయం

న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్ల పథకం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను రాజ్యాంగ ధర్మాసనానికి రిఫర్ చేయాలా.. వద్దా.. అనే విషయంపై సుప్రీంకోర్టు మంగళవారం నిర్ణయం తీసుకోనుంది. ఎన్నికలకు కొన్ని రోజుల ముందు రాజకీయ పార్టీలకు గుర్తింపు లేని విరాళాలకు ఈ పథకం తలుపులు తెరిచిందని ఆరోపిస్తూ ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. 2015 నుంచి ఈ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఆర్థిక చట్టాలను సవరించి ఈ ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని తీసుకుని వచ్చారని, ఈ పథకంతో గుర్తింపు లేని విరాళాలను చట్టబద్ధం చేశారని, విరాళాలకు ఉన్న పరిమితులను తొలగించారని పిటీషనర్లు ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ప్రధానమైన స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ఆలోచనను ఈ ఎలక్టోరల్ బాండ్ పథకం ప్రభావితం చేసిందని పిటీషనర్లు విమర్శిస్తున్నారు.

సుప్రీంకోర్టుకు స్వలింగ వివాహాల పిటీషన్లు

న్యూఢిల్లీ : స్వలింగ వివాహాలను గుర్తించాలని దాఖలైన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు సోమవారం సుప్రీంకోర్టుకు పంపింది. స్వలింగ వివాహాలపై వివిధ హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు అన్నింటినీ తనకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొన విషయాన్ని న్యాయవాది తెలియజేయడంతో హైకోర్టు ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సుబ్రమణ్యంతో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషన్లను సుప్రీంకోర్టుకు తరలించాలని తమ రిజిస్ట్రీని ఆదేశించింది. స్వలింగ వివాహాలపై దాఖలైన పిటీషన్లను తమకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ఈ నెల 6న స్పష్టం చేసింది. స్వలింగ వివాహాలను గుర్తించాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో ఇప్పటి వరకూ ఎనిమిది పిటీషన్లు దాఖలయ్యాయి.

33 స్థానాల నుంచి ఇమ్రాన్ ఖాన్ పోటీ

లాహోర్ : పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో జరగబోయే జాతీయ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆయన ఒక్కరే 33 స్థానాల నుంచి పోటీ చేయనున్నారు. పాకిస్థాన్ తెహ్రీక్ - ఇ- ఇన్సాఫ్ (పీటీఐ) కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ వైస్ ఛైర్మన్ షా మహ్మద్ ఖురేషీ వెల్లడించారు. ఉప ఎన్నికలు జరిగే మొత్తం 33 పార్లమెంటరీ స్థానాలన్నింటి నుంచి పిటిఐ తరపున ఇమ్రాన్ ఖాన్ ఒక్కరే పోటీ చేయనున్నట్లు ఖురేషీ తెలిపారు. ముందస్తు ఎన్నికల విషయంలో అధికార పార్టీపై మరింత ఒత్తిడి పెంచేందుకే పీటీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ స్థానాలకు మార్చి 16న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు పాకిస్థాన్ ఎన్నికల సంఘం గత శుక్రవారం వెల్లడించింది. గతేడాది ఏప్రిల్‌లో జరిగిన అవిశ్వాస పరీక్షలో ఓటమి తర్వాత నేషనల్ అసెంబ్లీ సభ్యులు రాజీనామా చేయాలని పీటీఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ తమ పార్టీ ఎంపీలకు సూచించారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉధృత పోరు

- ఆగస్టు 9న రాష్ట్రాల్లో మహా ధర్నా
- 2023 పోరాటాల సంవత్సరం
- ఏడాది చివరిలో సార్వత్రిక సమ్మె
- జాతీయ కన్వెన్షన్‌లో కార్మిక సంఘాల నేతలు పిలుపు

జాతీయ కన్వెన్షన్‌లో మాట్లాడుతున్న తపన్‌సేన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తీవ్ర స్థాయిలో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలను ఉధృతం చేసేందుకు కేంద్ర కార్మిక సంఘాలు సిద్ధమయ్యాయి. కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించేందుకు సర్వశక్తులూ ఒడ్డాలని నిర్ణయించాయి. సార్వత్రిక ఎన్నికలకు ఏడాది మాత్రమే సమయం ఉన్నందున 2023 పోరాటాల సంవత్సరంగా మారనుందని స్పష్టం చేశాయి. లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. ప్రభుత్వ రంగ సంస్థల విక్రయాలను నిలిపివేయాలనీ, కార్మికులకు హాని కలిగించే విధానాలను ఉపసంహరించుకోవాలనీ, ఉద్యోగ స్థిరత్వాన్ని నిర్ధారించాలనీ, సార్వత్రిక పెన్షన్‌ను కోరుతూ ఆందోళనలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నాయి. సోమవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్ అనెక్స్‌లో సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, ఎఐయుటియుసి, సేవా, టియుసిసి, ఎఐసిసిటియు, ఎల్‌పిఎఫ్, యుటియుసి ఆధ్వర్యాన జాతీయ సదస్సు జరిగింది. మహాత్మాగాంధీకి ఘన నివాళులర్పించడంతో కన్వెన్షన్ ప్రారంభమైంది. ఆగస్టు 9న క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో మహాపడావ్‌ను కార్మిక సంఘాలు నిర్వహించనున్నాయని కన్వెన్షన్ ప్రకటించింది. మహా ధర్నాకు ముందు జిల్లా, పంచాయతీ స్థాయిల్లో సమావేశాలు, జాతాలు, పాదయాత్రలు నిర్వహించనున్నారు. ఏడాది చివరిలో జాతీయ సమ్మె కూడా నిర్వహించనున్నారు.

ఈ సదస్సుకు కె. హేమలత (సిఐటియు), బినయ్ విశ్వం (ఎఐటియుసి), అమిత్ యాదవ్ (ఐఎన్‌టియుసి), రాజా శ్రీధర్ (హెచ్‌ఎంఎస్), ఆర్.పరాశర్ (ఎఐయుటియుసి), జిఆర్ శివశంకర్ (టియుసిసి), లతా బెన్ (సేవా), కెకె బోరా (ఎఐసిసిటియు), రషీద్ ఖాన్ (ఎల్‌పిఎఫ్), శత్రుజిత్ సింగ్ (యుటియుసి) పది మంది సభ్యులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. అన్ని సెక్టోరల్ నేషనల్ ఫెడరేషన్‌ల నాయకులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఆర్థిక వ్యవస్థలోని అసంఘటిత, వ్యవస్థీకృత, స్వయం ఉపాధి, మొదలైన అన్ని రంగాలకు చెందినవారు పాల్గొన్నారు. జాతీయ ఐక్యత, సామరస్య జీవనాన్ని కాపాడేందుకు కార్మికులు పోరాడాలనీ, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ విధానాలను ఓడించేందుకు సర్వశక్తులు ఒడ్డాలనీ సదస్సు తీర్మానించింది. రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆమోదించడానికి రాష్ట్ర, జిల్లా, సెక్టోరల్ స్థాయి సమావేశాలను నిర్వహించడం ప్రారంభించి, ఆగస్టు 9న క్విట్ ఇండియా రోజున రాష్ట్రాల్లో మహాపడావ్‌గా ముగుస్తుందని డిక్లరేషన్‌ను కన్వెన్షన్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అదానీ కంపెనీల మోసాలపై దర్యాప్తు చేయాలి : తపన్ సేన్

సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వ, కార్మిక, ప్రజా, జాతీయ వ్యతిరేక విధానాలను బహిర్గతం చేయడానికి ఏడాది పొడవునా ఆందోళనలు చేయనున్నట్టు తెలిపారు. పిఎస్‌యుల ప్రయివేటీకరణ విధానాలు, జాతీయ వనరులు, ఆస్తులను దేశ, విదేశీ కార్పొరేట్‌లకు విక్రయించడం, దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఫైనాన్స్ క్యాపిటల్‌కు లొంగదీసుకోవడానికి వ్యతిరేకంగా, దేశ స్వావలంబన, సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యం పరిరక్షణ కోసం పోరాడాలనే నొక్కిచెప్పారు. ఆశ్రిత పెట్టుబడిదారులు (క్రోనీ క్యాపిటలిస్టు)లను రక్షించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. హిండెన్‌బర్గ్ పరిశోధన నివేదికలో పేర్కొన్న అదానీ కంపెనీల మోసాలపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ విధానాలపై వ్యతిరేక స్వరాన్ని అణచివేయడానికి అన్ని అప్రజాస్వామిక చర్యలకు పూనుకోవడంతో సమాజంలోని లౌకిక ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్, ఐఎన్‌టియుసి జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ సింగ్, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి హర్భజన్ సింగ్, ఎఐయుటియుసి వర్కింగ్ కమిటీ రాజిందర్ సింగ్, టియుసిసి అధ్యక్షురాలు కె ఇందు ప్రకాష్ మీనన్, సేవా జాతీయ కార్యదర్శి సోనియా జార్జ్, ఎఐసిసిటియు ప్రధాన కార్యదర్శి రాజీవ్ దిమ్రీ, ఎల్‌పిఎఫ్ ప్రధాన కార్యదర్శి షణ్ముగం, యుటియుసి ప్రధాన కార్యదర్శి అశోక్ ఘోష్ తదితరులు మాట్లాడారు.

ఎన్నికలు నిర్వహించాల్సిందే

సర్వేలో పెరూవియన్ల మనోగతం

పోలీసుల దాడితో ఘటనాస్థలిలో పడిపోయిన వ్యక్తికి వైద్యసేవలు అందించే ప్రయత్నం చేస్తున్న వాలంటీర్లు

లిమా : పెరూలో మెజారిటీ ప్రజలు ఈ ఏడాది ఎన్నికలు జరపాలని కోరుకుంటున్నట్లు తాజాగా ఓ సర్వే తెలిపింది. గతేడాది పెరూ అధ్యక్షుడిగా ఉన్న పెడ్రో కాస్టిలోనూ అక్రమంగా తొలగించడంతో, ఆ దేశ అధ్యక్షురాలుగా డినా బొలూర్టే బాధ్యతల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి డినా బొలూర్టే రాజీనామా చేయాలంటూ దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం రాత్రి లిమాలో ప్రదర్శనకారులపై పోలీసులు జరిపిన హింసాకాండలో ఓ వ్యక్తి మరణించాడు. ఇప్పటివరకు నిరసన ప్రదర్శనల్లో సైన్యం, పోలీసుల అణచివేత వల్ల మరణించిన వారి సంఖ్య 65కు చేరగా, 57 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. అయినప్పటికీ, ప్రజాందోళనలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. లా రిపబ్లికా అనే వార్తాపత్రిక కోసం నిర్వహించిన సర్వే వివరాలను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెరూవియన్ స్టడీస్ (ఐఇపి) ఆదివారం వెల్లడించింది.

తాజాసర్వేలో 73 శాతం జనాభా ఈ ఏడాది ఎన్నికల నిర్వహణకు అనుకూలంగా ఉన్నారు. 75 శాతం పెరూవియన్లు అధ్యక్షురాలు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తుండగా, 74 శాతం మంది ప్రస్తుత కాంగ్రెస్‌ను రద్దు చేయాలని కోరుకుంటున్నారు. పెరూ ప్రధాని అల్బెర్టో ఒటారోలా పనితీరుకు సంబంధించిన సర్వేలో.. 71 శాతం మంది ఆయన పనితీరును వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడైంది. పార్లమెంటు కొనసాగడాన్ని జనాభాలో 89 శాతం మంది తిరస్కరించారు. ఈ సంఖ్య కొద్దిరోజుల్లోనే ఒక శాతం పెరిగింది. 76 శాతం మంది పౌరులు కాంగ్రెస్ అధ్యక్షుడు జోస్ విలియమ్స్ పనితీరును వ్యతిరేకిస్తున్నారు. ఈ శాతం మునుపటి సర్వేతో పోలిస్తే 4 పాయింట్లు పెరిగింది. కేవలం 14 శాతం మందే ఆయన పనితీరును ఆమోదించారు.

నల్లజాతీయుడి హత్యకు నిరసనగా

అమెరికాలో ఆందోళనల వెల్లువ

వాషింగ్టన్ : నల్లజాతీయుడిని దారుణంగా హత్య చేసిన పోలీసుల దుశ్చర్యపై అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హత్యకు గురైన టైరోన్ నికోలస్ న్యాయం జరగాలని డిమాండ్‌తో ప్రజలు భారీ సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. రాజధాని వాషింగ్టన్‌తో పాటు మెంఫిస్, న్యూయార్క్, శాక్రమెంటో, లాస్ ఏంజిల్స్, అట్లాంటా, ఫిలడెల్ఫియా, సీటెల్ వంటి నగరాల్లో భారీ నిరసనలు జరిగాయి. నికోలస్‌కు న్యాయం చేయాలనే డిమాండ్‌తో పాటు, పోలీసులు ఇలాంటి దారుణ చర్యలకు ఇకనైనా ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. వాషింగ్టన్‌లో వైట్ హౌస్ ముందుతో పాటు వివిధ రోడ్లపై ప్రజలు నిరసనలు నిర్వహించారు. న్యూయార్క్‌లో జరిగిన నిరసనల్లో నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ మాట్లాడుతూ నికోలస్ హత్యను క్రూరమైనది గానూ, అసహ్యకరమైనది గానూ విమర్శించారు. టేనస్సీ రాష్ట్రంలో మెంఫిస్ నగరంలో పోలీసు అధికారుల చేతుల్లో దారుణంగా దాడికి గురైన ఆఫ్రికన్-అమెరికన్ నికోలస్ మూడో రోజుల తరువాత ఈ నెల 9న మరణించాడు. కొన్ని రోజుల తరువాత నికోలస్‌ను పోలీసులు నేలపై పడవేసి, లాఠీలతో కొడుతూ, గుద్దుతూ, తన్నుతూ ఉన్న దృశ్యాలు వీడియోలో ఉన్నాయి.

నేడు రాష్ట్రపతి ప్రసంగం, రేపు బడ్జెట్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో లోక్‌సభ, రాజ్యసభల ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడనున్నారు. మంగళవారం నాడు ఆర్థిక సర్వేను కూడా ఉభయ సభల్లో ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. గురువారం నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. బడ్జెట్ సెషన్ మొదటి భాగం ఫిబ్రవరి 13న ముగుస్తుంది. డిపార్ట్‌మెంట్ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు గ్రాంట్స్ కోసం డిమాండ్‌లను పరిశీలించడానికి, మంత్రిత్వ శాఖలకు సంబంధించిన నివేదికలను రూపొందించడానికి ఫిబ్రవరి 14 నుండి మార్చి 12 వరకు దీనికి విరామం ఉంటుంది. బడ్జెట్ సెషన్ రెండో భాగం కోసం పార్లమెంట్ మార్చి 13న తిరిగి సమావేశమవుతుంది. బడ్జెట్ పత్రాలను పరిశీలించడానికి నెల రోజుల విరామంతో ఏప్రిల్ 6 వరకు కొనసాగుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాలని బిఆర్‌ఎస్ ఇప్పటికే నిర్ణయించింది.

బహిరంగ సభకు హాజరైన ప్రజలు

విశాఖ ఉక్కు జోలికొస్తే.. ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని వామపక్ష పార్టీలు సిఎం వైఎస్ జగన్‌ను ఇటీవలే కోరాయని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ఇన్నాళ్ల పోరాటంలో మోడీ ఒక్క అడుగూ వెనక్కి వెళ్లలేదని, దేశంలోని వామపక్ష ఎంపీలు, రాష్ట్రంలోని వైసిపి, టిడిపి ఎంపీలంతా కలిస్తే 52 మంది అవుతారని, ప్రధాని ఆఫీసు ముందు నిరసన తెలిపితే స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆగే అవకాశముందని తెలిపారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ 'స్టీల్‌ప్లాంట్‌ను అమ్మం' అని కేంద్రం దిగివచ్చినంతవరకూ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. రూ.లక్షల కోట్ల విలువైన 22 వేల ఎకరాల స్టీల్‌ప్లాంట్ ల్యాండ్ బ్యాంక్‌ను పోస్కో, ఆదానీకి కట్టబెట్టే కుట్రలను 'ఎవ్వడురా అమ్మేది..ఎవ్వడురా కొనేది' నినాదంతో కార్మికులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి బాగుందని ఓ కేంద్ర మంత్రి ఇటీవలే చెప్పాడని, కార్మిక కృషివల్లే ఇది సాధ్యపడిన విషయం మోడీకి తెలియదా ? అని ప్రశ్నించారు. స్టీల్‌ను రక్షించుకోవడానికి తమ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీలు పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి ఎంపీలు కూడా ఇలా చేసి పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేస్తే మోడీ ఎందుకు దిగిరాడని ప్రశ్నించారు. ఈ బహిరంగ సభలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కో - కన్వీనర్ జె.అయోధ్యరాం, 13 రాజకీయ పార్టీల నేతలు ప్రసంగించారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు వైవి.సుబ్బారెడ్డి, మాజీ సిబిఐ జెడి వివి.లక్ష్మీనారాయణ, విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు సహా పలు పార్టీలకు చెందిన కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సంక్షేమం ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చవుతుందని తెలిపారు. తక్షణ సహాయం కింద రూ.లక్ష చెక్కు అందజేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మరో రూ.16 లక్షలు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ముందస్తు నోటీసులు

సిఎం వినుకొండ పర్యటన సందర్భంగా సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులకు పోలీసులు ముందస్తు నోటీసులు (149 సిఆర్‌పిసి)ను సోమవారం తెల్లవారుజాము నుంచే అందజేశారు. సిఎం సభ వద్దకు రావద్దని, ఇంట్లోని ఉండాలని, నిరసనలు తెలియజేయవద్దని, ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వరాదని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న వారిలో సిపిఎం పల్నాడు జిల్లా నాయకులు కె హనుమందరెడ్డికి, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, రైతు సంఘం నాయకులు రాములు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు నర్రా కిషోర్ తదితరులు ఉన్నారు. నోటీసులు ఇవ్వడం దారుణమని వారు పేర్కొన్నారు.

మీకోసం

తరిగిన ఉల్లిపాయ ముక్కల్లో కొంచెం టూత్‌పేస్ట్ వేసి నీళ్లు పోసి బాగా గిలక్కొట్టాలి. 15 నిమిషాల తరువాత ఈ ద్రావణాన్ని వడబోసి గ్యాస్‌స్టౌ, స్టీలు పంపులు తోమితే బాగా శుభ్రపడతాయి.

జీవన సౌరభం

నిర్లక్ష్యం చేయడం వల్ల కోల్పోయిన అవకాశం జీవితకాలం వేచి ఉన్నా దక్కకపోవచ్చు.

పరిశుభ్రత -ఆరోగ్యం



పరిశుభ్రత ముఖ్యము
పాటిస్తే లాభము
ఆరోగ్యం పదిలము
లేకుంటే శిథిలము

పరిసరాల శుభ్రత
మనందరీ బాధ్యత
వద్దు ఉదాసీనత
ముద్దు పరిశుభ్రత

తక్షణమే పూనుము
శ్రమదానం చేయుము
రోగాలిక మాయము
ఆరోగ్యం సొంతము

పెంచుము పచ్చదనము
పంచుము చక్కదనము
ఎంచుము జన క్షేమము
కొంచెము యత్నించుము

ఆరోగ్యం భాగ్యము
పరిశుద్ధత సూత్రము
ఇక నడుంబిగించుము
స్వచ్ఛభారత్ కోరుము

-గద్వాల సోమన్న
99664 14580



దేని నీడ ఏది?

చిన్నారులూ, ఇక్కడ మిమ్మీ రకరకాల ఫోజుల్లో ఉంది. ఎదురుగా వాటి నీడలు ఉన్నాయి. దేని నీడ ఏదో కనిపెట్టి జతచేయండి.

నేను గీసిన బొమ్మ

- ఎస్. మిగ్హా,
7వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
యాదమరి, చిత్తూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఈ వివక్ష వారి మూలాలను వణికిస్తోంది..

జనవరి 18 ఉదయం.. హర్యానా జౌన్ గ్రామం.. ఇంకా చలి దుప్పటి కప్పుకునే ఉంది. అప్పడే నిద్రలేచాడు అజయ్‌కుమార్. తన ఇద్దరు బిడ్డలను లేపి సిద్ధం చేసి, స్కూటర్‌పై ఎక్కించుకుని ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఖజాన్ సింగ్ అఖాడా(కుస్తీపోటీ) కేంద్రానికి తీసుకెళ్లాడు. పిల్లల శిక్షణ పూర్తయ్యేవరకు అక్కడే ఉండి ఆ తరువాత వాళ్లను స్కూలులో దింపాడు. ఆ తరువాత అతనికున్న కాస్త వ్యవసాయ భూమిలో పొలం పనులకు వెళ్లాడు.. పనులు ముగించుకుని సాయంత్రం కాగానే స్కూలు నుండి బిడ్డలను తీసుకుని ఇంటికి చేరుకున్నాడు. రోజూ అతని దినచర్య ఇదే.. కాని ఆ రోజు మాత్రం టీవీలో వస్తున్న ఓ వార్త అతనిని కుదురుగా కూర్చోనీయలేదు. అది.. కొన్ని రోజులుగా దేశరాజధాని ఢిల్లీ నగరంలో తమపై అధ్యక్షుడు లైంగిక దాడులకు పాల్పడ్డాడని.. తమ ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని రెజ్లర్ల బృందం చేస్తున్న నిరసన.. ఆ వార్త అతన్ని ఎందుకంత కలవరపెట్టింది..? ఒక్కసారిగా కుమార్ ఎందుకంత నిరుత్సాహపడిపోయాడు..?

కుమార్ కూతురు 9 ఏళ్ల ఖుషీ ఐదేళ్ల క్రితమే అఖాడాలో శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. ఇప్పుడు ఖుషీ వయసు 14. ఈ ఐదేళ్లలో అండర్ 15 విభాగంలో ఎన్నో కుస్తీ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచింది. వెండిపతకం కూడా ఆ జాబితాలో ఉంది. ఇంతటి విజయం వెనుక ఆమె ఎంతో శ్రమించింది. ఆ శ్రమ శారీరకంగానే కాదు.. మానసికంగా కూడా.. పోటీలకెళ్లిన ప్రతిసారీ మహిళా అథ్లెట్లకు ప్రత్యేక మరుగుదొడ్ల లేని కారణంగా ఎన్ని గంటలైనా సరే ఇంటికి వచ్చాకే 'ఆ' అవసరం తీర్చుకునేది. అంతేనా.. 'మగ పిల్లల ఆట ఈ పిల్లకెందుకు?' అన్న ఇరుగుపొరుగు వాళ్ల సూటిపోటీ మాటలు చెవినపడేవి. అదేకాదు.. గ్రామస్థాయి క్రీడాకారులను ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథక సాయం కూడా ఆమెకు అందలేదు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల్లో కూడా మొక్కవోనిధైర్యంతో ఖుషి పోటీలకు సిద్ధమవ్వడం వెనుక ఆ ప్రాంతం నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన మహిళా రెజ్లర్ల ప్రభావం ఎంతోఉంది.

ఇప్పుడు ఆ రెజ్లర్లకు ఎదురైన పరిస్థితే ఆ తండ్రిని అంత కలవరం పెడుతోంది. 'ఖుషీ అఖాడాలోకి ప్రవేశించే నాటికి అక్కడ 50 నుండి 55 మంది పురుషులు శిక్షణ తీసుకుంటున్నారు. నేను ఖుషీని, ఆమె తమ్ముడిని అక్కడికి తీసుకెళ్లినప్పుడు ఆ కేంద్రంలో ఒక్క అమ్మాయే ఉంది. ఖుషీతో ఆ సంఖ్య ఇద్దరైంది' అంటూ ఆనాటి సంఘటనను గుర్తుచేసుకుంటున్న కుమార్ 'ప్రపంచ ఛాంపియన్లే నడిరోడ్డు మీద నిలబడి తమకు న్యాయం చేయమని పోరాడుతున్నారు. వాళ్ల మాటలే వినిపించుకోని అధికారులు రేపు నాలాంటి పేదరైతు కూతురు మాట వినిపించుకుంటారా?' అంటూ ఆవేదన చెందుతున్నాడు. అతను ఇంకా ఇలా అంటున్నాడు.. 'శిక్షణకైతే నేను తీసుకెళ్తాను. కానీ పోటీలకు తల్లిదండ్రులకు ప్రవేశం లేదు. ఎంత దూరమైనా కోచ్ ఆధ్వర్యంలోనే వెళ్లాలి. ఆ కోచ్ వాళ్లపై ఏ దాడి చేసినా అక్కడ తిరగబడే వీలుంటుందా? ప్రస్తుత పరిణామంలో మనకు తెలుస్తున్నదేంటి? అని ప్రశ్నిస్తున్నాడు.

ఆడపిల్లలకు రక్షణ లేదు..

'స్కూలైనా.. క్రీడలైనా ఆడపిల్లలకు రక్షణ లేదు.. ఇంత తెలిసినా మేము మా పిల్లకు కుస్తీపోటీ నేర్పించాం. రోజూ బట్టల నిండా మురికి, బురద ఉండేది. పోటీలో తనకంటే పెద్ద వారితో కూడా తలపడేది. ఒళ్లు హూనం చేసుకుని మరీ కష్టపడేది. పిల్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంతో ఆశపడ్డాం. కాని ఇప్పుడు ఈ పరిస్థితి చూస్తుంటే మా అమ్మాయిని ముందుకు పంపాలా? లేక ఆమె ఇన్నాళ్ల కలలను చెరిపేసి ఇంట్లోనే ఉంచాలా? అయోమయంగా ఉంది' అంటూ ఖుషీ తల్లి కన్నీళ్లుపెట్టుకుంటోంది.

సాంప్రదాయంగా..

హర్యానా వ్యాప్తంగా ఎన్నో గ్రామాల్లో కుస్తీపోటీలు ఓ సాంప్రదాయ క్రీడల్లాగా నిర్వహిస్తున్నారు. దంగల్ పేరుతో నిర్వహించే ఈ పోటీలలో మొదట ఆడపిల్లల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఐదేళ్ల క్రితం నుండే ఎక్కువగా ఈ క్రీడవైపు ఆకర్షితులౌతున్నారు. ముఖ్యంగా 'పేదింటి అమ్మాయిలు ఈ క్రీడ వైపు రావడానికి ఏకైక కారణం ఆర్థికంగా తమను ఆదుకుంటుందని..' అని చెబుతారు పుర్ఖాన్ గ్రామ దంగల్ నిర్వాహకుడు గులియా. 'సాధారణంగా ఈ దంగల్ నిర్వాహకులలో ఎక్కువమంది మాజీ రెజ్లర్‌లే ఉంటారు. తమ ప్రతిభను పదిమందికీ పంచడమే కాక ప్రభుత్వ సాయం అందని కుటుంబాల పిల్లలకు ఆర్థికంగా చేయూతనివ్వడం కోసం స్థానిక నాయకులను, వ్యాపారుల నుండి కూడా నిధులు సేకరించి దంగల్ నిర్వహిస్తుంటారు. బహుమతి సొమ్ము వేల రూపాయల నుండి లక్షల రూపాయల వరకు ఉంటుంది. 'ఆ సొమ్మే పేద క్రీడాకారులను ఎంతో ఆదుకుంటుంది. అందుకే ఈ పోటీలు వర్షాకాలం మినహా రాష్ట్రమంతటా మార్చి నుండి జులై వరకు సగటున రోజుకు ఒకటి చొప్పున నిర్వహిస్తుంటారని చెబుతారు గులియా. ఈ మాటలను బట్టి ఆ కుస్తీపోటీలు కేవలం వినోదం కోసం ఏర్పాటుచేసినవి కాదని అర్థం చేసుకోవచ్చు.

2010లో గీతా ఫొగట్ ఢిల్లీ కామన్‌వెల్త్ పోటీల్లో పతకం గెలుచుకున్నప్పటి నుండే దంగల్ పోటీల్లో అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. హర్యానాకు చెందిన మహిళా రెజ్లర్లు ఇప్పటికి పదికి పైగా అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఎనిమిది స్వర్ణాలతో సహా 26 పతకాలు సాధించారు. మూడు ఒలింపిక్, నాలుగు ఆసియా క్రీడలు, ఐదు కామన్వెల్త్ గేమ్స్‌లో తమ ప్రతిభ చూపారు.

వివక్షకు గురవుతున్నారు

ఇంతటి ప్రతిభ వెనుక వారు ఎన్నో అడ్డంకులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పోటీల్లో పాల్గొనే ఆడపిల్లలకు బహుమతి సొమ్ములో సగం మాత్రమే ముట్టజెబుతారు. కొన్నిసార్లు కొన్ని నిర్వాహక సంస్థలు మహిళలు పోటీల్లో పాల్గొనడానికి అభ్యంతరం వ్యక్తం చేస్తాయి. మరికొన్ని మహిళలకు ప్రత్యేకంగా రెజ్లింగ్ మ్యాట్స్, టాయ్‌లెట్స్, దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటుచేయడానికి నిరాకరిస్తాయి.

ఇంటి మూలలు కదలిపోతాయి

'నా బిడ్డ లాంటి వాళ్లు ఈ పోటీల్లో పాల్గొనాలంటే వారి ఇంటి నాలుగు మూలలు కదిలిపోతాయి. మొత్తం కుటుంబమంతా ఆర్థికంగా, సామాజికంగా, శారీరకంగా, మానసికంగా కుంగిపోతుంది. ఇప్పుడు ఎందురైన పరిస్థితి ఇంటి కంటే దారుణమైంది. ఈ పరిస్థితి వారిని ఇంకా వణికిస్తోంది. పురుషాధిక్య భావజాలంతో కూరుకుపోయిన ఈ వ్యవస్థలో నిత్యం అన్యాయానికి గురౌతున్న వారు ఎన్నాళ్లు పోరాడాలి?' అంటూ ఖుషీ తల్లి ప్రశ్నిస్తోంది. ఈ ప్రశ్న ఆమె ఒక్కదానిదే కాదు.. క్రీడాపోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారిణి తల్లిది..

త్వరలో 'ఖుషి' రెగ్యులర్ షూటింగ్



డైరెక్టర్ శివనిర్వాణ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఖుషి' . సమంత, విజయ్ దేవరకొండ కాంబోలో లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. సమంత అనారోగ్యం కారణంగా షూటింగ్ జరగడం లేదు. దాంతో సినిమా అప్‌డేట్ ఇవ్వడంలేదు. ఈ నేపథ్యంలో దర్శకుడు అభిమానులకు తీపికబురు వినిపించారు. త్వరలో ఖుషి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ట్వీట్ చేశారు. ఈ చిత్రంలో కన్నడ యాక్టర్ జయరాం, సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ మూవీ పాన్ ఇండియా స్టోరీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.

పవన్ - సుజిత్ ప్రాజెక్టు త్వరలో ప్రారంభం

పవన్‌కల్యాణ్ - 'సాహో' సుజిత్ కాంబోలో తెరకెక్కుతోన్న సినిమా సోమవారం ప్రారంభమైంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరిగింది. పవన్‌కల్యాణ్, దగ్గుబాటి సురేశ్, అల్లు అరవింద్, దిల్‌రాజు, రచయిత కోన వెంకట్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలు కానుంది. సుజిత్‌తో దిగిన ఓ ఫొటోని తమన్ షేర్ చేస్తూ.. 'మేము మొదలుపెట్టేశాం' అని సోషల్ మీడియాలో పేర్కొనడంతో ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా తమన్ స్వరాలు అందించనున్నట్లు కూడా స్పష్టమైంది.

నా పాత్ర షూటింగ్ పూర్తి : రేణూదేశాయ్

నటి రేణూదేశాయ్ నటిస్తున్న చిత్రం 'టైగర్ నాగేశ్వర్ రావు'. మాస్ మహారాజా హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో హేమలత లవణం పాత్రలో రేణూదేశాయ్ నటిస్తోన్న సంగతి తెలిసిందే. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఆమె పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయినట్లు రేణూదేశాయ్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేసింది. 'ఈ సినిమా ద్వారా అద్భుతమైన పాత్ర ఇచ్చినందుకు కృతజ్ఞతలు సరిపోవు. ఓ కుటుంబంలా కలిసిపోయి నా ప్రతి రోజూ షూటింగ్‌ను చాలా సౌకర్యవంతంగా సాగేలా చేసిన చిత్రయూనిట్‌కు ధన్యవాదాలు' అని క్యాప్షన్ పెట్టింది. 1970 కాలంలో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా పేరు గాంచిన టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథ నేపథ్యంలో తెరకెక్కుతుంది. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

'దసరా' టీజర్



నాని నటిస్తోన్న 'దసరా' చిత్రం నుండి తాజాగా టీజర్ విడుదలైంది. పక్కా పల్లెటూరి మాస్ డైలాగ్స్‌తో టీజర్ ప్రారంభమైంది. బొగ్గుగని బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ చిత్రాన్ని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు. కీర్తిసురేశ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సాయికుమార్, సముద్రఖని, జరీనా వహబ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు,తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా మార్చి 30న థియేటర్లలో ఈ సినిమా విడుదల కానుంది.



స్పైగా మారిన నిఖిల్

నిఖిల్ కొత్త సినిమా నుండి ఓ పోస్టర్ విడుదలైంది. తాజాగా విడుదలైన ఈ పోస్టర్‌లో నిఖిల్ 'స్పై' లుక్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ విషయాన్ని హీరో సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'అఫీషియల్ లీక్.. కార్తికేయ-2 తర్వాత భారీ చిత్రంతో మీ ముందుకు వస్తున్నా. మల్టీ లాంగ్వేజ్ స్పై థ్రిల్లర్ ఈ వేసవిలో మీ ముందుకు రానుంది.' అంటూ పోస్ట్ చేశారు. ప్రముఖ ఎడిటర్ బిహెచ్ గారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా ఆర్యన్ రాజేష్, సన్యా ఠాకూర్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. ఈడి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై కె రాజశేఖర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఫైనల్లోకి అమ్మాయిలు

మెరిసిన దీప్తి, పూజ
టి20 ట్రయాంగులర్ సిరీస్

ఈస్ట్ లండన్: మహిళల ట్రయాంగులర్ టి20 సిరీస్ ఫైనల్లోకి భారత మహిళలజట్టు ప్రవేశించింది. సోమవారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారతజట్టు 8వికెట్ల తేడాతో వెస్టిండీస్ అమ్మాయిలపై గెలుపొందింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 94పరుగులే చేసింది. ఓపెనర్, కెప్టెన్ హీలీ మాథ్యూస్(34), జేమన్స్(21) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించగా.. దీప్తి శర్మ(3/11), పూజ(2/19) బౌలింగ్‌లో మెరిసారు. ఛేదనలో భారత మహిళల జట్టు ... ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్ స్మృతి మంధాన(5) నిరావపరిచినా.. మరో ఓపెనర్ జెమిమా రోడ్రిగ్స్(...) బ్యాటింగ్‌లో రాణించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్(...) కూడా రాణించడంతో భారతజట్టు ... ఓవర్లలో .. వికెట్ల నష్టపోయి ... పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో భారతజట్టు 13పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగే ఫైనల్లో భారత్-దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి.

స్కోర్‌బోర్డు..

వెస్టిండీస్ మహిళల ఇన్నింగ్స్: మాథ్యూస్ (సి)యస్టికా భాటియా(బి)పూజ 34, విలియమ్స్ (బి)దీప్తిశర్మ 8, క్యాంప్‌బెల్ (బి)దీప్తి 0, జోసెఫ్ (ఎల్‌బి)గైక్వాడ్ 3, షాబికా (స్టంప్)యస్టికా భాటియా (బి)దీప్తి 12, జేమ్స్ (నాటౌట్) 21, ఆలియా (సి)దీప్తి (బి)పూజ 9, అదనం 7. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 94పరుగులు. **వికెట్ల పతనం:** 1/18, 2/18, 3//39, 4/53, 5/73, 6/94 **బౌలింగ్:** రేణుకా సింగ్ 4-0-22-0, శిఖా పాండే 3-0-29-0, దీప్తి శర్మ 4-2-11-3, గైక్వాడ్ 4-1-9-1, దేవిక వైద్య 1-0-4-0, పూజ 4-1-19-2.

ఇండియా మహిళల ఇన్నింగ్స్: స్మృతి మంధాన (బి)కానెల్ 5, జెమిమా రోడ్రిగ్స్ (నాటౌట్) 42, హర్లిన్ డియోల్ (సి)గజ్నాబీ (బి)మాథ్యూస్ 13, కౌర్ (నాటౌట్) 32, అదనం 3. (13.5ఓవర్ల లో 2వికెట్ల నష్టానికి) 95పరుగులు. **వికెట్ల పతనం:** 1/8, 2/41 **బౌలింగ్:** గ్లాస్గో 2-0-17-0, కాన్నెల్ 3-0-17-1, ఆలియా 2-0-14-0, మాథ్యూస్ 2-0-7-1, ఫ్లెఛర్ 2-0-12-0 జేమ్స్ 2-0-22-0, గజ్నబీ 0.5-0-5-0

అంతర్జాతీయ క్రికెట్‌కు
మురళి విజయ్ గుడ్‌బై

చెన్నై: భారతజట్టు టెస్ట్ ఓపెనర్ మురళి విజయ్(38) అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సోమవారం ట్విటర్ వేదికగా తాను అన్నీ ఫార్మాట్ల నుంచి వైదొలుగుతున్నట్లు స్పష్టం చేశాడు. తాను ఇంతకాలం క్రికెట్‌లో కొనసాగేందుకు సహకరించిన బిసిసిఐ, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌తోపాటు చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. టీమిండియా తరపున 61టెస్టులు, 17వన్డేలు, 9టి 20లు ఆడిన తమిళనాడు ఓపెనర్.. మూడు ఫార్మాట్లలో 4490 పరుగులు చేసిన విజయ్.. గౌతమ్ గంభీర్ గైర్హాజరీలో టెస్టు జట్టులో చోటు దక్కించుకొని ఓపెనర్‌గా రాణించాడు. 2013 డిసెంబర్ నుంచి 2015 జనవరి వరకు అతడి కెరీర్ అత్యుత్తమ దశలో కొనసాగింది. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లు ఆడగా.. ఈ నాలుగు పర్యటనల్లో కలిపి భారత్ తరపున అత్యధిక బంతులు ఎదుర్కొన్న బ్యాటర్‌గా నిలిచాడు. లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మూడో ఇన్నింగ్స్‌లో 95 పరుగులతో సత్తాచాటాడు. కెరీర్‌లో 61టెస్టుల్లో 3982పరుగులు చేశాడు. ఇందులో 12శతకాలు ఉన్నాయి. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 9205పరుగులు చేసిన విజయ్.. తమిళనాడు తరపున రంజీట్రోఫీతోపాటు సౌత్‌జోన్, ఇండియా రెడ్, ఇండియా-ఏ తరపున ఆడాడు.

గ్రాహం రీడ్ రాజీనామా

భువనేశ్వర్: భారత హాకీ జట్టు కోచ్ గ్రాహం రీడ్ రాజీనామా చేశాడు. రీడ్ తన రాజీనామా లేఖను హాకీ ఇండియా(హెచ్‌ఐ) అధ్యక్షుడు దిలీప్ టిర్కేకు సోమవారం సమర్పించాడు. నా బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిన సమయం వచ్చింది.. భారత హాకీ జట్టుకి హెడ్ కోచ్‌గా వ్యవహరించడాన్ని నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా.. ఈ ప్రయాణంలో ప్రతి మ్యాచ్‌ని ఎంతగానో ఎంజాయ్ చేశానని, భారత హాకీ జట్టు మున్ముందు మరిన్ని గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానంటూ రీడ్ ఆ లేఖలో పేర్కొన్నాడు. రీడ్‌తో పాటు కోచ్ గ్రెగ్ క్లార్క్, సైంటిఫిక్ అడ్వైజర్ మిచెల్ డేవిడ్ పెంబర్టన్ సైతం తమ పదవులకు రాజీనామా చేశారు. ఇటీవల ఒడిశా వేదికగా జరిగిన హాకీ వరల్డ్ కప్‌లో భారత జట్టు తొమ్మిదో స్థానంలో నిలిచింది. రీడ్ పర్యవేక్షణలో టీమిండియా 2021 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకొని దాదాపు 40 ఏళ్ల తర్వాత సుదీర్ఘ నిరీక్షణకు తెర దించిన సంగతి తెలిసిందే.

టాప్‌లోకి జకోవిచ్

ఏటిపి ర్యాంకింగ్స్ విడుదల

లండన్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య(ఏటిపి) తాజా ర్యాంకింగ్స్‌లోనూ నొవాక్ జకోవిచ్ సత్తా చాటాడు. ఏటిపి సోమవారం వెల్లడించిన ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన నొవాక్ జకోవిచ్ అగ్రస్థానంలోకి దూసుకొచ్చాడు. టోర్నీ ప్రారంభానికి ముందు ఏటిపి ర్యాంకింగ్స్‌లో 5వ స్థానంలో ఉన్న జకోవిచ్.. టైటిల్ నెగ్గే క్రమంలో 3వ సీడ్ సిట్సిపాస్‌ను ఫైనల్లో ఓడించడం ద్వారా అతని ర్యాంక్ మెరుగైంది. ఫిబ్రవరి 27వరకు జకోవిచ్ తన అగ్రస్థానాన్ని నిలుపుకుంటే.. 377వారాల పాటు ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న మాజీ క్రీడాకారిణి స్టెఫీగ్రాఫ్ ఆల్‌టైమ్ రికార్డును జకోవిచ్ బ్రేక్ చేయనున్నాడు.

ఏటిపి తాజా ర్యాంకింగ్స్..	పాయింట్లు
1. నొవాక్ జకోవిచ్(సెర్బియా)	7070
2. కార్లోస్ అల్కరాజ్(స్పెయిన్)	6730
3. స్టెఫోనాస్ సిట్సిపాస్(గ్రీక్)	6195
4. క్యాస్పర్ రూఢ్(నార్వే)	5765
5. ఆండ్రీ రుబ్లేవ్(రష్యా)	4200
6. రఫెల్ నాదల్(స్పెయిన్)	3815
7. ఫెలిక్స్ అగర్(కెనడా)	3715
8. టేలర్ ఫ్రిట్జ్(అమెరికా)	3410
9. హోల్గర్ రూనీ(డెన్మార్క్)	3045
10. హోబర్ట్ అల్కరాజ్(పోలండ్)	2995

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68